REGISTERED NO. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

31492

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212 — Founder - K. NAGESWARA RAO — Telephone No. 2544

సంపుటము ౨౫ Vol. 25 | చెన్నపట్టణము 1939-వ సం॥ జనవరినెల 31-వ తేది మంగళవారము MADRAS TUESDAY 31st JANUARY 1939 | సంచిక ౨౫౪ No. 254

శ్రీ దుర్గాకళామందిరము,
బెజవాడ.
30-1-39 సోమవారము
మొదలు

సాగర్ మూవిటోన్‌వారి
గొప్ప హిందీ టాకీ
ఇందులో పంచరంగుల కార్టూను
కూడా ప్రదర్శింపబడును

మైరావణుడు
DYNAMITE
యాకూబ్, మూమూ బెనర్జీ,
మిస్ నిబ్బా నటించిరి.

రాబోవు తెలుగు టాకీ!

బాలాజి
లేక శ్రీవేంకటేశ్వర మాహాత్మ్యము
విడుదల తేదీకై ఎదురుచూడుడు.

1938—39
మద్రాసు పంచెములు

సెకండ్‌స్ప్రింగ్ పిటింగు
1939 ఫిబ్రవరి 1 బుధవారము

బాద్‌షాహి
వెండ్రుకలరంగు
ప్రకటింపబడినట్లుగా పనిచేయని వెండ్రుకల రంగులను తెప్పించుకొని, వాడి అసంతృప్తి నొందినవారికి ఇది వరప్రసాదము. మా తేల వెండ్రుకల రంగు నెరసిన వెండ్రుకలను తప్పక నలుపుచేసి, సహజస్నిగ్ధముగ నుండునట్లు చేయును. వెండ్రుకలు నెరసినందున ముసలివానివలె కన్పించినచో, మా వెండ్రుకల రంగును ఒకతూరి వాడి సహజస్నిగ్ధమైన వెండ్రుకలను కలిగియుండుడు.
ఒకబుడ్డి ఖరీదు 1 రూపాయి, పోస్టేజి ప్రత్యేకం.
C. C. Mahajan & Co. Bombay. 2.

రైళ్లరాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు		బయలు దేరువేళ		వచ్చు వేళ
కలకత్తా మెయిలు	రా.	7 10	ఉ.	7 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ.	7 45	సా.	5 35
పూరీ ప్యాసింజరు	రా.	8 20	ఉ.	10 55
కావలి ప్యాసింజరు	మ.	12 35	మ.	2 35
బొంబాయిమెయిలు	రా.	8 55	ఉ.	5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 20	సా.	5 45
రాయచూరు ప్యాసింజరు	ఉ.	9 25	సా.	3 30
చేణిగుంట ప్యాసింజరు		—	ఉ.	9 40
చేణిగుంట ప్యాసింజరు		—	రా.	9 35
బెంగ్లూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 15
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ.	12 50	మ.	2 10
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ.	6 30	రా.	8 0
బెంగ్లూరు ప్యాసింజరు	రా.	9 40	ఉ.	5 50
జోలార్పేట ప్యాసింజరు	మ.	12 55	మ.	1 45
కాట్పాడి ప్యాసింజరు	సా.	5 30		—
అర్కోణం ప్యాసింజరు	సా.	6 30		—

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా.	7 25	ఉ.	8 25
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	8 6	ఉ.	7 30
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	9 15	ఉ.	5 25

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా.	9 5	ఉ.	6 45
పెన్కోట ప్యాసింజరు	ఉ.	7 30	రా.	7 0
కడలూరు ప్యాసింజరు	సా.	3 35	ఉ.	11 5
తిరువేంద్రం ఫాస్ట్ ప్యా॥	రా.	9 40	ఉ.	6 5
తిరుచినాపల్లి పార్సిలు	రా.	10 20	ఉ.	5 30

(కార్డులైను లోపల)

తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా.	8 20	ఉ.	7 15
ధనుష్కోటి ఫాస్ట్ ప్యా॥	ఉ.	11 35	మ.	2 55
,, (నం 25) ,,	రా.	7 40	ఉ.	7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కడలూరు ప్యాసింజరు	ఉ.	6 19	ఉ.	9 25
,, ,,	మ.	1 26	సా.	5 57
,, ,,	సా.	5 56	రా.	8 50

అమృతాంజనము వారి

తామరతైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోఫ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్రపరచును. డబ్బి 1 కి 0-5-0.

మోహినితైలము

సువాసనగలిగి, మెదడుకు, కండ్లకు చలవజేయును, వెండ్రుకలు రాలకుండ నునుపుదేరి పెరుగును.
బుడ్డి 1 కి 0-8-0.

దంతచూర్ణము
పండ్లపోటును పోగొట్టి నోటిదుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగానుండును.
డబ్బి 1 కి 0-2-0.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.
ఈ దిగువ వడ్డీరేట్లకు ఫిక్సెడ్ డిపాజిట్లు అంగీకరింపబడును.
1 సంవత్సరము 2½% సం॥ 1-కి
2 సంవత్సరములు 2¾% సం॥ 1-కి

ఆంధ్రప్రచారిణి లిమిటెడ్, కాకినాడ.
అనుమతిపొందిన మూలధనము రు. 100000 లు.
చందా చేయబడినది రు. 27360 లు.
పూర్తిగా వసూలై అల్లాటుమెంటైనది రు. 27110 లు.
షేరు 1-కి రు. 10/- మాత్రమే.
చైర్మన్:-శ్రీ మల్లిపూడి పల్లంరాజు, ఎమ్ ఎల్. యే.,
మేనేజింగ్ డైరెక్టరు:-శ్రీ బాలాంత్రపు సత్యనారాయణరావు.
సంపాదకులు:-శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు.
ఆంధ్రదేశమున గత 27 సంవత్సరముల నుండియు అమూల్యమగు భాషా సేవగావించిన "ఆంధ్రప్రచారిణి" పునరుద్ధరింపబడినది. నవభావ బంధురము లగు నవలలు, నవ్యకావ్యములు, నవీనాదర్శోద్దేశము లగు ఆర్థిక, రాజకీయాది యుత్తమ గ్రంథములు పరంపరగా ప్రచురించి దేశాభ్యుదయమునకై కృషిచేయుటకై నిత్యాది ప్రజాసంస్థ గావింపబడినది. దేశభాషాభిమాను లగు ఆంధ్రమహాశయు లెల్లరు నిందు భాగస్వాములై యథాశక్తి చేదోడువాదోడు గావింపకోరెదము.
వివరములకు:—మేనేజింగ్ ఏజంట్సు, బాలాంత్రం కంపెనీ, కాకినాడ.

మీ కారులో వల్కనైజింగ్ షాపు
ప్రయాణముచేయునపుడు గా మైర్లు పగులునని యు, గ్యారేజి దొక్కడ నున్నదో యనియు అదుర్దాపడ నవసరములేదు. స్వయముగ విశేష వల్కనైజింగు చేసికొనుటకు పాల్ "హాట్‌ప్యాచెస్" సెట్టు ఉంటే చాలును. వాటిని వాడిచూడుడు.



SHALER "HOT PATCH"
THE SHALER COMPANY, WAUPUN, WIS., U. S. A.

గనేరియా
ఇంజక్షనులు, పిచ్చికారీలు లేకుండ మూడేదినములలో పోవును.
సింకోసాన్
వాడుము. సీసా 1-కి రు. 2—0—0
దుర్గా మెడికల్ హాల్
బొబ్బిలి — బందరు.

మీ ధర్మము
కనుపడుచున్న ప్రతి యువకుడు, పెండ్లిచేసికొన్నను లేక బ్రహ్మచారిగా నున్నను, ధనికుడు గాని దరిద్రుడు గాని, దేనిపై ఆధారపడి యుండువారెవరో యొకరుండుదురు కనుక, తాను మరణించిన తరువాత తన ఆశ్రితులు పరిణామ శోధనోపాధి కలిగియుండునట్లు స్థిరమైన యేర్పాటు చేయుట వాని ధర్మమైయున్నది.
ఈ ధర్మము నెరవేర్చుటకు "ఓరియంటల్" మీకు సహాయము చేయనిండు
గత 64 సంవత్సరముల పైగా నుండి "ఓరియంటల్ పాలిసీలు" కుటుంబ రక్షణకర్త మరణించినప్పుడు వేలకొలది కుటుంబములకు ఆపత్సమయములలో పరోక్షముగ నుపకరించినవి.
ఇప్పుడో యెప్పుడో ప్రతి మానవుడు భీమాకు అనర్హుడుకాగలడు, కావున మీ ధర్మము నెరవేర్చుటకు ఆలసింపవద్దు.
వీ జీవితము
"ఓరియంటల్"
యందు భీమాచేసి, మీ ఆశ్రితుల భవిష్యత్తును దిట్టపరుపుడు.
ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
స్థాపితము. 1874. హెడ్ ఆఫీసు:—బొంబాయి.
హిందూదేశమంతటను బ్రాంచీల ప్రతినిధులను కంపెనీవారు యేర్పాటు చేసియున్నారు.
వివరములకు ఈదిగువచిరునామాలకు వ్రాయుడు:—
బ్రాంచి సెక్రటరీ, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
బ్రాంచి సెక్రటరీ, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, గోడవారివీధి, విశాఖపట్టణము.



Listed
డీసెల్ ఇంజనులు
పరిశ్రమలకొరకు, జనరేటర్లకు విశేషముగా నాదరింపబడుచున్నవి.
3½ నుండి 40 హెచ్. పి. వరకు తక్కువ యెక్కువ కేసు కలవి.
ఇంజనులు లిస్టెడ్ లోనూ CASTROL లోనూ పైనర్లు, సిలిండర్లు లుబ్రికేటు చేయబడినవి.
పైనర్లు 400% వరకు మెయ్యు-వికాలము మన్నునట్లు గట్టిదనము కలిగిన క్రోము వనాదిలో తయారు చేయబడినవి.
VOLKART BROS
ENGINEERS
వాల్కార్టు బ్రదర్సు
ఇంజనీర్లు
మద్రాసు, బెజవాడ, కోయంబత్తూరు, బెంగుళూరు.

సెం. 31.

ఏలూరు డి॥ ము॥ కోర్టు

O. S. No. 207/1938.

వాది: సదరు కోటయ్య.

ప్రతివాదులు: 1. వలంగాటి వీరవంకయ్య, 2. యీ రామదాసు, 3. యీ సుబ్రహ్మణ్యం అనే అంజయ్య వగైరాలు సాక్షిగా కొవ్వలి.

ఈ నెంబరు దావాలో 2, 3 ప్రతివాదులపు సమనులు అమలు జరగనందున సదరు కోర్టువారు 7-2-1939 తేది వాయిదాతో సదరు దావా సంగతి యీ పత్రికలో ప్రచురణకు ఆర్డరు యిచ్చినారు గనుక సదరు 2, 3 ప్రతివాదులు సదరు తేదినగాక పగలు 10 గంటలకు సదరు కోర్టుకు హాజరై యేమైనా ఆక్షేపణ లున్నయెడల సదరు కోర్టువారితో మనవిచేసుకోవలెను. అటుల జరిగించనియెడల ఎక్స్‌పార్టి డిక్రీ పొందబడును.

ఏలూరు 18-1-1939 } బి. శివబ్రహ్మం, వాది ప్లీడరు.

శ్రీకాకుళం సబు కోర్టు

O. S 99/34 on the file of Vizag Sub-Court E. P. 42/38.

డిక్రీ హోల్డరు: బాగ్‌మల్ పాహుకారుగారు.
జడ్జిమెంటు డెబ్టర్లు: మెందర్లవలస లక్ష్మీనాయుడు, వురఫు చిట్టిబాబు వగయిరా.

To,

(4) మెందర్లవలస జోగారావు సా॥ మెందర్లవలస.

పై నెంబరు అమలు 4-వ ప్రతివాది యగు మెందర్లవలస జోగారావును మేజరుగా డిక్లేరు చేసి అమలు నడిపించే నిమిత్తం 23-2-39 తేదికి వాయిదా వేసినారు. సదరు తేదిన సదరు జోగారావుగారు ఖుద్దున గాని వకీలుగారిద్వారా గాని హాజరై వారియొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల వారి పరోక్షమున సదరు పిటీషను తీర్మానించడ మగు నని యిందు మూలముగా సదరు ఆసామికి తెలియపరచడమయినది.

శ్రీకాకుళం 27-1-39 } పుల్లెల సీతారామయ్య, డిక్రీ హోల్డరు అడ్వొకేటు.

ప్రకటనదారులు!
వ్యాపారస్తులు!!
ఏప్రిల్ నెలలో వెలువడు
స్టేట్ రైల్వేవారి
టైమ్‌టేబిలు & గైడ్
యందు ప్రకటనలకొరకు ఇప్పుడు బుకింగు జరుగుచున్నది.
త్వరలో పేజీలను బుకింగు చేసికొనుడు.
రేట్లు సరసము, ప్రకటనల ఫలితము అమూల్యమైనది.
సంవత్సరమునకు రెండు ప్రచురణలు ప్రచురింపబడును.
వివరములకొరకు:—
ది చీఫ్ కమర్షియల్ మేనేజరు,
హెచ్. ఇ. హెచ్. ది నైజామ్స్ స్టేట్ రైల్వే,
సికింద్రాబాదు.

బెజవాడ అడిషనల్ మునసబు కోర్టు

O. S. No. 155/1938.

వాది: ది జనరల్ యెలక్ట్రిక్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్.

Vs

ప్రతివాదులు:
భావరాజు రామలింగేశ్వరరావు తదితరులు.

బెజవాడ అడిషనల్ మునసబు కోర్టువారు 16-12-38 తేదిన పై అక్జిక్యూషను దావాలో ప్రతివాదికి డిక్రీ ప్యాసుచేసినారు. లేటు భావరాజు వరహాలక్ష్మీనరసింహారావుగారు, లాయల్ బ్రదర్సు అను పేరులో బెజవాడలోను, ఏలూరులోను యెలక్ట్రిక్ సామానులయందు వ్యాపారము చేయుచు చనిపోయినారు. సదరు దావాయందు ఈదిగువ సంతకముచేసినవారిని, రిసీవరుగా అప్పాయింటుచేసినారు. కాబట్టి సదరు firm వల్లగాని, సదరు లేటు భావరాజు వరహాలక్ష్మీనరసింహారావుగారివల్లగాని, ఎవరికైన యేమైన బాకీలు రావలసియున్న, సదరు బాకీలు సక్రమమైనవేని ఈదిగువ సంతకముచేయువారియెదుట 15-2-39 తేది లోపుగా ఋజువుచేసుకొనవలెను. అట్లు ఋజువుచేసుకున్నవారి బాకీలకే కోర్టువారు దామాసాగా సొమ్ము వారికి ఇవ్వబడును.

బెజవాడ: 27-1-39 } ఎ. వి. కృష్ణమాచార్యులు, రిసీవరు.

అల్పరసాయనశాల
ముక్కాల
ఆయుర్వేదపదములమసలయము

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘము

డాక్టరు పట్టాభిగారు తిరిగి అధ్యక్షులుగా ఏకగ్రీవముగ యెన్నుకొనబడిరి

(స్వకీయలేఖిరి)

కాకినాడ, జనవరి 30:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘము యొక్క ప్రథమ సమావేశము నిన్న మధ్యాహ్నం కాకినాడలో అన్నదాన సమాజ భవనమున సమావేశమయ్యెను. 210 మంది సభ్యులు హాజరయిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమునకు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని తిరిగి పోటీ లేకుండ ఏకగ్రీవముగ అధ్యక్షులుగా యెన్నుకొనిరి.

శ్రీ కె. కోటిరెడ్డి, ఎం. ఎల్. ఏ. గారు ఉపాధ్యక్షులుగను, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ కళా వెంకట్రావు, ఎం. ఎల్. ఏ., శ్రీ ఎన్. సంజీవరెడ్డి, గార్లు సంయుక్త కార్యదర్శులుగను ఏకగ్రీవముగ యెన్నుకొనబడిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గ సభ్యులుగ యీ దిగువవారు యెన్నుకొనబడిరి.

శ్రీ తాపూరు రామకృష్ణారావు ఉత్తర విశాఖపట్నం, వి. జె. సప్త ఎం. ఎల్. ఏ. దక్షిణ విశాఖపట్నం, బిక్కని వెంకటరత్నం తూర్పు గోదావరి, బి. రామమూర్తిరాజు పశ్చిమ గోదావరి, ఎమ్. చిట్టి పశికృష్ణా, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య తూర్పు కృష్ణా, మంతెన వెంకట్రాజు గుంటూరు, లేబూరి సుబ్బరామరెడ్డి ఎమ్. ఎల్. సి. నెల్లూరు, గద్దె రంగయ్య నాయుడు ఎమ్, ఎల్. ఎ. మద్రాసు, కేతు వేంకటరెడ్డి కడప, ఎన్. వెంకట సుబ్బయ్య కర్నూలు. పి. వేంకట రమణాచారి అనంతపూరు, ఎమ్. భీమసేనరావు బళ్లారి.

ఈదిగువవారు అఖిలభారత కాంగ్రెస్ సంఘ సభ్యులుగా (31 మంది) యేకగ్రీవముగా యెన్నుకొనబడిరి.

శ్రీయుతులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశంపంతులు (మంత్రి), యాకూబుహసన్ సేట్ (మంత్రి), బెజవాడ గోపాలరెడ్డి (మంత్రి), తెన్నేటి విశ్వనాథం, అయ్యదేవర కాళేశ్వరరావు, మాగంటి బాపినీడు, మొసలికంటి తిరుమలరావు, కల్లూరి సుబ్బారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, మల్లిపూడి పళ్ళంరాజు, క్రొవ్విడి లింగరాజు, మద్దూరి అన్నపూర్ణయ్య, మండపాక రంగయ్య, కళా వెంకట్రావు, పసుమర్తి వీరభద్రస్వామి, శరణు రామస్వామిచౌదరి, గౌసు లేగ్ సాహెబు, ఆత్మకూరి గోవిందాచారి, వెన్నెలకంటి రాఘవయ్య, పి. యల్. నరశింహరాజు, పి. శ్రీరాములు, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, ఎ. సత్యనారాయణ, పి. హెచ్. సూర్యనారాయణ, యన్. జి. రంగా, లెబ్బాప్రగడ మందేశ్వరశర్మ, చండు నారాయణరాజు, పి. సుందరయ్య, జె. కుటుంబ సుబ్బారావు, యం. అనంతశయనంఅయ్యంగార్ గార్లు.

మద్రాస్ కోర్టుల మంత్రి శ్రీ కె. రామన్ మీనన్ గారి అకాలమరణమునకు చింతించుచు తీర్మానముగావించిరి. సభవారులేచి తమ సానుభూతి తెలియజేసిరి.

పసుమర్తి వీరభద్రస్వామి, ఎం. ఎల్. సి, మ్యునిసిం లు చేర్మెన్, విజయనగరంగారు తమ సతీమణి స్వర్గీయ వెంకటరత్నమ్మగారి జ్ఞాపకార్థము బహుమానముగా నొసంగిన వెండిడాలు గాంధిగారి ప్రతిమ చర్కాసహితముగా చక్కగా చిత్రింపబడినది; ఆంధ్రదేశమున హెచ్చుమంది కాంగ్రెసు ప్రాథమిక సభ్యులజేర్చి తూర్పుగోదావరిజిల్లాకు అధ్యక్షులు కానుకగా నొసంగిరి ఏటేట అధికసంఖ్యాకుల జేర్పించిన జిల్లా కీ వెండిడాలు పోవుచుండును. అల్లేరజతపాత్ర (సిల్వర్ కప్) నొకదానినికూడ వీరభద్రస్వాము గారు ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘంవారి కొసంగిరి. ఏవ్యక్తి హెచ్చుమంది కాంగ్రెసు సభ్యులను చేర్చెనో వానికి బహుమానము మునగబడునని ప్రకటింపబడెను. అవ్యక్తి యెవరైనది యింకను నిర్ధారణ కాలేదని అధ్యక్షులు నుడివిరి.

పిమ్మట, అధ్యక్షులు పట్టాభిగారు భోజనాది సౌకర్యములు బహుచక్కగా నేర్పరచిన తూర్పుగోదావరి జిల్లావారికి తమ అభివందనములు తెలిపిరి. అంతటితో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ ముగిసెను.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం

నూతన కార్యనిర్వాహకవర్గ సమావేశము

జిల్లాకాంగ్రెస్ సంఘముల యెన్నిక తేదీలు

కళా వెంకటరావుగారికి కొత్తపదవి

(స్వకీయవిలేఖిరి)

కాకినాడ, జనవరి 30:—

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య (అధ్యక్షుడు)గారి యాధిపత్యముక్రింద నూతన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గము యీరోజు ఉదయమున అన్నదాన సమాజములో సమావేశమయ్యెను. 13 గురు సభ్యులు హాజరయిరి.

స్థానికసంస్థల సభ్యులు కాంగ్రెస్ కార్యసంఘసభ్యులుగా నుండరాదనెడు తీర్మానము యిదివరలో రాష్ట్రకాంగ్రెస్ కార్యసంఘము ఆమోదించియుండెను. దానిపైన స్థానికసంస్థలలో తమ సభ్యత్వములకు రాజీనామా నిచ్చుటకనుమతి నివ్వవలసినదిగా కార్యసంఘసభ్యులు వ్రాసిన యుత్తరము లిప్పుడు ఆలోచించిరి. ఈ విషయము రాబోవు ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘ (జనరలుబాడీ) సమావేశములో నిర్ణయించుటకు తీర్మానించడమైనది.

కార్యసంఘసభ్యులు కాని పెద్దలను సమావేశములకు కాహ్వానించుట గూర్చి అధ్యక్షునకు సంపూర్ణాధికార మివ్వడమైనది.

సంయుక్త కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు గారిని స్థానికసంస్థలపాలనగూర్చిన పరిశీలకుడుగా (ఇన్స్పెక్టర్ ఆఫ్ లోకల్ బోర్డ్సు) నిర్ణయించడమైనది.

అప్పీళ్ల ఉపసంఘము

ఈ దిగువవారిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎన్నిక అప్పీళ్ల ఉపసంఘముగా యేర్పరచడమైనది:—

శ్రీ తాపూరు రామకృష్ణారావు (కన్వీనరు), లేబూరి సుబ్బరామరెడ్డి, బిక్కని వెంకటరత్నం గార్లు.

జిల్లాలలో ఎన్నిక ఉపసంఘములలో యీ దిగువ మార్పులు చేయబడెను.

తూర్పుగోదావరి:—శ్రీ మల్లిపూడి పళ్లంరాజు గారిస్థానే శ్రీ బిక్కని వెంకటరత్నంగారి నధ్యక్షులుగా నియమించిరి. ఇరువురు ఎన్నికోపసంఘములో సభ్యులుగా నుందురు. మూడవసభ్యుడు శ్రీ నడింపల్లి సుబ్బారాజుగారు.

పశ్చిమగోదావరి:—శ్రీ భూపతిరాజు రామమూర్తిరాజు, ముదుగంటి జగ్గన్నశాస్త్రి, హ. వ. జోగయ్యశర్మగార్లు.

పశ్చిమకృష్ణా:—శ్రీ పేట బాపయ్యగారిస్థానే శ్రీ పెదర్ల వెంకటసుబ్బయ్యగారిని సభ్యుడుగా నియమించిరి.

గుంటూరు:—శ్రీ చింతమనేని భావయ్యచౌదరి గారిస్థానే శ్రీ మంతెన వెంకటరాజుగారిని నియమించడమైనది.

నెల్లూరు:—శ్రీ లేబూరి సుబ్బరామరెడ్డి (అధ్యక్షులు), బొమ్మా శేషారెడ్డి, బత్తెన పెరుమాళ్లు నాయుడుగార్లు.

కర్నూలు:—శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, దుబ్బా శేషారెడ్డిగార్లు.

కడప:—శ్రీ కె. సుబ్బయ్యశ్రేష్ఠిగారి స్థానే శ్రీ కేసు వెంకటరెడ్డిగారిని యేర్పరచిరి.

అనంతపురం:—శ్రీ కల్లూరి సుబ్బారావుగారి స్థానే శ్రీ కలిచేడు వెంకటరమణాచార్యులు గారిని నియమించిరి.

మద్రాస్:—శ్రీ గద్దె రంగయ్యనాయుడు, పి. ఆర్. గోవిందస్వామి, ఎస్. వెంకటరంగంగార్లు.

ఎన్నికోపసంఘ సమావేశములకు కోరమ్ యిద్దరుండవలెను.

జిల్లా కాంగ్రెస్ సంఘ ఎన్నిక తేదీలు

నియోజకవర్గముల నిర్ణయము	ఫిబ్రవరి 10 తేదీ
రాష్ట్రకాంగ్రెస్ సంఘానికి అప్పీలు	14
హామీనేమన్లు	17
స్క్రూటినీ	18
ఎన్నిక	ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు
వోట్లు లెక్కింపు	మార్చి 1 తేదీ
కార్యనిర్వాహకుల యెన్నిక	మార్చి 26 తేదీ

జిల్లాలవారీ ప్రాథమిక సభ్యులసంఖ్య ననుసరించి యీదిగువ నిర్ణీతసంఖ్యకొక జిల్లాకాంగ్రెస్ సంఘ సభ్యుడు చొప్పున నియోజకవర్గముల నేర్పాటు చేయవలెను.

జిల్లా	పట్టణములు	గ్రామములు
ఉత్తరవిశాఖపట్నం	97	101
దక్షిణవిశాఖపట్నం	246	120
తూర్పుగోదావరి	525	293
పశ్చిమగోదావరి	362	337
పశ్చిమకృష్ణా	—	—
తూర్పుకృష్ణా	269	252
గుంటూరు	2 2	119
నెల్లూరు	486	155
కడప	101	100
అనంతపురం	103	100
చిత్తూరు	234	117
బళ్లారి	248	102
మద్రాస్	50	—

ఎన్నికోపసంఘమువారి తీర్పులు

రాజమహేంద్రవరము పట్టణ ఎన్నిక తగాయిదాలో శ్రీ కె. ఎల్. నరశింహారావుగారి యెన్నిక ఖాయపరచిరి.

నెల్లూరుజిల్లాలో శ్రీగంధవరపు హనుమారెడ్డి, ముత్తగాజు గోపాలరావు, సి. అప్పనాచార్యులు గార్లను వారి అప్పీలు నంగీకరించి రాష్ట్రకాంగ్రెసుసంఘసభ్యులుగా యెన్నుకొనబడినట్లు ప్రకటించడమైనది.

గుంటూరుజిల్లా కొల్లిపర నియోజకవర్గం, పశ్చిమగోదావరిజిల్లా దగ్గులూరు – చించినాడ నియోజకవర్గము ఎన్నిక తగాయిదాల విషయములో దర్యాప్తుచేసి రిపోర్టు పంపుటకు శ్రీమల్లిపూడి పళ్ళంరాజుగారిని నియమించిరి.

విశాలఆంధ్రరాజ్యము

(నండూరి బంగారయ్యగారి ఉపన్యాసం)

(స్వకీయవిలేఖిరి)

తణుకు, జనవరి26:—

ఈరోజుసాయంకాలమున పురమందిరమున శ్రీయుత నండూరి బంగారయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరుపబడెను. సభకు చాలమంది విద్యాధికులు వచ్చిరి.

శ్రీ బంగారయ్యగారు ఆంధ్రరాజుల ప్రతిభనుగురించి మాట్లాడుచు క్రీస్తుపూర్వము 300 లగాయతు తర్వాత 600 సంవత్సరములవరకు ఆంధ్రరాజులస్థితి చాలహెచ్చుగానున్నదనియు, వర్తకమును, చాలప్రదేశములకు వ్యాపించెననియు సుమత్రా జావా మొదలుకొని రోమపట్టణము వరకును మధ్యనున్న ప్రదేశములలో వర్తకముసాగించెననియు దేశముచాల ధనధాన్యాదులతో తులతూగుచుండెననియు చెప్పిరి. ఇంకలలితకళలనెట్లు పోషించినది తెలిసికొనవలెనన్న అజంతాచిత్తరువులే సాక్షియనిరి.

తిరిగి పూర్వపుటైశ్వర్యము రావలెనన్న చాలకష్టమనియు అయినను మనరాష్ట్రము మనకు వచ్చినగాని కొంచెమయినను ఆంధ్రుల స్థితి బాగుపడెననియు రాష్ట్రసిద్ధికయి ప్రతి ఆంధ్రుడున్ను ప్రయత్నించుచు రాష్ట్రము ఏర్పడువరకున్ను నిద్రపోకూడదని శెలవిచ్చిరి.

అధ్యక్షునికి వందనములతో సభపూర్తిగావింపబడెను.

హార్డింజిహోలునందు గ్రంథాలయభవనమును తెరచుట

తణుకు, జనవరి 27:—

తణుకునందుగల శ్రీహార్డింజిపురమందిరమున నూతనముగా నిర్మింపబడ్డ భవనమును నిన్నటిరోజున ఉదయమున శ్రీయుత గాది వెంకట సుబ్బారావుపంతులుగారు తెరచిరి.

ఇదివరలో గ్రంథాలయమునుంచిన భాగము సరిపోక మిక్కిలియిబ్బందిగానున్నందున ప్రస్తుత భవనము కట్టించబడెను. భవనప్రారంభమును గానించుచు శ్రీసుబ్బారావుపంతులుగారు గ్రంథాలయములయొక్క ఆవశ్యకతగూర్చి విపులముగా శలవిచ్చిరి. హార్డింజిహోలుమెంబర్లను గ్రంథాలయముయొక్క ఉపయోగమును పూర్తిగా పొందునట్లు ప్రయత్నము చేయవలెనని హెచ్చరించిరి.

రాజమహేంద్రవర వాస్తవ్యులగు శ్రీరామభద్రరావుగారుకూడ గ్రంథాలయమువలనిఉపయోగములగూర్చి మాటాడిరి.

తర్వాత అల్పాహారవిందు గావింపబడెను.

శ్రీపంతులుగారికి వందనములతో సభ ముగిసెను.

గుంటూరుజిల్లా గ్రంథాలయముల చరిత్ర

గుంటూరుజిల్లా గ్రంథాలయముల చరిత్ర త్వరలో ప్రచురించెదము. ఇప్పటికి కొన్ని గ్రంథాలయముల చరిత్రలే వచ్చినవి. ఫిబ్రవరి 20 వ తేదీలోగా వచ్చిన చరిత్రలే ప్రచురించెదము. కావ గ్రంథాలయ సంఘములవారు వెంటనే చరిత్రలు నాకు పంపగోరెదను. ప్రకటనచేసినతరువాత మాగ్రంథాలయముల చరిత్రలు లేవని విచారించినలాభములేదు. గ్రంథాలయముపేరు, గ్రామము, తాలూకా, పుస్తకములసంఖ్య, పత్రికలసంఖ్య చందాదారులసంఖ్య, గత సం॥ ఆదాయము, ఖర్చు, భవనము ఖరీదు, మొదలగువివరములు వెంటనే తెలుపవలెను.

శరణు రామస్వామిచౌదరి,
అధ్యక్షుడు, గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘము.

28-1-39. అమృతలూరు, గుంటూరుజిల్లా.

కడపలో మద్యపాననిషేధము

గ్రామములలో జిల్లాకలెక్టరుగారి పర్యటనము

జమ్మలమడుగు, జనవరి 28:—

మద్యపాననిషేధము ఈ జిల్లాలో ప్రవేశపెట్టుటకు పూర్వము జమ్మలమడుగు తాలూకాలోని ముద్దనూరుగ్రామము దొంగసారాయివంటలకు ఒక కేంద్రముగానుండెను. ఈ గ్రామమునకు సమీపమున రిజర్వు అన్‌రిజర్వు అడవులు ఈన్నవి. అచ్చటిప్రజలు కష్టసుఖములను, ముఖ్యముగా కూలిపనిచేయువారల ఆర్థికస్థితిని విచారించుటకును మద్యపాననిషేధచట్టము ఏరీతిగా పనిచేయుచున్నదియు స్వయముగా చూచుటకును, కడప జిల్లా కలెక్టరుగారైన శ్రీ వి. యస్. హెజ్ మాడి, ఐ. సి. యస్. గారు ముద్దనూరుగ్రామమునకువెళ్లిరి. అచ్చట కొందరు మార్గములో కనబడుటచే వారిని పిలిచి మద్యపాననిషేధమును గూర్చి ముచ్చటించిరి. వారు కూలిపనిచే జీవించువారైనందున వారు మద్యపాననిషేధమువల్ల తామెల్లరు ఆనందముగ నున్నామనియు, తమ ఆర్థికస్థితికూడ అభివృద్ధి నొందుచున్నదనియు చెప్పిరి. పరిసరప్రదేశములలో దొంగసారాయి వంటలు ఏవిధముగానున్నవని వారిని ప్రశ్నించినపుడు వారు ఆగ్రామములోగాని లేక పరిసర గ్రామములలోగాని దొంగసారాయి లేదనిదెలిపిరి.

ఆవల జిల్లాకలెక్టరుగారు గ్రామాధికారులను ప్రొహిబిషన్ కమిటీ మెంబర్లను, ఇతరప్రజలనురావించి, గ్రామములో నిరక్షరాస్యుల సంఖ్య తగ్గించుటకు ప్రయత్నములుసలిపి గ్రామములఅభివృద్ధికై పాటుపడవలెనని ప్రజలనెల్లర హెచ్చరించి మార్గమధ్యములో పొన్నతోట గ్రామమునకువెళ్లి అచ్చటిప్రజల కష్టసుఖముల వారసి మరల జమ్మలమడుగుకు వచ్చిరి. కడప జిల్లాలో మద్యనిషేధచట్టము క్రింద పెట్టబడిన కేసుల మొత్తము 23. అందులో ఒకటిమాత్రం సారాయికేసు క్రిందకివచ్చినది. మిగిలినవిగంజాయి.

గోదావరి – కృష్ణాజిల్లాలవారికి సహాయనిధి

తుపానువల్ల నష్టపడిన గోదావరికృష్ణా ప్రజల సహాయార్థము, జమ్మలమడుగు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుగారైన మిస్టర్ యన్. సి. థామస్ గారు తాలూకాకాచ్చేరిలో ఒకపౌరసభ గావించి తుపానువల్లనష్టపడిన ప్రజలకు తనుసహాయము చేయ ప్రార్థించిరి. చందాలను వసూలుచేయుటకై ఒకఅధికార అనధికార సభ్యులకలకమిటీ ఏర్పాటుచేయబడెను. (స్వ. వి.)

నాగేశ్వరాయ స్మారకసంఘము, జమ్మలమడుగు

జమ్మలమడుగు, జనవరి 27:—

సైసంఘ కార్యదర్శిగారైన శ్రీ కే. వి. సుబ్బరావుగారు సంఘసభ్యులయిన శ్రీయుతులు వై. ఈశ్వరరెడ్డి బి. ఎ., శి. పెద్దరామలింగారెడ్డి, బి. తిమ్మారెడ్డిగార్లతోచేరుకొని, పెద్దపసుపుల, పుప్పలపాడు, దేవనడి, పెద్దంట్లూరు మొదలగు గ్రామములలో సభలుజరిపి, నిధికి విరాళములను విరివిగా యొసగునట్లు ప్రబోధించుచున్నారు. ఇప్పటికి 20 పటములవరకు విక్రయించినారు. (ఉ. వి.)

కీ॥ శే॥ ఈట్సుగారు

కవీంద్రుని విచారము

శాంతినికేతనం, జనవరి 30:—

"మరణమువలన యీట్సుగారిని మరువజాలము" అని కవీంద్రుడు విలేఖరిప్రశ్నింపగా తెలిపెను.

"ఈట్సుగారు బ్రతికియుండగనే సాహితీశిఖరము నెక్కిపోయిరి. వారిని నేను మొట్టమొదటసారి గాంచిన దృశ్యము జ్ఞాపకంవచ్చుచున్నది. అపుడువారు యౌవన ప్రాదుర్భావమున పదునారుకళలతో ప్రకాశించుచుండిరి. ఆ విగ్రహమును నేనెన్నడు మరువజాలను. ఆధునిక యూరోపు నందలి ప్రథమశ్రేణికవీశ్వరునిపరిచయము లభించినభాగ్యము మరువజాలను."

(అ. ప్రె.)

వివాహనిరోధం

44 గురు యువకుల అరెస్టు

అహమ్మదాబాదు, జనవరి 30:—

పటిదారుసంఘ యువకులు కొందరు 45 సం॥ వృద్ధునకు 16 సం॥ ల యువతికి జరుగుచున్న వివాహమును నిరోధించుటకు ప్రయత్నించి విఫలులైరి. ఈపెండ్లి పలుసారులు వాయిదాపడి నేడు నిశ్చయించబడెను.

పెండ్లిఊరేగింపు జరుగుచుండగ కొందరు యువకులు నల్లజండాలు ధరించివచ్చి, పెండ్లికొడుకు మోటారునకు అడ్డుగా పండుకొనిరి. పోలీసువారు వచ్చి మార్గనిరోధము చేయరాదని వాదించినను వినకుండున 42 యువకులు అరెస్టు చేయబడిరి. పెండ్లి పూర్తియైనపిదప విడుదల చేయబడిరి. (అ. ప్రె.)

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక

విడిపత్రిక 2 అణాలు మాత్రమే

1-2-39 తేదీ త్రికలోని కొన్ని ముఖ్యవిషయములు

ఫాసిస్టు ఇటలీ మిలిటరీతత్త్వం :
దారిద్ర్యంతో హతమాదిపోతున్న ఇటలీప్రజలు
ఫ్రాంకో బార్సిలోనా ఆక్రమణ
జర్మనీ పోలండులు సంప్రదింపులు
ఎరువులు : వాటిని తయారుచేసేపద్ధతులు
సినిమాలు చూడటంవల్ల దృష్టిమందగిస్తుందా ?
మద్యపాన నిషేధోద్యమము (వేయిపడగలు)
నృత్యప్రభ (కథానిక)
కాంగ్రెసు అధ్యక్షుల ఎన్నికఫలితములు
(వివిధవార్తలు, ప్రసంగములు : సభలు, సమావేశములు : చింతలు, విశేషాలు : బాలవిజ్ఞానము : ఇత్యాది ఇత్యాది.)

సాలుచందా రు. 4-0-0. మాత్రమే.

మీ సమీపమునగల మా ఏజంటువద్ద దొరకును లేదా మాకు వ్రాయుడు :
ఆంధ్రపత్రికకార్యాలయము
7, తంబుచెట్టివీధి, మదరాసు.

విక్రయమునకు సిద్ధముగనున్నవి

ఆంధ్రపత్రిక

ప్రమాదినామ సంవత్సర పంచాంగములు

100-కి రూ. 3-8-0. 1000-కి రూ. 30-0-0. (ఖర్చులు ప్రత్యేకము)
1000 ప్రతులు ఒకేదఫా కొనువారికి
చిరునామా ముఖపత్రమునందు ఉచితముగా ప్రకటింపబడును.
వలయువారు:—మేనేజరు, ఆంధ్రపత్రికాకార్యాలయము,
7, తంబుచెట్టివీధి, మద్రాసు.

రెండు రకములు
కడుగునది
మరియు
శాశ్వతమైనది.

నిర్దుష్టమైన కలియక వ్యాక్యుమేటిక్ కలము
క్వింక్ మరియు పార్కర్

ప్రపంచములో సుప్రసిద్ధమైన ఈకలముకొరకు
అద్భుతమైన సిరా కనిపెట్టబడినది

గడ్డకట్టు సిరాలనుండి యీకలమును కాపాడుటకై సృష్టింపబడినది—క్వింక్ వాడినచో యేకలమైనను బాగుగ పనిచేయును.

ప్రపంచ మంతటి కలము ఉపయోగించువారికి పార్కర్ వ్యాక్యుమేటిక్ యింతవరకు బాగుగ ఉపయోగించినది – అయినప్పటికి కలములకు సామాన్యముగా కలుగు 69% చిక్కులను తత్రోత్తరకము కలము సర్దుబాటు చేయజాలకున్నది – అనగా గడ్డకట్టే సిరాలు.

ఈ ఉత్తమమైన కలములవల కలుగువాడి మరియు ఇతర చిక్కులు సర్దుబాటు అయినవి. ఎట్లనగా పార్కర్ వాక్యుమేటిక్ కలమునందు యిబ్బంది కలుగకుండునట్లు సిరా పోయబడుచున్నది. చేపయిత్త్వపు గొట్టములో సిరా లోతు కానవచ్చుటచే అనుకొని తలంపుగా సిరా ఆగుట కాదు.

ఇట్టి గొప్పకలములకు సిరా యిబ్బంది కలుగకుండుటకై పార్కర్ నిపుణులు క్వింక్ – అను త్రోత్తరకము సిరాను కనిపెట్టిరి – ప్రాచుర్యమును అదియే కలమును ప్రత్యేకపరచును. నిరుపాయకరమును ఒక రహస్యమైనవస్తువు దానిలో చేరియున్నది. పార్కర్ వ్యాక్యుమేటిక్ కలము నిపుణులచే కనిపెట్టబడిన క్వింక్ – ఏకలములైనను అది వ్రాయునప్పుడు శుభ్రపరచును. అది యెల్లప్పుడు అందముగా నుండును – ఎప్పుడు మరీపలచనగా ఉండదు. ఇతరసిరాలకంటె 31% శీఘ్రముగ క్వింక్ ఆరిపోవును. మామూలు సిరాలకంటె ఎక్కువ ఖరీదు కాదు.

మీరు ఏ కలమును వాడినను అది బాగుగ వ్రాయుటకు క్వింక్ కావలసియున్నది. అయితే యిబ్బంది కలుగకుండుటకు నిర్దుష్టమైన కలియక ఒకటి కలదు..... పార్కర్ వ్యాక్యుమేటిక్ కలము, మరియు క్వింక్. మీకు ఉత్తమమైనవి కావలెనంటే అవి రెండు ఉండిన గాని మీరు తృప్తిపొందరు. 71-04

Parker Quink

ఆంధ్రదేశ వార్తలు

పెనుగొండ

(స్వకీయవిలేఖరి)

ఈ ఊరి పంచాయతీబోర్డుకు శ్రీ ఎ పాపా నాయుడుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి

గోపాలపురం

జోగి జగన్నాథ పుస్తకభాండాగార సభ్యులు ప్రస్తుతం నూజివీడులో సర్కస్ట్రీరుగా పని చేయుచున్న శ్రీయుత పడాల మిచ్చిరెడ్డిగారికి అల్పాహారవింటు చేసిరి (ఒ వి)

నూజివీడు

హరికథాకాలక్షేపము

(స్వకీయవిలేఖరి)

నూజివీడు, జనవరి 29 — నర్సారావుపేట ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులును సుప్రసిద్ధ భాగవతోపన్యాసకులును శ్రీ ముద్దరపు కురంగేశ్వరరావు బి ఏ టి గారు ఆగిరిపల్లి శ్రీకోటినాథేశ్వరస్వామి వసంతోత్సవమున "రామదాసు" చరిత్రను గానమెత్తి వేలకొలది భక్తప్రజలు వారి గానసుధారసమును గ్రోలి తరించిరి

చిత్తూరు

గాంధీ నిషేధప్రచారము

బడిన మేకలు విడువబడుట

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, జనవరి 29 — గాంధీ తాతిమానిపల్లెగ్రామమున పనులనుంచి జరుగుచుండిన కులో కాళికి బలినిచ్చుటకై గుగ కట్టబడిన కొన్ని జంతువులు జీవ కారుణ్యసంఘ ప్రధానకార్యదర్శి మోహన్ వేలుశెట్టి మున్నగువారి యుపదేశములవలన చంపబడక వదలబడినవి

తాడిపర్తి

భూమి తనఖా బ్యాంకు

(స్వకీయవిలేఖరి)

జనవరి, 29

ఈదినం మధ్యాహ్నం 1-30 గంటలకు తాడిపర్తి తాణీసత్రములో తాడిపర్తితాలూకాకైతల సమావేశము శ్రీ చి వెంకటరంగాచార్యుల అధ్యక్షతక్రిందజరిగి నది భూమి తనఖాబ్యాంకుల స్థాపనవిషయమై కడప అనంతపురం జిల్లాల అధికారియగు శ్రీ జి కృష్ణయ్యగారు, సబ్ డిప్యూటి రిజిస్ట్రారుగారు చంద్రగిరినుండి వచ్చియుండిరి

అధ్యక్షులు భూమి తనఖాబ్యాంకుయొక్క అవసరమునుగురించి మాట్లాడిరి

తాడిపర్తి కోఆపరేటివ్ యూనియన్ కార్యదర్శి శ్రీ భాస్కరరామప్పగారు చేసిన కృషిని దెలుపుచు, భూమి తనఖాబ్యాంకును స్థాపించవలసినదిగా తీర్మానము చేయవలసినదిగా కోరిరి

అట్లు తీర్మానము చేయబడెను

వందనములతో సమావేశము ముంపుచేయబడెను

వ్యవసాయపు డిప్యూటి డైరెక్టరుగారి రాక

కడపసర్కిల్ వ్యవసాయపు డిప్యూటీడైరెక్టరు బుధవిదేహరావువాయుడుగారు ఈ తాలూకాలో 21 తేదినుంచి 26 తేదివరకు పర్యటనము సలిపిరి వారు పోయినగ్రామములలో వ్యవసాయ సలహా సంఘమును స్థాపింపవలసినదిగ రైతులనుకోరిరి యిప్పటికి సుమారు 8 వ్యవసాయ సలహా సంఘములు ఈతాలూకాలో స్థాపింపబడినట్లు తెలియుచున్నది

తిరువూరు

జిల్లాబోర్డు వైస్ ప్రసిడెంటుగారి రాక

(స్వకీయవిలేఖరి)

తిరువూరు, జనవరి 27 — కృష్ణాజిల్లాబోర్డు వైస్ ప్రసిడెంటు బి రామారావుగారు 25 1-39 తేదీ రాత్రి తిరువూరువచ్చిరి 26-1-39 సాయంత్రం 3 గంటలనుండి 4½ గంటలవరకు హైస్కూలు తరగతి చేరి వారి గౌరవార్థమై హైస్కూలు టీచర్లు రిపోర్టునొసగి, హాయాపటమును తీయించిరి

స్వాతంత్ర్య దినోత్సవం

నిన్నటిరోజున చిట్టేల గ్రామ కాంగ్రెసు సంఘవారు గొప్ప వుత్సవం జరిపి సాయంత్రం తారంగసభ ను-రా-రా-శ్రీ బోయె పాటి గారి అధ్యక్షతక్రింద జరిపిరి భారత కాంగ్రెసుసంఘంవారి

శ్రీకాకుళం

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, జనవరి 29 — 28-1-39 వ తేదీన శ్రీకాకుళం ఉపాధ్యాయులందరు శ్రీ యన్ రాజన్‌గారి అధ్యక్షతక్రింద సమావేశమై రామునిమినన్‌గారి మరణమునకు విచారము తెలుపుచూ శ్రీ వార్కిగారిని మంత్రిపదవికి నియమించినందుకు సంతసము తెలుపుచూ తీర్మానించిరి

అక్కివలస యనుగ్రామం చెరువులో ఒక బాలుని శవము కనుపడెను బాలుడు ప్రమాదవశమున పడెనని తెలియవచ్చెను

నెల్లూరు

నేషనల్ సర్వీసు ఏజన్సీ-జాతీయసేవాసమితి

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, జనవరి 27 — సంపూర్ణ-స్వాతంత్ర్యదినోత్సవము 26-1-39 తేదిని సాయం॥ 7-30 గంటలకు తిప్పరాజువారి సత్రమువద్ద శ్రీకొమాండూరు పార్థసారథి అయ్యంగారి అధ్యక్షతన జరిగిన సభలో స్వాతంత్ర్యతీర్మానము చదువబడి, సదరు తీర్మానమునుగురించి అధ్యక్షులవారున్ను, శ్రీతూములూరు అనంతపద్మనాభయ్యయున్ను ఇంద్రకంటి సుబ్రహ్మణ్యం, నవులూరుసుబ్రహ్మణ్యంగార్లున్ను ఉపన్యాసములు గావించిరి

పిమ్మట సర్వజనాంగీకారముతో స్వాతంత్ర్య తీర్మానము ఆమోదింపబడెను

వినుకొండ

వినుకొండ పంచాయతీబోర్డు సమావేశము

(స్వకీయవిలేఖరి)

వినుకొండ, జనవరి 28 — నిన్నటి సాయంకాలము (27-1-39 తేదీని) 5 గంటలకు పైసమావేశము బోర్డుసభ్యులలో నొకరగు శ్రీయుత తురుమెళ్ల రామకృష్ణయ్యగారి యధ్యక్షతక్రింద జరిగెను 7 గురు సభ్యులు మాత్రము హాజరైరి

1937-38 సం॥ తాలూకా ఆడిట్ రిపోర్టును, అందుకు జవాబులున్ను ఆమోదించిరి

1938-39 సం॥ డిశంబరు జనవరి నెలల తాలూకు లైటింగ్ వగైరా బిల్లులు అంగీకరించిరి

ఆరోగ్య వారోత్సవమునకుగాను ఖర్చుపెట్టినకు 20 యిరువది రూపాయలున్ను అంగీకరింపబడెను

కొత్తపేట "పోలేరమ్మపిఠిగోని సుందరశివుని బావిని "లోతు త్రవ్వినందుకు గ్రామస్థులు వ్రాసుకొన్న మహజరును అంగీకరించిరి అంతటితో సమావేశము పూర్తి అయ్యెను

విశాఖపట్టణము

ఉపన్యాసము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్టణము, జనవరి 28 — నిన్న సాయంకాలం 5-30 గంటలకు టౌను హాలు టీచిప్లాటువారంవద్ద "సంస్థానప్రజల దివసము"నుగూర్చి విశాఖపట్టణ విద్యార్థిసంఘమువారి యాజమాన్యమున పౌరసభ జరిగినది సభకు శ్రీ డి ఎల్ నారాయణగారధ్యక్షత వహించారు

శ్రీయుతులు కావుగంటి సత్యనారాయణ, జొన్నలగడ్డ రామలింగయ్యగారు "సంస్థానములు భారతదేశములో సుమారు 552 కలవనియు, 85 కోట్ల భారతీయులలో సంస్థానప్రజలు నాల్గవవంతు రమారమి ఉన్నారనియు, వారాయా సంస్థానాధీపులచే పాందుచున్న యిక్కట్టులను వివరించుచు, సంస్థానప్రజలు దేశీయపోరాటంలో ధైర్యంగా నిలచి, బ్రిటిషువారితో ఏకీభవించి సంపూర్ణ స్వరాజ్యప్రాప్తికై ద్విగుణీకృతోత్సాహంతో పాటుపడవలసినదని ఉద్బోధించిరి

అధ్యక్షుని అంత్యోపన్యాసముతో సభ ముగిసెను

వ్యవసాయపు దర్శనం ముగింపు

మొన్నటిదినం సాయంకాలముతో విశాఖపట్టణజిల్లా వ్యవసాయప్రదర్శనం జయప్రదంగా జరిగి ముగిసినది శ్రీ ఎ ఎన్ పంచాబకేశయ్యరు(జిల్లాజడ్జీగారు,) వ్యవసాయపుబొన్నత్యమును చేయవలసిన విధానములను బహువిధములుగ ఉపన్యసించినపిదప ప్రదర్శనములో మేలురకపు వస్తువులకు, ధృవపత్రములను, పతకములను, బహూకరించిరి

గా ఆమోదింపబడెను

పంచాయితీబోర్డు

తిగవ పంచాయితీబోర్డు సూపర్ సీటు- చేయుచ ప్రకటన గోపాలుడుగా చుకొని ... ముదు ...

రాజమండ్రి

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారి ఉపన్యాసము

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, జనవరి 28 — రాజమండ్రిపర్కిలు సహకార డిప్యూటీరిజిస్ట్రారుగారి ఆధిపత్యమున జరిగిన కో-ఆపరేటివ్ యిన్స్పెక్టర్ల సభలో 27-1-1939 తేది శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు "సహకారోద్యమమున నూతన పరిణామము"నూర్చి ఉపన్యసించిరి అధ్యక్షులగు శ్రీ జి చంద్రశేఖరం యం ఎ,గారు ఉపన్యాసకులను సభ్యుల కెరుకపరచిరి

శ్రీ సత్యనారాయణగారు ఉద్యమము నేడు గ్రామసీమలలో నీర్లుగారుచున్నదనియు, ఇందుకు సరియైన దోహదముగావించి, ఉద్యమము మూలస్కంధమునకు ఒలము చేహూర్చినచో సహకార తరుచ్ఛాయను ఆశ్రయించిన కోట్లకొలది కార్మిక కర్షకపాంథులు నేదదీర్చుకొని, అమృతఫలరసాస్వాదనమున నూతనచైతన్యము కలిగి యెటుల వర్ధిల్లగలరో సూచించిరి

సహకారసంఘములు ఏవిధముగ నిర్మింపబడవలెనో సూచించి, రైతులకు అనుదినము గృహోపయోగములకు కావలసిన సమస్తవస్తువులను సంఘమే యిచ్చుటకు తగిన సరుపాయములు కల్పించినప్పుడే సహకారోద్యమమువలన లాభము రైతులకు కలుగగలదు గాని అప్పులిచ్చినంతమాత్రమున ఉద్యమము లాభము ఎంతమాత్రము కలుగనేరదని తెల్పి గ్రామపారిశుద్ధ్యమునకు, వయోజనవిద్యావ్యాప్తికి, రైతు సర్వతోముఖాభివృద్ధికి, సహకారసంఘములు ఉపచరించినప్పుడే యీ యుద్యమము ఫలప్రదముకా గలదుకాని లేనిచో నిష్ప్రయోజనమనియు, హానికరమనియుకూడా తెల్పిరి

గత పది సంవత్సరములలోను రష్యాదేశములో ఎటుల సహకారోద్యమము వ్యవసాయాభివృద్ధికి, రైతుసర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుచున్నది సర్ సిడ్నీవెబ్బుగారి గ్రంథమునుంచి చదివి వినిపించి యుపన్యాసము ముగించిరి

పిమ్మట శ్రీ రావుసాహెబ్ గోళేటి జోగిరాజుపంతులుగారు వ్యవసాయ పురోభివృద్ధికి సహకారసంఘము లెట్లు పనిచేయగలవో ఉపన్యసించిరి

పిమ్మట అధ్యక్షులు ఉపన్యాసకులకు వందనము లర్పించిరి

రేపల్లె

నూతనోద్యోగీయుల రాక

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, జనవరి 28 — ఇచ్చట తహశీల్‌దారుగాయున్న శ్రీ బొగవరపు ఆదినారాయణయ్యపంతులుగారు తెనాలి డివిజన్‌కు డిప్యూటీ కలెక్టరుగా వెళ్లినందువల్ల ఖాళీ అయిన స్థానమునకు శ్రీ కృత్తివెంటి ప్రసాదరావుపంతులు బి యి గారు వచ్చి ఇచ్చట తాలూకా తహశీల్‌దారు చార్జీ పుచ్చుకొనిరి

ఇచ్చట రైలుపేటేషన్‌కు పరిమిషెంటు స్టేషన్‌మాష్టరుగా శ్రీ యం యస్ రంగస్వామి అయ్యరుగారు వచ్చి చార్జీ పుచ్చుకొనిరి

ది 24-1-39 న రేపల్లె పంచాయతీబోర్డు సమావేశము జనాబ్ అసదుల్లా బేగ్‌గారి అధ్యక్షతను సమావేశమై రేడియోను ఇచ్చట తాలూకా కాంపౌండులో పెట్టుటకు తీర్మానించిరి

గుంటూరు

ప్రతిష్ఠాపనమహోత్సవము

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జనవరి 29 — స్వస్తశ్రీ బహుధాన్యనామ సంవత్సర మాఘ సుద్ధ ప్రథమ శుక్రవారం మధ్యాహ్నము అభిజిత్తు లగ్నమందు గుంటూరు బ్రాడీపేటలోని శారదా నికేతనములో శ్రీ పెనుగొండ మల్లయ్యగారి ద్రవ్యసహాయముచే నిర్మించబడిన భవనమునందు శ్రీయుత నడింపల్లి సీతారామయ్య దంపతులచే శారదావిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవము అతివైభవముగా జరుపబడినది సదరువిగ్రహము ఉత్తర హిందూస్తానములోని జయపురములో కాశీవాసులైన శ్రీరామప్ప బసవరాజుగారు అనుపూర్వ శ్రీమన్నామముగల బ్రహ్మానంద సరస్వతీ స్వాములవారిచే శ్రీశృంగేరీమఠములో ఆదిశంకరులవారిచే ప్రతిష్ఠించబడిన శారదావిగ్రహ ఆకృతినానుసరించి తెల్లనిచలువరాతితో తయారు చేయించబడిన పద్మదళాల విగ్రహము పదునాల్గు వత్సరముల యీడుగల బాలికవలెయుండెను విగ్రహముయొక్క విలువయున్ను ప్రతిష్ఠాపనమహోత్సవభర్చులన్ను న్యాయవాదిప్రముఖులలో నొకరగు గ్రీనడింపల్లి సీతారామయ్యగారు భరించిరి వైదికమార్గానుసారముగా ఆగమశాస్త్రప్రకారము హిందువులందరి పూజార్హమగునట్లు ప్రతిష్ఠించబడెను ప్రతిష్ఠ ... సుమారు 200 వ ... రామదాసు ... శంకరరావు సేవ ...

పాలకొల్లు

పదార్థముల కల్తీ చట్టము ప్రకారము జుల్మానా

(స్వకీయవిలేఖరి)

పాలకొల్లు, జనవరి 29 — స్థానిక పురపాలక సంఘ సానిటరీ ఉద్యోగులు పాలకొల్లు నివాసి యగు వడలి వెంకయ్య అను నతను గోడెపాలలో కల్తీ కలిపెనని అనుమానించి పాలను పట్టుకొని పరీక్షార్థము పంపగా నూటికి 25 వంతు నీళ్లు కలిసినట్లు తేలి నందున నర్సాపురము స్టేషనరీ సబ్ మేజస్ట్రేటువారి కోర్టులో కేసు దాఖలు చేయబడెను

24-1 39 వ తేదికి కేసు తీర్పు చెప్పుచూ రూ 25/- లు జుర్మానా విధించిరి

పూర్ణ స్వరాజ్య తీర్మానము

పాలకొల్లు పట్టణ కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున 26-1-39 వ తేదీ సాయంకాలము 6 గంటలకు జండా చౌకవద్ద స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున బహిరంగ సభ జరుపబడెను నర్సాపురము తాలూకా కాంగ్రెసు సంఘ సభ్యులును, దేశసేవా నిరతులునగు శ్రీ పోడూరు పేర్రాజుగారు సభాధ్యక్షత వహించిరి

భారతీయులకు పూర్ణ స్వరాజ్యమే కావలయునని తీర్మానము ఏకగ్రీవముగా నామోదింపబడెను

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సోషలిష్టు పార్టీ చతుర్థ వార్షికోత్సవము

ఫిబ్రవరి 4, 5 వ తేదీలలో తణుకులో జరుగును

పశ్చిమ॥ జిల్లా, కాంగ్రెసు సోషలిష్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఉ రామంగారు ఇట్లు తెలుపుచున్నారు —

సెంట్రల్ అసెంబ్లీ సభ్యుడు

విజయనగరం, జనవరి 28 — నిన్నటి ఉదయం సెంట్రల్ అసెంబ్లీ సభ్యుడైన శ్రీ కొల్లూగ సూర్యనారాయణదొరగారు అసెంబ్లీ సమావేశములకు పాల్గొనుటకు డిల్లీ ప్రయాణమైరి ఒ వి

నరసాపురం

(స్వకీయవిలేఖరి)

నరసాపురం, జనవరి 29 — నిన్నటిదినమున చెన్నపురిలో బాణసంతి గారి అధ్యక్షతను శ్రీ రాయసము వెంకటరావుగారిచే ఖాదీస్వదేశీవస్త్రప్రదర్శనము ప్రారంభింపబడెను ప్రదర్శనము మిక్కిలి వేడుకగాయున్నది

ఇడుపులపాడు

(ఒకవి లేఖరి)

ఇడుపులపాడు, జనవరి 26 — భారతగ్రంథాలయ ప్రథమ వార్షికమహాసభ శ్రీయుత యనమండ్ర వెంకటప్పయ్యగారి అధ్యక్షతను జరుపబడెను.

చిక్కులేని ఆలోచన
— విజయత్వమునకు బునాదు వంటిది
ఈనాస్ ఏలాగు మేలుచేయును
ఈనాస్ "ఫ్రూట్ సాల్ట్"

దంతవైద్యులు చెప్పునది: అది ఆశ్చర్యముగ నున్నది
తెల్లని నునుగు వచ్చు పదార్థములు చేరియున్నవి
పండ్లను శుభ్రపరచి, తెలుపుచేయును.
మారుమూల సందులలోనికి కూడ పోవును.
సీసా యొప్పుడు ఉపయోగించవలెను టూత్ పేస్టు - ఆశ్చర్యకరమగు తెల్లని నునుగు వచ్చు పదార్థములు చేరియున్నవి అది నోటిలోని ద్రవముతో చేరిన వెంటనే 70% మొదలు 90% వరకు క్రిములు
ఉత్పన్నమగు మారుమూలలకు పోయి అచ్చటనున్న మాలిన్యమును పోగొట్టి వాటిని శుభ్రపరచును. ఖర్చుకూడ తక్కువ. కొంచెము వాడిన చాలును ట్యూబు చాల కాలము సరిపోవును.
క్రొత్త రకము
లిస్టరిన్ టూత్ పేస్టు
LISTERINE TOOTH PASTE
LAMBERT PHARMACAL COMPANY

జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్, (ఇంగ్లండు) వారిచే చేయబడ్డ పరికరములు.

G.E.C.
ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
Representing
ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్ ఆఫ్ యింగ్లండు
జి యి. సి. వ్యాపారము పెద్ద పవర్ ప్లాంటు మొదలు, చిన్న యెలెక్ట్రికల్ పనిముట్లవరకు యెలెక్ట్రిసిటికి సంబంధమైన ప్రతివిషయమునకు విస్తరించియున్నది వీరు ప్రపంచములో యేభాగమునందైనను, ఎంత పెద్ద కంట్రాక్టులైనను తీసికొని, యింగ్లండులో వారిచే తయారైన యంత్రములతో గాని వారికి సంబంధించిన తోడి కంపెనీల యంత్రములతో గాని అన్నిప్లాంటులు ఏర్పాటు చేయగలరు

ఆసిరా
హైప్రెషర్ మెర్క్యూరీ వేపర్ యెలెక్ట్రిక్ డిశ్చార్జ్ ల్యాంపులు
900 పైళ్ల పాడుగల వీధులలోని రోడ్లు ఆసిరా ల్యాంపులతో వెలిగించబడినవి
పరిశ్రమలకుగాను ఆసిరా ల్యాంపులు 25000 కంటె యెక్కువగానే ఉపయోగింపబడుచున్నవి
టంగ్‌స్టెన్ ఫిలమెంటు ల్యాంపునకు ఖర్చుపడే కరెంటుతో ఆసిరా ల్యాంపు మూడింతల్లు హెచ్చుకాంతి కొసగుచున్నది
వీధి దీపము
పరిశ్రమల దీపము
ప్రమాదములు జరుగకుండుటకు ఆసిరా ల్యాంపులు
ది జనరల్ యెలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా), లిమిటెడ్.
మౌంట్ రోడ్, మద్రాసు.

గిరిగారి హితవు

కార్మికయూనియనును [illegible] గుర్తిస్తే

బి. ఎన్. రైల్వేకంపెనీ లాభంమీద నడవగలదు

బి. ఎన్. ఆర్. కార్మికయూనియను సమావేశ

ఖరగ్పూరు, జనవరి 29.—

ఖరగ్పూరులో జరుగుతున్న బి. ఎన్. రైల్వే కార్మిక యూనియనుయొక్క యావత్సభ్యసమావేశంలో మద్రాసు మంత్రివర్యులైన గిరిగారూ, ఒరిస్సా ప్రధానియైన విశ్వనాథదాసుగారూ, కాలప్పన్‌గారూ, రైల్వేపీజెంటైన డంకనుగారూ ఉపన్యాసాలు చేశారు.

సమష్టికమిటీ - ఏజెంటుసలహా

యూనియనుప్రతినిధులైన కాలప్పన్‌గారితో కొంతకాలంనుండీ, రైల్వే అధికారవర్గంతరఫున తాము సంప్రతిస్తున్నట్లు డంకనుగారెరుకపరిచి, తామీసమావేశానికి రావటమే అధికారవర్గానికి కార్మికులపట్ల ఉన్న సహృద్భావానికి గుర్తు అన్నారు. అభిప్రాయభేదాలపరిష్కారానికి ఆరుగురు యూనియనుప్రతినిధులూ ఆరుగురు అధికారవర్గప్రతినిధులూ ఉంటే ఒకకమిటీని నియమించవలసిందని సలహాయిచ్చారు.

ప్రధాని సలహా

ఒరిస్సాప్రధాని విశ్వనాథదాసుగారు మాట్లాడుతూ కార్మికులూ పరస్పరం [illegible]తనపులను సమాధానపరుచుకోవాలనీ, ఆ [illegible]ధాన భావంలేకపోతే పెట్టుబడిదార్లనూ కార్మికులనూ గూడా పోషిస్తున్న పరిశ్రమలే నాశనమైపోతాయి అనీ హెచ్చరించి, గాంధీగారిసలహాగూడా అదే అని చెప్పి కార్మికులకు ఐకమత్యానికై కృషిచేయవలసినదని బోధించారు.

గిరిగారి ఉపన్యాసం

మంచి వ్యవహారకర్త సమాధానమార్గంగా రాయబారాలు జరపటంలో మహా నిష్ణాతులు అని డంకన్‌గారిని గిరిగారు ప్రశంసించి మద్రాసు రాజధానిలో జరిగిన 86 సమ్మెలలో నూటికి 98 విషయంలో, ఒడంబడిక కుదిరిందన్నారు "ఒడంబడిక కుదిరినవాటిలో నూటికి 60 సమ్మెలు యజమానులూ కార్మికులూ పరస్పరం సంప్రతించుకుని రాజీపడ్డారు. మిగత నూటికి 40 సమ్మెలనియమంలో మాత్రమే ప్రభుత్వంవారు వ్రేలుపెట్టవలసివచ్చింది. యజమానులూ కార్మికులూ ఇతరుల ప్రమేయం అవసరం లేకుండా సమాధానపడుచుండేవారు. మద్రాసు రాజధాని ననుసరించి బి. ఎన్. రైల్వే అధికారులూ కార్మికులూ తమ విధానాలు పరిష్కరించుకోవాలి.

కార్మికయూనియను గుర్తించి కార్మికులతో సంప్రతిస్తే బి. ఎన్. రైల్వే ఇప్పటికలాగ నష్టపడుతుండదు, తప్పక లాభాలు కనబడుతాయి నూటికి 50 మంది కార్మికులు యూనియనులు చేరారు. మిగతవారంతా కూడా వెంటనే చేరాలి. ఐకమత్యమేబలం అని తెలియచెప్పారు.

కాలప్పన్‌గారి ఉపన్యాసము

"ఏజెంటుగా తమతో సంప్రతింపులు జరిగినయి గాని కార్మికయూనియనును గుర్తించలేదు గుర్తించకపోయినాగూడా కార్మికులలోక్కెలను గురించి మాట్లాడటానికి ఏజెంటు, యూనియను ప్రతినిధులకు అవకాశమిస్తున్నాడు. ఇట్టి అవకాశాలమూలంగా ఇంతవరకు చిన్నసమస్యలు పరిష్కారమైనయి. యూనియనుప్రతినిధులనుకార్మికులతరఫున మాట్లాడటాని కవకాశమిస్తున్నాను గదా అది గుర్తింపుతో సమానంకాదా అని అడుగవచ్చు అధికారిత్వాన్ని గుర్తించి అట్టి హోదా ఇయ్యకపోవటంవల్ల రైల్వేఉద్యోగులు కార్మికులపట్లా యూనియనుపట్లా సరసవర్తనకు దిగటంలేదు.

మా యూనియను చాలా బలమైనది. అహింసను విడనాడలేదు. వనుకటిసమ్మె ఇందుకు బుజువు. కేవలం ఆదిత్యాలకోసం ఈ యూనియను ఏర్పడలేదు కార్మికుల ఇబ్బందులను తీర్చటంకోసమే ఏర్పడ్డది. దేశంలోఉన్న కార్మికుల యూనియనులకిది మకుటాయమానం అనవచ్చు. పాశ్చాత్య దేశాలలో కార్మిక యూనియను లేరీతిగా నడుస్తున్నయో పరిశీలించిరావాలని ఒకరిని ఇంగ్లండుకు పంపడానికి నిశ్చయించాము. ఓ. ఎన్. రైల్వే వారు స్కాలరుషిపు ఇస్తే ఇది సాధ్యపడుతుంది.

సక్రమంగా అభివృద్ధిఅవడానికి ఇంత ప్రయత్నపడుతున్న మా యూనియను గుర్తించటం ఆలస్యం న్యాయం" అని అధ్యక్షులైన కాలప్పనుగారు చెప్పారు.

ఈ సమావేశాని కనుబంధంగా, కార్మికులకు ఆరోగ్యాదులను బోధించడానికి ఏర్పరచిన సమావేశాన్ని ఒరిస్సాప్రధాని ప్రారంభిస్తూ మతములు రాష్ట్రములనే పేరుపెట్టి భారతజాతిలో విభేదాలు పుట్టిస్తున్నవారిని నిందించారు.

కార్మికులలో సమాధానపడిన తాతాకంపెనీ వారిని ఇతరపరిశ్రమ లనుసరించాలన్నారు.

(అ. ప్రె.)

జయపూరుసంస్థానం

జయపురంలో ముస్లిముల అల్లరులు, [illegible] మంది చనిపోవుట

జయపూరు, జనవరి 29.—

సెటు జమునాలాలు బజాజుగారు యీవాళ రాత్రి బొంబాయినుంచి ఢిల్లికి బయలుదేరుతూ చాలమంది స్టేషనుకువచ్చి సాగనంపారు. వకరోజు ఢిల్లీలోవుండి తరువాత జయపురంవెళ్లి ఆక్కడ శాసనోల్లంఘనం చేస్తారు.

జయపూరులో అల్లరులు

ఈనెల 27-వ తేదీ అక్రవారంనాడు మధ్యాహ్నం జయపూరులో నగిలబజారులో అల్లరులు జరిగాయి. ఆవాళ జుమామసీదులో ప్రార్థనలు జరిగినప్పుడు వాత్రుస్సు స్లిములలో కొందరు జుమామసీదుద్వారంవద్ద గోడలను పడగొట్టడానికి ప్రారంభించారు. ఆ ద్వారం చాలా సన్నంగావుంది. ఆలాగు చేయవద్దని ముస్లిములలో పెద్దలైనవారు చెప్పినా పడుచువారు వినలేదు. అందువల్ల ముస్లిములలో రెండు పక్షాలవారికి కొట్లాట జరిగింది. వెంటనే మేజస్ట్రేటు పోలీసుదళంతోవచ్చి వెళ్లిపోవలసిందని ఆజ్ఞాపించాడుగాని వారు వెళ్లిపోలేదు. ప్రజలు పోలీసువారిని రాళ్లతోను కర్రలతోను కొట్టారు. పోలీసువారు తుపాకులను కాల్చారు. ముస్లిములలో ముగ్గురు వెంటనే చనిపోయారు. మరికొందరు హాస్పిటలులో చనిపోయినారు. ఈ 10 మంది శవాలకున్నూ అంత్యక్రియలు శాంతంగానే జరిగాయి.

మహారాజు ప్రధానమంత్రితోను పోలీసు యిన్స్పెక్టరు జనరలుతోను నిన్నప్రొద్దున్న మసీదు వద్దకున్నూ మెట్లాడుసుప్రత్రికన్నీ వెళ్లి గాయాలు తగిలినవారిని చూశారు. ఆశ్వికదళంవారు కూడా వీధులలో తిరుగుతున్నారు.

జయపూరు సంస్థానాధికారులకు రాజాజీగారి ప్రత్యుత్తరం

జయపూరుసంస్థానం అధికారులు 24వ తేదీని చేసిన ప్రకటనకు ప్రత్యుత్తరంగా బజాజుగారు నిన్న బార్డోలీనుంచి వక ప్రకటనచేశారు. "సంస్థానంప్రజల విడుదలమనుగురించి నేను తమనిగాచలేనిపోని నిందలను మోపానని అధికారులు ప్రకటించారు. ఈప్రకటన 26 వతేదీ దినపత్రికలలో నేను చూశాను. జూలైనెల మూడవవారంలో నేను మహారాజుగారితోను, సర్ బి. సెంటుజానుఎంసుగార్లతోనూకూడా మాట్లాడాను. మీరు సికారువచ్చి ఖైదీలనందర్నీ వదలేస్తామని ప్రకటించవలసిందని మహారాజుగారిని నేనుకోరాను. ఆలాగేచేస్తామని వారు నాతో స్పష్టంగా చెప్పారు. కాని 24-7-38 వ తేదీని ప్రధానమంత్రిచేసిన ప్రకటన కొంతమందిని మాత్రమే వదలుతామని వుండడంవల్ల నాకు చాలా ఆశాభంగం కలిగింది. నేను మళ్లీ ఎంసుగారితో మాట్లాడాను. ఆగస్టు 2-3 తేదీలలో రెండు తంతివార్తలను పంపాను ఉత్తరంకూడా వ్రాశాను. "ఖయిదీలను వదలడానికి మీకు పూర్తి అధికారం వుంది గనుక తక్కినవారినికూడా వెంటనే వదలవలెను." అని నేను వ్రాశాను. రేపు మీకు జవాబు వ్రాస్తాను ఖయిదీలను వదలడానికి సంబంధించిన అంశంపై తృప్తికరంగావుంది" అని ఎంసుగారు పంపినతంతి వార్తను తా 6-8-38 వ తేదీని చేరింది కాని ఆయన వ్రాస్తానన్న వుత్తరం మరునాడు కాదు గదా, యిప్పటివరకూ కూడా నాకు చేరనేలేదు. నాకోరికప్రకారం సెటు ఘనశ్యాంజీదాసు బిర్లాగారు 12-10-38 వ తేదీని ఎంసుగారితో మాట్లాడారు, "నేను యీవాళ ఫోనులో ఎంసుగారితో మాట్లాడాను. తక్కిన సికారు ఖైదీలు నందరినీ రేపు వదులుతారు. అని బిర్లాగారు నాకు ఆనాడె తంతినంపారుగాని తక్కిన 9 మంది నీ యిప్పటివరకూ వదలనేలేదు. కాబట్టి నేను అసత్యాలను ప్రకటించినదీ లేనిదీ ప్రజలే నిర్ణయించవలెను అని బజాజుగారు ప్రకటించారు

(అ. ప్రె.)

3 లక్షలు జరిమానా

సుంకంలేకుండా దొంగతనంగా [illegible] సరుకుల జేర్చినందుకు

కరాచీ జిల్లామేజస్ట్రేటు తీర్పు

కరాచీ, జనవరి 30 —

సుక్కూరు వర్తకులు ఆగురుగు సింధు సరిహద్దులసంగా సుంకంవేయవలసిన వస్తువులు దొంగతనంగా యీ ప్రదేశ మున తెప్పించుచుండిరనే నేరంమీద కరాచీజిల్లామేజస్ట్రేటు విచారించి మొత్తంమూడు లక్షల జరిమానాను విధించుచు నిన్న తీర్పు చెప్పిరి. వీరు బెలూచిస్థానంనుంచి యితర సంస్థానాలనుంచి యిస్కీలుకును విదేశపుసడ్డలను దొంగతనంగా తెప్పిస్తున్నారనే నేరం మోపబడ్డది. కింపటి సంవత్సరం చాలాకేసులు చిక్కినవి. శోధించగా ఈ ఆరుగురువర్తకుల లెక్కలపుస్తకాలు చిక్కినవి జిల్లామేజస్ట్రేటు నీకష్టమ్ము ఆక్షుకింద యీ జరిమానాను విధించెను. దీనిమీద కరాచీకష్టమ్ము కలెక్టరుకు అప్పీలుచేసుకోవలెను

ఈ రాష్ట్రంలో వచ్చేనెలమండి లాందుకష్టమ్ము ఆక్షు ఆరుగురుగా పెట్టబడును. (అ. ప్రె.)

పంజాబు జెయిళ్లలో ఖద్దరుత్పత్తి

ఖైదీల దుస్తులను జెయిళ్లు తయారు చేయుచున్నవి

లాహోరు, జనవరి 28.—

పంజాబు జెయిళ్లలో ఎంత ఖద్దరుతయారగుచున్నదో ఆ లెక్క వివరములను పంజాబుజెయిళ్ల డిపార్టుమెంటు సమకూర్చెను. ఈ రాష్ట్రములోని జెయిళ్లలో రాట్నము ముగ్గును విరివిగాఉపయోగింపబడుచున్నది. 5 జెయిళ్లలో 10½ లక్షల గజములు 1937 జూలయి మొదలు 1938 డిసెంబరు వరకు తయారుచేయబడెను. అనగా 18 మాసాలలో పడకబడెను. ఇదిగాక ఒక జెయిలులో 41,000 వత్తురపు అడుగులనుడ్డ నేయబడెను. ఇతర జెయిళ్లలెక్క వివరము లింకనురాలేదు.

పంజాబురాష్ట్రంలోని జెయిళ్లలో తయారగుచున్నంత ఖద్దరు సడ్డ ఏయితరరాష్ట్రంలోని జెయిళ్ళయందును తయారగుటలేదు.

పంజాబుజెయిళ్లలో తయారగు ఖద్దరును కావలసినప్రత్తి ఆ జెయిళ్ల ఆవరణములలోనే ఖయిదీలచే పండింపబడుచున్నది. 1937 సం॥ లో జెయిలు అధికారులు రూ 1,53,000 ఖరీదుగల ప్రత్తి నూలును ఉన్ని నూలు మబయటజబ్బారులో కొనియుండిరి. ఆ నూలుతో జెయిళ్ళలోని మగ్గముమీద నేతనేయించిరి 1938 సం॥లో బయటబజారులో కొన్న రూ 80,000 మాత్రమే ఈ 1939 సం॥లో రూ 58 వేల కంటె ఎక్కువ కిమ్మతుగల నూలుతో బాటుమండి కొనితెప్పింపబడెను. 1937 సం॥ వాటికంటె ఒకలక్ష రూపాయల కిమ్మతుగల నూలు కొనవలసిన అగత్యం లేకుండా తప్పినది. అనగా ఒకలక్ష రూపాయలు ఆదాయమైనది. ఈవిధంగా జెయిళ్ళలో ఖైదీలకు కావలసిన దుస్తులను జెయిళ్లలోనే తయారు చేయగల్గుచున్నారు

గవర్నమెంటుయొక్క యితర డిపార్టుమెంటులకు కావలసిన అనేక వస్తువులు జెయిళ్లలో తయారగుచున్నవి. ఆరీతిగా సప్లయిచేయునప్పుడు ముడిసరకుయొక్క కిమ్మతును స్వల్పలాభపు రేటును లెక్కమానుకొని కిమ్మతుకట్టి సప్లయి చేయుచున్నారు. కూలిరేటు లెక్కకట్టుటలేదు. ఈవిధంగా స్వల్పలాభమునకు సప్లయిచేయువల్ల 1937 సం॥ లో రూ. 54,000 లాభము కన్పించెను." జెయిలు ముద్రణాలయంలో పని చేసిన ఖైదీల కూలిపనివల్ల లభించిన జెయిలు ఆదాయము పైమొత్తంలో చేర్చబడలేదు. 1938 సం॥లో ఒకలక్ష లాభము కన్పించెను.

ఖైదీలకు కష్టమైన బండపనులు తీసివేసి లాభకరమైన తేలికయైన చేతిపనులు ఏర్పాటుచేయబడుచున్నవి. అందువల్ల ఖయిదీలు జెయిలులోనుండి విడుదలయైన పిమ్మటకూడ ఆచేతిపనులవల్ల జీవింపగలరు. పంజాబుజెయిళ్లలోతయారగుసరకు అంతయును గవర్నమెంటు ఆఫీసులకై లీసికి బడుటలేదు. మర్టుసడ్డలు, ధుప్పట్లు, జంఖానాలు మున్నగునవి బజారులో అమ్మబడుచున్నవి పంజాబు జెయిళ్ళశాఖలూ కుసరకబజారులో విక్రయింపబడుటవల్ల సాలీనా రూ 16,000 మొదలు రూ 65000 వరకు లభించుచున్నది.

అనేకవిధములయిన చేతిపనులను నేర్పుటకు సరియైన ప్రణాళిలు జెయిళ్లలో నియమింపబడిరి. ఫీరోజుపూరు జెయిలులో ఖైదీలకొరకై చేతిపనులపాఠశాల కెయికోటి సికందరు పారిశ్రామిక పాఠశాల 1837 సం॥ లో స్థాపింపబడెను. మరికొటి బావ్కరు పారిశ్రామిక పాఠశాల లూధియానా జెయిలులో నెలకొల్పబడెను.

(అ. ప్రె.)

ఫెడరేషను భూస్థాపితమైనది

స్వామి సహజానందసరస్వతి ప్రకటన

పాట్నా, జనవరి 30.—

కాంగ్రెసు అధ్యక్షుని యెన్నికను గూర్చి అఖిలభారత కిసాను సభాధ్యక్షులగు స్వామిసహజానందసరస్వతి గారు ప్రకటనచేయుచు ఫెడరేషను భూమిలోనికి అధఃపాతాళమున కణగద్రొక్కబడినదని చెప్పిరి

శ్రీ సుభాసుబోసుగారి విజయమునకు వారి నభినందించు దేశమునందలి యువజనాభిప్రాయము దీనితో వ్యక్తమయ్యెననియు, దేశము నత నిర్ణయమును ప్రకటించెననియు వారు చెప్పిరి.

(అ. ప్రె.)

వెక్‌గ్విను పుస్తకప్రచురణకర్త

ఆలెనులేనుగారి భారతదేశసంచారము

న్యూఢిల్లీ, జనవరి 30:—

వెక్‌గ్వినుపుస్తక ప్రచురణకర్త ఆలెనులేనుగారు ఢిల్లికివచ్చిరి. ఆయన యీ దేశంలో తిరిగి యిక్కడ విద్యావంతుల కెటువంటి యింగ్లీషు పుస్తకములు కావలెనో స్వయంగా తెలుసుకొనవచ్చిరి ఆగ్రా, లక్నో, అలహాబాదు, కలకత్తాలకు పోదురు. (అ. ప్రె.)

మైసూరుసంస్థానం మద్యనిషేధం

మైసూరుశాసనసభలో తీర్మానం

బెంగుళూరు, జనవరి 28:—

మైసూరుశాసనసభలో నేడు మద్యనిషేధమును గూర్చినతీర్మానము ప్రతిపాదింపబడెను.

కల్లుసారా వాణిజ్యదుకాణములను కోలారుజిల్లాలోని గోరిబిదునూరు తాలూకాలోగూడా నేయివలెననియు నేలం, చిత్తూరు, కడపజిల్లాలకు సరిహద్దులలోనున్న మైసూరుసంస్థానమునకు చెందిన తాలూకాలలోకూడ మద్యనిషేధమును క్రమశః అమలుపరచవలెననియు కోరుచుతీర్మానము ప్రతిపాదింపబడెను.

కాంగ్రెసుమెంబర్లు తీర్మానమును ఆమోదించుచుమాట్లాడిరి.

మద్రాసురాష్ట్రములో మద్యనిషేధము ఆవశ్యకమని అంగీకరింపబడెను. అందువల్ల ప్రభుత్వానికి రెవిన్యూ తిస్కనని సంతోషింపరాదు.

సంస్థానప్రభుత్వ సభ్యుడిట్లు వాదించెను:— ఈవిషయములో గవర్నమెంటువారు నిదానముగా వ్యవహరింపవలెను. 1926 సం॥నుండి మద్యపానదురభ్యాసమును నిరుత్సాహపరిచుచునే యుంటిమి. అందువల్ల రెవిన్యూలో 25 లక్షలు తగ్గెను. పాపులసంఖ్యకూడ తగ్గెను. మద్రాసురాష్ట్రములో కొన్నిజిల్లాలయందు మద్యనిషేధము పూర్తిగా అమలుపరచబడెను. ఆ జిల్లాలకు సరిహద్దులు గానున్న మైసూరుసంస్థాన ప్రాంతములలోకూడ కల్లుసారా వగయిరా అమ్మబడకుండ చేయు విషయములో బ్రిటిషు అధికారులు ఆ సరిహద్దులలో కట్టుదిట్టములనుచేయుటకు తగిన సౌకర్యావకాశముల నొసంగుచున్నాము.

ప్రభుత్వసభ్యులు పైరీతిగా చెప్పినందున తీర్మానము ఉపసంహరించుకోబడెను.

మైసూరుసంస్థానంలో ఖద్దరు

మైసూరుప్రభుత్వ సభ్యుడొక ప్రశ్నకు సమాధానమొసంగుచు యిట్లు చెప్పెను:—

మైసూరుప్రభుత్వమువారు 5 ఖద్దరు కార్ఖానాలను నిర్వహించుచున్నారు. వారికన్నింటికని మైసూరుజిల్లాలోని బదవ్వేలుఖాదీకేంద్రముమూలపీఠముగా నున్నది. పోలీసుల దుస్తులకు తగిన ఖద్దరు యీ కార్ఖానాలయందెచ్చుటను తయారగుట లేదు. పోలీసులదుస్తులకు తగిన ఖద్దరును తయారు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. బస్సుడ్రయివర్లు గాని కండక్టర్లు గాని ఖద్దరుదుస్తులను ధరింపరాదను ప్రభుత్వపు ఉత్తరువు ఏదియును లేదు

సంస్థానోద్యోగులు ఖద్దరు ధరింపరాదను ప్రభుత్వపు ఉత్తరువుగాని సందేశముగాని లేదు. ఖద్దరుగుడ్డ కొని ధరించినయెడల ప్రభుత్వం సంతోషించును. చాలామంది ఉద్యోగస్థులు ఖద్దరునే ధరించుచున్నారు.

ప్రశ్న:— అయితే కొందరుఆఫీసర్లు ఖద్దరు ధరించుటకెందుకు జడియుచున్నారు?

జవాబు:— వారు జడియుచున్నారని మేము తలంపము.

ఆస్పత్రులలో కూడ తగిన సందర్భములలో ఖద్దరువస్త్రమే ఉపయోగింపబడుచున్నది.

చిత్తూరు సేలం సరిహద్దులలో కల్లుసారా దుకాణములు

చిత్తూరు, సేలం జిల్లాలకు సరిహద్దులలో 10 మైళ్లమేరలోపల మైసూరు సంస్థానంలో 34 సారాదుకాణములు, 13 గంజాయి దుకాణములు 2 నల్లమందు షాపులు, 71 కల్లుదుకాణములు, 1 బీరుదుకాణము, 8 బ్రాందిషాపులు కోలారు జిల్లాలో కలవు. పదరు చిత్తూరు సేలం జిల్లాలసరిహద్దులనుండి 10 మైళ్ల దూరమువరకును కల్లుసారాల ఖర్చు అంతగా కన్పించుటలేదు. ఆసరిహద్దు ప్రాంతంలో ఒక నిషిద్ధమండలమును ఏర్పాటు చేయవలసినదిగా మైసూరుప్రభుత్వమును కోరుచు మద్రాసు ప్రభుత్వము వ్రాసియుండలేదు.

(అ. ప్రె)

"యువ విజయము"

"నూతనయుగారంభం"

అధ్యక్షుని యెన్నికపై శ్రీ అఖిల చంద్రదత్తాగారు

కలకత్తా, జనవరి 30.—

కాంగ్రెసు అధ్యక్షుని యెన్నికనుగురించి సెంట్రలుఅసెంబ్లీ డెప్టీప్రెసిడెంటు శ్రీ అఖిల చంద్రదత్తాగారభిప్రాయం చెపుతూ యిది "పెద్దవాళ్లమీద చిన్నవాళ్ల విజయం"అన్నారు. ఇంకా ఇట్లాఅన్నారు. "సుబాసుచంద్రబోసుగారి విజయంలో చాలాఅర్థం ఉంది. కాంగ్రెసులో నూతన యుగారంభమన్న మాట. దాని చరిత్రలో యిదియొక ముఖ్యమైన ఘట్టం ఎడమపక్షంవారికి బాగా శక్తినీర్పడ్డవనడాని కిదినిదర్శనం పైదానితో పెద్దలమాట యిక వినరనీ వారిపలుపబడి తగ్గిందని తేలిపోయింది. పెద్దవాళ్ల విజయమిది దీనితో ఫెడరేషనుగతి యెటువంటిదో తేలుతుంది. ఇక మిత్రవాదం, సక్రమవిధానం అగిపోయి ప్రజల్లో సమరోత్సాహాన్ని యీవిజయం కలుగజేస్తుంది" అని [illegible]

దొరతనం వశపరుచుకొన్న భూములను మళ్లీ యిచ్చివేసే ఉత్సవం

గాంధిమహాత్ముడు ఉత్సవానికి వచ్చుట

బార్డోలీ, జనవరి 29:—

గుజరాతులో సూరతుజిల్లాలో బార్డోలీ తాలూకాలో వెనుక సత్యాగ్రహ సమయంలో దొరతనంవారు వశపరుచుకొన్న భూములను తిరిగి యజమానులకు బొంబాయి కాంగ్రెసు దొరతనంవారిచ్చివేసినందున ఆ సందర్భంలో యీ రోజున యీ తాలూకాలో వరదుగ్రామంలో గొప్ప వుత్సవం జరిగింది. గాంధి మహాత్ముడున్నూ పటేలుగారున్నూ కూడా వచ్చారు. పదివేలమంది రైతులు అలుబిడ్డలతో కూడా వచ్చారు. సూరతు నగరంనుంచి కూడా చాలామంది వచ్చారు. అనేక సంవత్సరాల నుంచి బరోడాసంస్థానంలోనే నివసిస్తూ వున్నా వరదుగ్రామస్థుడు చిక్కభాయి పటేలుగారు కూడా యీ వాళ్లే మళ్ళీ స్వగ్రామానికి వచ్చారు. తన భూములు మళ్ళీ యిస్తేనేగాని రానని యీయన పట్టుబట్టాడు. ఇప్పుడు భూములు మళ్ళీ యిచ్చారు గనుక రావలసిందని వల్లభాయి పటేలుగారు పిలచినందున చిక్కభాయిగారు వచ్చారు. రెవిన్యూమంత్రి మురార్జీదేశాయిగారు సభలో దొరతనం భూములను మళ్లీయిచ్చేశారని ప్రకటించారు.

"ఈవాళ మనమందరం సంతోషించవలసిన సమయమేగాని మళ్ళీఅవసరంవస్తే సత్యాగ్రహం జరపడానికి మనమందరమూ సిద్ధంగానేవుండాలి ఈభూములు మళ్ళీ మీకు లభించినంతమాత్రంచేత స్వరాజ్యమునుపొందడానికి మన కర్హతకలిగిందని యెవరూ భావించకూడదు. కాంగ్రెసువారిదివరకవలంబించినపద్ధతి శ్రేష్ఠమైనదనిమాత్రమే దీనివల్ల వెల్లడిఅయింది" అని మహాత్ముడుచెప్పారు

చిక్కభాయిగారిని గుజరాతులైతులను వల్లభాయిగారు ప్రశంసించారు.

ఫిబ్రవరినెల 1వతేదీని మహాత్ముడు సెగానుకు బయలుదేరుతాడు. (అ. ప్రె.)

రాజకోటసంస్థానంలో మళ్లీ సత్యాగ్రహం

రాజకోట, జనవరి 29.—

రాజకోట సంస్థానం అధికారులు తమ ఖాద్దానాన్ని నెరవేర్చనందున మళ్లీ సత్యాగ్రహం ప్రారంభమవుతుంది. రాజకోట ప్రజలున్నూ కథియవాడు ప్రజలున్నూ అధికమైన త్యాగం చేసి దీక్షతో దీనిని కొనసాగించవలెనని రాజకోట ప్రజామండలివారు ప్రకటించారు. అందువల్ల అధికారులు 26 వ తేదీని 144 సెక్షనును అమలులో పెట్టారు. ఆరాత్రి 19 మంది నాయకులను అరెస్టు జేశారు. మరి 60 మందిని అరెస్టు చేయవలసిందని వారంట్లు పంపారు. దీనిలో చేరవద్దని చాలామందికి హెచ్చరికలను పంపారు. పోలీసు సైనికదళాలవారు నగరవీధులలో తిరుగుతున్నారు. 19 మందిలోను 14, 15-డిటెక్టివులను యిద్దరిని తప్పతక్కిన 17 మందినీ నేడు వదిలేశారు. 27వతేదీని హర్తాలు జరిగింది. 27వతేదీని ప్రజామండలి అధ్యక్షుడు ధేబరుగారిని మరికొందరిని పూచీకత్తులు యివ్వనందుకు అరెస్టుచేశారు. చాలా పత్రికలను బహిష్కరించారు.

ఒడంబడిక షరతులను పటేలుగారు సరిగా నెరవేర్చనందున మళ్లీ 144వ సెక్షనును అమలులో పెట్టవలసివచ్చిందని సంస్థానాధిపతి యీవాళ ప్రకటించాడు

సంస్కరణ సంఘంలో సంస్థానం వుద్యోగులయిన యస్వంతసింగుజీలాల యమునాశంకర పాండ్యా, జయంతిలాలుగార్లను సభ్యులనుగా నియమించారు. (అ. ప్రె.)

జాతీయపతాకము-హిందూ ముస్లిం తగాదా

సంయుక్తపరగణాల రాష్ట్రీయ కాంగ్రెసు ప్రెసిడెంటు ప్రకటన

లక్నో, జనవరి 28.—

సంయుక్తపరగణాల కాంగ్రెసుకమిటి ప్రెసిడెంటగు మోహనలాలు సక్సేనాగారు యిట్లు ప్రకటన చేసిరి.

కొందరు తమ ఉత్సాహాతిశయమును బట్టి పెక్కు తావులందు జాతీయ పతాకములను ప్రతిష్ఠించుచున్నారు. ఈ విషయమై గాంధి మహాత్ముడు హరిజన పత్రికలో అనేక వ్యాసములు వ్రాసియుండెను ముస్లిము సమితివారు యీ పతాక ప్రతిష్ఠాపనమునకు అధిక్షేపించుచున్నారు. అట్టి సందర్భములలో జాతీయ పతాకమును గూర్చి ఉద్యమం సంఘములను కలహించుటయును, జాతీయ పతాకము ఆగౌరవింపబడుటయును తగదు. పల్లికు భవనముపై ఆకెండాను ప్రతిష్ఠించుట పూర్తిగా అందుకు సంగీకరించిన [illegible] (అ. ప్రె.)

విదర్భరాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ

గౌ॥ బియానీగారిని అధ్యక్షుడుగా నెన్నుకొనుట

అకోలా, జనవరి 29:—

క్రొత్తగా నెన్నుకొనబడిన విదర్భరాష్ట్రీయ కాంగ్రెసు కమిటీవారు రాబోవు సంవత్సరమునకు గౌ॥ బియానీగారి నధ్యక్షుడుగా నెన్నుకొనిరి.

ఎమ్. ఎస్. ఆనీ, డిండూకారు, ప్రజలాల్ బియానీ, కాన్సెకారు, డా॥ పెరీటస్‌గారలు అ. భా. కా. కమిటీ సభ్యులుగా నెన్నుకొనబడిరి. (అ. ప్రె.)

సింధురాష్ట్రీయకాంగ్రెసు సంఘము

అ. భా. కాం. సంఘప్రతినిధుల ఎన్ని

దాడు, జనవరి 29:

సింధునుండి త్రిపురికాంగ్రెసు ప్రతినిధులెన్నుకోబడ్డ 39 మంది నిన్న సమావేశమైన 11 మంది సభ్యులను ఫిబ్రవరి ఆఖరు యెన్నుకొని కార్యనిర్వాహకుల నెనవచ్చునని తీర్మానించుకొనిరి ఈక్రిందివారు అ. భా. కాం. సంఘసభ్యులుగా కోబడిరి.

ఆర్. కే. సిద్వా, జయరాందాసు డాక్టరు చోయిత్రాం, డాక్టరు స్వామిగోవిందానందు.

బీహారు రాష్ట్రీ కాంగ్రెసు స

సమావేశంనుండి సె లేచిపోవ

పాట్నా, జనవరి [illegible]

నిన్న సాయంత్రం జరిగిన బీహారు కాంగ్రెసు సంఘసమావేశంలో నుండి కాంగ్రెసు పోలిస్టులు, కిసానుసభా సభ్యులు స్వామి జానంద సరస్వతిగారు కూడా లేచిపోయిరి. కాంగ్రెసు పోలిస్టు సభ్యుడొకడు స్థానిక సంఘపు లయెన్నికలను గురించి తెచ్చిన తీర్మానమొకటి అధ్యక్షునిచే త్రోసివేయబడుట చేత అసమ్మతి దెల్పుట కటుల జేయబడినది. (అ. ప్రె.)

కర్ణాటక రాష్ట్రీయకాంగ్రెస్‌సంఘము

హోస్మానీగారు అధ్యక్షుడుగా నెన్నుకొనబడుట

హుబ్లీ, జనవరి 29:—

కర్ణాటక రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడుగా ఎస్. కే. హోస్మానీగా నెన్నుకొనబడిరి. హార్డికరుగారును, శ్రీనివాస నుల్లయ్యగారును కార్యదర్శులుగా నెన్నుకొనబడిరి. (అ. ప్రె.)

సింధు-బొంబాయి రైల్వే నిర్మాణం

సింధు శాసనసభలో చర్చ

కరాచీ, జనవరి 26:—

ప్రశ్నోత్తరకాలమందు నేడు సింధురాష్ట్రశాసనసభలో సింధు-బొంబాయి రైల్వే లైను నిర్మాణమునుగూర్చి ప్రస్తావనవచ్చెను. పబ్లికు వర్కు శాఖామంత్రి యస. నిక్డాసుగారిట్లు చెప్పిరి

సింధు బొంబాయి రైల్వేలైను కావలెనని చాలమంది కోరుచున్నారు. వ్యాపారసంఘములవారు మాడకోరుచున్నారు. కాని, యీ రైల్వేలైను నిర్మాణవిషయము ప్రస్తుతం వదలివేయబడినది. వ్యాపారసంఘములవారు యీ విషయమై ఏకాభిప్రాయములను వెల్లడింపలేదు. ఈ రైల్వేలైనును నిర్మించినయెడల లభించెడి ఆదాయము చాల తక్కువయని రైల్వేబోర్డువారు చేసిన పరిశీలనవల్ల నిర్ణయించిరి. కాని, వారి సర్వేపరిశీలన సరిగా లేదనియు లెక్కవివరములను సంస్కరింపవలెననియు కోరుచు, కొన్నివర్తకసంఘములు వాంఛించుచున్నవి. (అ. ప్రె.)

సంగ్లీ రాష్ట్రీయ నిమ్నజాతుల విద్యాసంఘము

లక్నో, జనవరి 27:—

సంగ్లీ రాష్ట్రీయ నిమ్నజాతుల విద్యాసంఘము తిరిగి యేర్పడునని రూఢిగా తెలియగలచున్నది. ఇప్పుడు యీ సంఘము 23 [illegible] గాయపడిన సభ్యులతో నుండును. దీనికి అ. ప్రమాదాపాయం దున్నాడు.

[illegible]

కాంగ్రెస్‌లో చీలికయేర్పడలేదు

సామ్రాజ్యతత్వమును ప్రతిఘటించుటయం

దందరు నొక్కటే

రాష్ట్రపతి సుభాష్‌బోసుగారి ప్రకటనము

సుభాష్‌బోసుకు డా॥ పట్టాభి అభినందనములు

ఎన్నికఫలితము విషయమై డా॥ పట్టాభి ప్రకటన

కలకత్తా, జనవరి 30:—

అధ్యక్షునిఎన్నిక ఫలితమునిమయమై కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు సుభాష్ చంద్రబోసుగారు ప్రకటనగావించుచు కాంగ్రెసులో చీలిక యేర్పడలేదనియు, ఇదివరకు యెంతఐకమత్యముతో కాంగ్రెసువారుండినో యిప్పుడు నంతఐకమత్యభావముతోనే యున్నారని చెప్పెను. ఆయన ఈక్రిందివిధముగా ప్రకటించెను:—

"ఈ ఎన్నికయందు నాకుపోటుచేసిన ప్రతి యొక్కరికిని హృదయపూర్వకముగ వందనములర్పించుచున్నాను. ఐనను ఒక్కవిషయము చెప్పవలసియున్నది. ఈపోరాటమునకు ప్రస్తుతాధ్యక్షులైన గౌరవింపబడినవారు. నేను యిదివరకే నేను తెలిపియుంటిని. ఇచ్చట గాబోలు పోరాటము జరుగుచున్నది. ప్రజలమనములలో క్రోధభావము లేకుండెనని నన్నభినందించుచు దేశభాగములనుండియు శరపరంపరగా వచ్చిన సందేశములు వచ్చుచున్నవి. వానిలో నాకు వోట్లిచ్చిన ప్రతినిధులకును దెందవలెనని నేను కోరుచు తలచుచున్నాను.

విధాన కిది సమయము

ఇదియు సమయము కాదు. హృదయమందు జరుగదగినదానియందు సమయము. ఈ పోటీ నిష్పక్షభావముతోను, మంగీకరింపదగును. కొరకు చాల అదృష్టకలుగ కలిగిన ప్రతివాడు యిట్లే పవలెను.

ఓర్పడినదని భారతదేశపువారు తలచుచున్నారు సత్యము కాదు. తలచెను యేర్పడలేదు. ఐకమత్యమునంతే ఐకమత్యమునంతే ఐకమత్యమునకు సమయములలో నుండవలెను. ప్రతిఘటించు జయ తత్వము నిడివరకు కార్యమగ్యము కలిగింపదగి భావమును మనము ప్రే.)

శ్రద్ధానందపార్కులో బోసు ఉపన్యాసము

కలకత్తా, జనవరి 30:—

కాంగ్రెసు అధ్యక్షుడుగా నెన్నుకొనబడినందుకు అభినందించుటకు గాను శ్రద్ధానందపార్కులో జరిగిన మహాసభయందు ఉపన్యసించుచు బాబు సుభాష్‌చంద్రబోసుగారిట్లు చెప్పిరి:—

"నిన్న ఉదయమునుండియు ఈ మహానగరమున ప్రజలమనములయందు ఉద్రేకము ప్రబలియుండెను. నిన్నసాయంత్రము నుండియు ఈ ఉద్రేకము ఆనందముగా మారినది. నన్నభినందించుటకు మీరు అనేక సహస్రసంఖ్యాకులుగా సమావేశమైతిరి. కాని ఈ విజయ మెవ్వరితో నేను మిమ్ముల నడుపుచున్నాను. నాపక్షమున వోటుచేసిన ప్రతినిధులకు ఈవిజయము కలిగినది. ఈప్రతినిధుల వెనుకమున్న ప్రజల దీవిజయము. ఈ ప్రతినిధుల ఆశయములకును, సిద్ధాంతములకును కలిగిన దీవిజయము. మనకు వోట్లిచ్చినరాష్ట్రములవారికి ఈవిజయము కలిగినది. ఈపోరాటములో వ్యక్తిసంబంధ మేమియు లేదని మొదట నుండియు నేను చెప్పుచునే యుంటిని. ఇందువలననే పోటీ తీవ్రముగా నున్నను క్రోధముగాని ద్వేషముగాని లేకుండ ఎన్నిక జరిగిపోయినది.

ఈ ఎన్నికకు అభినందనీయుడను నిజముగా నేను కాకపోయినను యింత గొప్ప సత్కారమును నాకు గావించి మీ అనురాగమును, అభిమానమును నాపై వెదజల్లిన మీకు నేను హృదయపూర్వకముగా కృతజ్ఞుడనైయున్నాను. కష్టకాలమున మన హృదయములకు ఉత్సాహము కలిగించునట్టిట్టిప్రేమయే. కష్టములను అవలీలగా నెదుర్కొను ధైర్యసాహసము లూపందిన దట్టి ప్రేమయే. నాపై నాదేశము లింతటి ప్రేమాతిశయము గనుబరచినందులకు నేను ధన్యుడనని యెంచుచున్నాను. భగవంతుని అనుగ్రహమువలనను, మీ ఆశీర్వచనములవలనను, మీ ప్రేమాతిశయమునకును, విశ్వాసమునకును పాత్రుడనై యుండెదనుగాక యని కోరుచున్నాను.

ముందెదుర్కొనవలసిన సమస్యలు.

ఈ సందర్భమున నేను మీకు చేయవలసిన విజ్ఞాపన యొకటి కలదు. ప్రతినిధుల నిర్ణయమునకు మనము ఉప్పొంగరాదు. చాల వినమ్రభావముతోను, బాధ్యతా పూర్ణమానసములతోడను మనమీ నిర్ణయము నంగీకరింపవలెను. ఈపోరాటముయొక్క అర్థమేమో, మీరు బాగుగా నాలోచించి తదనుసారముగా వ్యవహరింపవలసినది. ముందు మన మెదుర్కొనవలసిన సమస్యలేవి? ఎట్లు మనము వానిని పరిష్కరించెదము? అని మనము ఆలోచింపవలెను. పూర్వతరమువారికంటె మీరు యెక్కువ అభివృద్ధికాములని మీరు తలచుచున్నారా? ఐనచో వారికంటె మీఆధిక్యతను మీరు ఋజువుచేసెదరా? వారుచేసిన సేవకంటె ప్రశస్తమగు సేవను మీరు చేయసంకల్పించిన తప్ప మీపెద్దలను మీరనవసరముగా ఖండించి, నిందించుకుడు. ఈ సంతోషసమయమున యెవ్వరికిగిష్టములుకలగజేయు మాటగాని, పనిగాని ఒక్కటిగాని మీరుచేయరాదు. మిత్రులారా! రాబోవు ఒకటి రెండు సంవత్సరములు భారతదేశచరిత్రలో చాల చారిత్రాత్మకముగా నుండునని నేను చాల పాటులు పడియుంటిని. ఈకాలములో మన మెట్లు ప్రవర్తింపవలెను? మీరు హృదయశోధనగావించి రేపు మనము చేయవలసినదానికి సిద్ధపడియున్నది. ప్రస్తుతసమయమున నన్నుపేమ్రమము ఆపేక్షించినది. నాపై బద్ధస్వతంత్రమును క్రుంగజేయు. ఇదివరకు కంటెనుండు మనము పనిచేయవలసియున్నది. కాలహరణంపక నేటినుండియు నుండు జరుగ సంసిద్ధులు మనుగుగాక!

కత్తా కార్పొరేషనువారి సత్కారము

కలకత్తా, జనవరి 30:

కలకత్తా కార్పొరేషనువారికి అభినందనములు సమర్పించి గౌరవార్థమై ఒకగంటసేపు సభను ... లను ఆపుచేయవలెనను ప్రతిపాదన సభ్యుడగు రాయ్ శ్యామ్ గారు ప్రతిపాదింపగా అంగీకరింపబడెను. పాదల్ ప్రతిపాదనమును సమర్థించి సభ్యులు వోటింగులో సభ్యులందరు ప్రతిపాదన ... ఘనముగా ... డు బ ...

బోసుజీ, సురేంద్రనాథ బెనర్జీ, రవిహారి ఘోషు వంటి కాంగ్రెస్ అతిరథులతో సమానుడని స్పష్టమయ్యెనని మేయరు ఏ. కె. ఎమ్. జకేరియా గారు చెప్పిరి. బోసుగారు వంగపుత్రరత్నములలో మేటి. ఇదివరలో ఆయన అత్యుత్తమసేవ చేసియుండెను. ముందుగూడ నట్టిసేవ చేయ కంకణము గట్టుకొనియుండెను. కలకత్తా నగర సభ్యులు మేయరు బోసుగారికి హృదయపూర్వకమగు అభినందనము లందజేసిరి.

బోసుగారి ప్రత్యుత్తరము

ఎన్నికలో వ్యక్తిగతపోరాటము లేదనియు, ఈ కారణమువలన పోటీ తీవ్రముగా నున్నను క్రోధము, ద్వేష మేమియు లేకుండెననియు ప్రశ్నోత్తర మొసంగుచు బోసుగారు చెప్పిరి ఆ పక్షమునకు వోటు లిచ్చినవారు, ఈపక్షమున వోటు లిచ్చినవారుగూడ దేశసేవ చేయు నుద్దేశ్యముతోనే వోట్లిచ్చిరి. ఇకముందుగూడ తమ కత్యంత ప్రియమైన ఆశయములకు పనిచేయవలెననిగూడ తా మెరుంగుదురు. తన విజయము కొన్ని సిద్ధాంతములకు కలిగినవిజయమై యున్నది. తాను అధ్యక్షుడుగా నెన్నుకొనబడుటవలన తన వినమ్రభావము, బాధ్యత హెచ్చినది. ఇతరులుగూడ నిట్టిభావములే కలిగియుండవలెను. ఈ పోరాటముయొక్క అర్థమును మనము అర్థము చేసుకొనుచో నాకై వోటుచేసినవారు యెంతటి బాధ్యత కలిగియున్నారో తెలియగలదు. ఈ కారణము చేత మీరు ఎన్నికఫలితమును వినమ్రభావముతోను, బాధ్యతతోను అంగీకరింపవలెనని కోరుచున్నానని బోసుగారనిరి. (అ. ప్రె.)

బోసుకు 1575; పట్టాభికి 1376 వోట్లు

బొంబాయి, జనవరి 30:—

నిన్న సరిహద్దురాష్ట్రముల సంఖ్యలు తెలియలేదు. నేడవి ప్రకటింపబడినవి. డా॥ పట్టాభికి 22 వోట్లును, బోసుగారికి 13 వోట్లును లభించినవి. 6 వోట్లు రద్దయినవి. నేడు సరిహద్దు రాష్ట్రసంఖ్యలు తెలియవచ్చుటవలన బోసు, పట్టాభిగారలకు వచ్చిన వోట్లు అధికారరీత్యా తెలుపబడుచున్నవి. బాబు సుభాష్ బోసుగారికి 1575 వోట్లు, డా॥ పట్టాభికి 1376 వోట్లు వచ్చినవి. (అ. ప్రె.)

ప్రకటన ఒకటి రెండురోజులలో వెలువడును

అలహాబాదు, జనవరి 30:—

లక్నోనుండి ఆచార్య కృపాలానీగారు నేడు సాయంత్రము యిచ్చటికి వచ్చిరి. కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికవిషయమై వారియభిప్రాయమడుగగా అభిప్రాయము తెలుప నిరాకరించెను. అభిప్రాయమునకై బార్డోలీలో విచారణ చేయవలెను గాని అలహాబాదులో కాదని ఆయన చెప్పెను.

అన్నిరాష్ట్రములనుండియు అధ్యక్షునిఎన్నిక ఫలితములు కాంగ్రెసు కార్యాలయమునకు నేరలేదనియు, ఒకటి రెండురోజులవరకు అధికారరీత్యా ప్రకటన చేయబడదనియు ఆయన చెప్పెను. (అ. ప్రె.)

బోసుకు పాట్నా జనుల అభినందనములు

పాట్నా, జనవరి 30:—

బోసుగారి సభినందించుటకు కాంగ్రెస్ సోషలిస్టుపార్టీసభ్యులు పురవీధులనుండ నూరేగింపు చేసిరి. ఈ ఊరేగింపు సభగా మారెను. సభకు రెవ రెండు రాహుల్ సంకీర్త్యాయన్ గారు (గొప్ప సంస్కృత పండితుడు) అధ్యక్షుడుగా నుండెను. స్వామి సహజానంద సరస్వతీగారు అధ్యక్షత వహించిరి. (అ. ప్రె.)

* * *

బోసు విజయమునకు అర్థము

బ్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, జనవరి 30:—

సుభాష్‌బోసుగారి విజయము నూతనాశయపూరితులగు యువకులవలన కలిగినది. ఎన్నికలో ఫెడరేషను ప్రాముఖ్యము వహించెను. కాని దేశమునకు గాంధీతత్వము యిష్టమగు లేక భారతదేశము నంతటిని ఆవరించిన నూతన ఆశయములు సమ్మతమా యను విషయము ఎన్నికవలన తేలినది. ప్రపంచములోని నూతన అభిప్రాయములననుసరించి భారతదేశము అభివృద్ధి నొందవలెనని ఈ ఎన్నిక స్పష్టము చేసినది. ఇందువలన గాంధి మహాత్ముని కి నేను అగౌరవకరమగున దేమియు చెప్పలేను. ఆయన భారతీయు లందరిలోని మిన్నయైనవాడే. ఆయన దేశమునకు చాల అభివృద్ధి చేసెను. ఆ యభివృద్ధియందు వేరొకదశ ప్రారంభమైనట్లు ఈ ఎన్నిక స్పష్టము చేయుచున్నది.

అధ్యక్షుడు యేర్పడును వర్కింగ్ కమిటీయెట్లుండునో యిప్పుడు చెప్ప వీలులేకపోయినను యువకులు నూతనోత్సాహము, భావములు కలవారు దానిలో హెచ్చుగానుందురని మాత్రము చెప్పవచ్చునని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

వర్కింగ్ కమిటీ సభ్యుల రాజీనామా?

వార్త అసత్యము

బార్డోలీ, జనవరి 30:—

కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికకూలకముగా సర్దార్ పటేలు, బాబు రాజేంద్రప్రసాదు, జయరామదాసు దౌలతరామ్, ఆచార్యకృపాలానీ, శంకరరావుదేవు, సేఠ్ బజాజ్, భూలాభాయి వర్కింగ్ కమిటీలోనుండి రాజీనామా నిచ్చిరను వార్త ఎంతమాత్రమును సత్యము కాదని యిచ్చట కనుగొనగా తెలియుచున్నది. (అ. ప్రె.)

జే శాయి, అజదు రాజీనామాలు అబద్ధము

బొంబాయి, జనవరి 30:—

భూలాభాయిదేశాయి, మౌలానా అజదుగారలు రాజీనామా నిచ్చిరను వార్త విషయమై బొంబాయిలోను కలకత్తాలోను విచారణచేయగా వార్త అబద్ధమని తెలియవచ్చినది. (అ. ప్రె.)

బోసుకు నాగపూరుప్రజల అభినందనములు

నాగపూరు, జనవరి 30:—

త్రిపురి కాంగ్రెస్ అధ్యక్షుడుగా నెన్నుకొనబడిన సుభాష్‌బోసుగారి నభినందించుటకుగాను బ్రేడ్ యూనియన్ కాంగ్రెసు, కిసాన్ సభ, విద్యార్థుల మహాసభల యాజమాన్యమున కాంగ్రెస్ సోషలిస్టను వి. యస్. దాపూడేకారుగారి అధ్యక్షతను సభ జరిగెను. బోసుగారిని అభినందించుచు, బోసుగారికి సహాయము చేసుమని వాగ్దానముచేయుచు చాలమంది ఉపన్యసించిరి. (అ. ప్రె.

* * *

బ్రిటిష్ ప్రభుత్వమునకు హెచ్చరిక

ఎన్నికవిషయమై ఢిల్లీలో అభిప్రాయము

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 30:—

కాంగ్రెస్ ఎన్నిక ఫలితమువిషయమై యభిప్రాయము వెలిబుచ్చుటకు అధికారు లిష్టపడుటలేదు. కాని సుభాష్‌చంద్రబోసుగారి కొసంగబడిన ప్రతివోటు ఫెడరేషనుయెడల కాంగ్రెస్ వైఖరిని మరింత ప్రతికూలమైనదిగా చేయునదిగా నున్నదని గ్రహింపబడినట్లు స్పష్టమగుచున్నది. కాంగ్రెసు చరిత్రలో నిదివర కెప్పుడును కనివిని యెరుగని రీతిని వర్కింగు కమిటీవారి మాట బహిరంగముగ తిరస్కరింపబడిన ఈ ప్రధానతమమగు యెన్నికవిషయమై స్టేట్ కౌన్సిలు సభోపగృహముల యందు నేడు చర్చలు మెండుగా జరుగుచుండెను. స్టేటుకౌన్సిలువందలి మితవాదప్రముఖులు కాంగ్రెసులో చీలికకలుగ ననుచున్నారు. కాని ఇరుపక్షములవారికిని యిటీవల విభేదములు ప్రబలినట్లు స్పష్టమైనను ఆ విభేదమును హెచ్చించువేమియు యిప్పుడు జరుగలేదని అధికసంఖ్యాకులచే తలంపబడుచున్నది. ఫెడరేషనును ప్రతిఘటించుటయే యిరుపక్షములవారి యుద్దేశ్యమగుట చేత ఫెడరేషనును బ్రిటిషు ప్రభుత్వమువారు బలపంతముగా ప్రవేశపెట్టరాదని యిది హెచ్చరికయని అధికసంఖ్యాలచే తలంపబడు చున్నది. వర్కింగు కమిటీ సభ్యులు ప్రతినిధులకు ఉత్తరువులు పంపుట చేత బోసుగారి కిన్ని వోట్లు వచ్చెననితలచు ప్రముఖులు న్యూఢిల్లీలో కలరు. అధ్యక్షుని ఎన్నికవలన కాంగ్రెసులో యేర్పడు అభిప్రాయము, త్రిపురిలో గాని, అంతకుముందు గాని కుడిపక్షమువారు అవలంబించు వైఖరిని ప్రభుత్వమువారు జాగ్రత్తగా కనిపెట్టియుందురు.

* * *

కార్మిక కర్షక ప్రజల ఆనందము

ఆచార్య రంగాగారి ప్రకటన

నిడుబ్రోలు, జనవరి 30:—

అఖిలభారత రయితుమహాసభా కార్యదర్శి ప్రొఫెసరు ఎన్. జి. రంగా ఎం. ఎల్. ఏ. (భారతశాసనసభ) గారు అధ్యక్ష యెన్నికవిషయమయి ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు: మొదట స్వతంత్రరాష్ట్రపతిగా బాబుసుభాష్ బోసుగారెన్నుకొనబడినందులకు భారతదేశము నందలి కార్మికులు అపరిమితానందభరితు లగుచున్నారు. ఈ దశాబ్దములలో నీమారు ప్రథమతః ప్రజాభావపూరితులగు మన జనసామాన్యము స్వతంత్రముగా వోటుచేసి ఆంగ్లసామ్రాజ్యతత్వమును తొలగద్రోయ నిశ్చయించిరి. రయితు, కార్మికసంఘాలవారు వారి రాజ్య మేర్పరుచుకొనుటకు రయితులకును, కార్మికులకును, కర్షకులకును తాభిమానపాత్రు డయ్యెను.

ఫెడరేషనును తీవ్రముగా, నిక్కచ్చిగా ప్రతిఘటించుట ప్రజల అభిప్రాయమని ఈ ఎన్నికవలన స్పష్టమయ్యెను. ఈ నిర్ణయమును బోసుగారు చేయించినందులకు ప్రతి జాతీయవాది, ప్రతి కాంగ్రెసువాది ఆయనకు కృతజ్ఞుడైయుండవలెను.

ఆయన సామాన్యమున 1939 సం॥ అంతమొందులోపల దేశమంతట సత్యాగ్రహము ప్రారంభము చేయబడునని నమ్ముచున్నాను. రాష్ట్రీయమంత్రివర్గములు అమలులోనుండగానే యిట్టి దవసరము. బోసుగారు సమర్థతతో దేశీయులను నడిపించునని కార్మికులు, కర్షకులు ఆశించుచున్నారు. (అ. ప్రె.)

నిజాం 1-1-39 నుండి పాలనాంతం సాయంత్రము 5 కలకు వేళంగి పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారను శ్రీ పెద్దల చినకిరన్న చౌదరిగారి యధ్యక్షతను వేళంగి స్టేషన్ హమ్మటరుగారను శ్రీ కొప్పుల రంగారావు. నాయుడుగారికి పీడ్కోలుసందర్భమున

ఆంధ్రన్యాయవాదికి హైకోర్టుజడ్జిపదవి

గౌ॥ న్యా॥ బడుగు సోమయ్యగారు మద్రాసు హైకోర్టుజడ్జిగా నియమింపబడిరి

ఢిల్లీ, జనవరి 30:—

హైకోర్టున్యాయమూర్తులుగానుండి విరమించిన సీ॥ మాధవన్నాయరుగారిస్థానే శ్రీ బడుగు సోమయ్యగారు హైకోర్టు న్యాయమూర్తిగా జాస్టిస్వార్వభౌముని చే నియమింపబడిరని నేడు ప్రభుత్వప్రకటన చేయబడెను. (అ. ప్రె.)

గౌ॥ న్యా॥ సోమయ్యగారి పూర్వచరిత్ర

నేడు మద్రాసు హైకోర్టుజడ్జిగా నియమింపబడిన సోమయ్యగారు మద్రాసులో చిరకాలము నుండియు హైకోర్టున్యాయవాదిగా పేర్కొనబడిన సుప్రసిద్ధాగ్రగణ్యులు. ఆంధ్రులు చుచ్చుదశకు రావలెననియు, ఉన్నతపదవుల నాక్రమింపవలెననియు స్థిర సంకల్ప కుతూహలముతో కృషిచేయుచున్న యీనివాసులలో అఖిలాంధ్రలోకగౌరవార్హులైన శ్రీ బి. సోమయ్యగారు యీ గౌరవపదవి నధిష్ఠించుట ఆంధ్రాభ్యుదయ శుభసూచకముగా నున్నది. ముమ్మందును ఆంధ్రులకొక్క లీతిగా ఫలించుచుండునను విశ్వాసావకాశమేర్పడుచున్నది. శ్రీ సోమయ్యగారికీ ఉద్యోగము లభించినదని తెలియగనే ఆంధ్రప్రముఖులైన మహర్షి శ్రీపులుసు సాంబమూర్తిగారు అభినందించిరి. అంతియకాదు. అనంతరామన్ గారు మున్నగు ఆంధ్రేతరులును సోమయ్యగారిని స్వయముగా సందర్శించి ఆనందభరితులై అభినందించిరి. సోమయ్యగారు ఆంధ్రాభిమానియనుటయే గాక, సజ్జనవరేణ్యులు.

శ్రీ సోమయ్యగారి జన్మస్థానము చిత్తూరు జిల్లాలోని కుప్పం - అది రాయలసీమ యని నిర్ధారించినప్రాంతము. అదియే నేడు సోమయ్యగారి జన్మభూమి యని నిర్ణయించినది. 7-8-1896 వేదీని అనగా, 52 సంవత్సరములక్రిందట యీ న్యాయమూర్తి పెద్దల చాటు బిడ్డయై పెరిగి పెంపొందుచు యుక్తాయుక్త విచక్షణా శిక్షణమును పొందుచు చిత్తూరు మండలమున తన శైశవమును బాల్యమును గడపుచుండెను. బడిలో చదువుచుండిన దినములలోను, హైస్కూలు తరగతులలో విద్యార్థిగా నున్న దినములలోను తోటి బాలురందరికంటెను మిన్నయై చుక్కలలోని చంద్రునివలె సోమయ్యగారు అన్ని పరీక్షలలోను అగ్రస్థానమును ఆక్రమించుచుండిరి. చిన్ననాటినుండియు ఉన్నతస్థానమును గడించుచు గురువుల మన్ననల బడయుచు మద్రాసులో కళాశాలలందు చదివి పట్టపరీక్షయందును ప్రథముడై ఉత్తీర్ణుడయ్యెను. న్యాయవాద వృత్తియందు స్వతంత్రుడై జీవింప సంకల్పించి న్యాయశాస్త్ర కళాశాలలో చేరి చదివెను. ఏపరీక్షకు వెళ్లినను స్నాతక బృందములో అగ్రతాంబూలము సోమయ్యగారిదే. యఫ్. యల్. పరీక్షయందు మదరాసు రాజధానికంతకును ప్రథముడై బిరుదు గట్టిన పుస్తాదుగా గెల్పొందెను. 191 సం॥ లో బి. యల్. పరీక్షయందును అసమాన ప్రజ్ఞానిధులై రాష్ట్రమున కంతకును అగ్రగణ్యులై మొదటి తరగతిలో మిన్నయై వచ్చెనెక్కెను. విద్యాశిక్షణము అఖండ విజయపరంపరగా సాగినది. కళలకెలవసువాడు సోముడన్నట్లుగా, కళాశాలలందు సోమయ్యగారి ప్రజ్ఞ దశదిశ మ్రోగినది.

అప్పట్లో మద్రాసునగరమందు విఖ్యాతాంధ్ర న్యాయవాదులుగా నుండిన కీ॥ శే॥ పేరి నారాయణమూర్తిగారివద్ద సోమయ్యగారు న్యాయవాదవృత్తియందు అనుభవశిక్షణమును పొందుటకై చేరిరి. శ్రీ. పేరి నారాయణమూర్తిగారి సత్సాంగత్యసౌరభము శ్రీ సోమయ్యగారియందు గల సౌజన్యమును ఔదార్యమును వృద్ధిచేసినవి. 1912 సం॥లో వీరు హైకోర్టు న్యాయవాదిగా చేర్చుకొనబడిరి.

నాటినుండియును 26 సంవత్సరములు అవిచ్ఛిన్నముగా, స్వతంత్రజీవులై స్వయంప్రతిభచే న్యాయవాదవృత్తియందు ఆంధ్రులలో సాటిలేని మేటియని పేరు ప్రఖ్యాతి గడించిరి. గట్టిపట్టుతో వాదించు న్యాయవాది. ధర్మసూక్ష్మములను సునిశితముగా చూపగల మేధానిధి. హైకోర్టునందు ఒరిజినల్ (ప్రథమ విచారణ) వ్యాజ్యములందైనేమి, అప్పీలు (పునర్విచారణ) వ్యాజ్యములందైనేమి కొట్టివేయబడివలెతీరూలాగ్రముగా అన్ని విషయములను సులభముగా అవగాహనచేసికొనగల ఆరితేరినదిట్టి- తాను ఏ వ్యాజ్యములో ఏకక్షిదారు పక్షమున ఏన్యాయమూర్తి ఎదుట వాదించినను ధర్మాధర్మములను కరతలామలకముగా తేటతెల్లమొనర్చి న్యాయమార్గమును న్యాయమూర్తులకెరుకపరచు ప్రజ్ఞాశాలి. సివిల్ కేసులందు ఎంతటి క్లిష్టధర్మ సందేహములైనను భేదింపగల సూక్ష్మగ్రాహి సివిల్ వ్యాజ్యములందేగాక క్రిమినలు కేసులందును నమానవైశిష్ట్యమును చూపగల ఉభయ సామర్థ్యప్రవీణుడు. సోమయ్యగారి బుద్ధి ఎంతసునిశితమైనదో, హృదయమంత సౌకుమార్యముగలది. నిగర్వి, అందరిని ఆకర్షింపగల జనవశీకరణశక్తి ఆయన యొక్క విశిష్టలక్షణము. సోమయ్యగారు ఇంగ్లీషు చదువు చదివినతన్మాత్రమున మాతృభాషయగు ఆంధ్రమునందును ఆర్యభాషయగు సంస్కృతమునందును అభిరుచిని గాని అభిమానమును గాని విడనాడి వర్తింపలేదు. సంస్కృతమునందు గొప్ప విద్వాంసులు. ఇట్టి ఆంధ్రప్రముఖుడు నేడు మద్రాసు హైకోర్టున్యాయమూర్తిపదవి నధిష్ఠించుట ఆంధ్రులకెల్లను కంతకును ఆనందదాయకమైన శుభప్రదమైన వార్తయగుట యతిశయోక్తి కానేరదు. వారిచిరాయుర్యారోగ్యములకై ఆంధ్రలోకము భగవంతుని ప్రార్థించి ఈ నూతన గౌరవప్రాప్తికై వారి నభినందించు చున్నదనుట సహజాభిమానచిహ్నమై యున్నది.

ఆహ్వాన పత్రిక

చాలభారతీ ఘనుకభాండాగార తృతీయ వార్షికోత్సవము ధనకోటి నూతనపౌర ప్రారంభోత్సవములను 1939 సం॥ ఫిబ్రవరి 2 నేదీ కరువారం శ్రీకృష్ణాష్టమిబోర్డు అధ్యక్షులను శ్రీనల్లపల్లి జనార్దనరావు గారి అధ్యక్షతను జరుపబడును. కావున తాము బంధుమిత్ర సహితులుగా విచ్చేసి మహాకార్యక్రమమును జయప్రదముగా జరిపి మా బాలభారతిని ఆశీర్వదింపవలెనని ప్రార్థిస్తున్నాము.

సుంకర బసవయ్య,
అధ్యక్షుడు.
శ్రీబాలభారతీఘనుకభాండాగారము.

భూకంపము

ఫైజాబాదు, జనవరి 30:—

ఫైజాబాదుకు దూరమున 5700 మైళ్లదూరమున నేడుదయమున 8 గం. ... భూకంపము వేళకు చాలా తీక్షణమైన భూకంపము సంభవించినట్లు యిచ్చట పత్రికాగ్రహణ ... తెలియవచ్చెను.

గయలో మతకలహములు

వారమురోజులు కర్ఫ్యూ ఉత్తరువు

పాట్నా, జనవరి 29:—

గయలో యిటీవల జరిగిన మతకలహములను గూర్చిన ప్రభుత్వ ప్రకటనలో 29 వ నేదీన ఎట్టి కొట్లాటలు జరుగరాదనియు, దుకాణములు అన్నియు తెరువబడెననియు జెలిపిరి. మూడు చోట్ల గ్రామములందు మాత్రము రాళ్లు పడెను, పోలీసువారు కాపలా కాయుచున్నారు. రాజీ సంఘములు బాగుగానే పనిచేయుచున్నవి.

కర్ఫ్యూ ఉత్తరువు వారంరోజుల వరకు అమలునందుండును. అంతయు శాంతముగ నున్నది.

నిన్నరాత్రి అరెస్టు చేయబడిన వారు నేడు విడుదల చేయబడిరి. అనుమానం గలవారు యింకను అరెస్టు చేయబడు చున్నారు. గాయపడిన వారిలో ఒకడు ప్రమాదావస్థయం దున్నాడు.

ఆంధ్రపత్రిక

1939-వ సం॥ జనవరి నెల 31-వ తేది

మంగళవారము

టీకాల నిర్బంధము

టీకాలు నిర్బంధముగా వేయించుకొనుట కిష్టములేనివారి కొక మార్గమును జూపుచు పబ్లికు హెల్తుబిల్లులో నేర్పాటుచేసిరి. దానిప్రకారము స్ఫోటక వ్యాధి ఉమ్మరంగా ఉన్నప్రాంతాలలో నిర్బంధంగా టీకాలు వేసేటప్పుడు యెవరైనా ప్రత్యేకకారణములచేత వేయించుకొనుట కిష్టములేకపోయిన యెడల మేజస్ట్రేటువద్దకుపోయి ఆ విషయములను దెల్పి నిషేధమును బొందవచ్చును. ఆ నిషేధమునుబొంది కుటుంబముతోగూడా లేచిపోయి వేరే ఉండ[illegible]నన్న యేర్పాటును, నిషేధం పొందుటకు మేజస్ట్రేటు కిచ్చిన విచక్షణాధికారమును మద్రాసు కౌన్సిలులో శ్రీ వి. వి. జోగయ్యగారిచే ఆక్షేపింపబడినవి. అంతేకాక స్ఫోటకం వ్యాప్తిగానున్నట్టి ప్రదేశములకే యిది వర్తించుటయు నాక్షేపింపబడినది. సర్వత్ర వర్తింప చేయవలెనని వారు కోరుచున్నారు. అట్టికోరిక యుక్తము కాదని ప్రధాన మంత్రి ఆక్షేపణ. అయితే యిపుడు చేసిన మార్పుతో యేమియును ప్రయోజనములేదు.

టీకాలను అంటువ్యాధిప్రబలముగా నున్నదనియే కాక, యెప్పుడును చంటిపిల్లలదగ్గరనుంచి నిర్బంధముగ వేయుచున్నారు. చిన్నతనములో మొదటిసారి వేయించుటకే చాలమందికి ఆక్షేపణయుండును. ఇట్టి ఆక్షేపణ యున్నవారు ప్రత్యేక కారణములచేతటీకాలు వేయించుకొనక పోయినయెడల దానిపై స్ఫోటకము వచ్చేయెడల వెంటనే వారిని ప్రత్యేకస్థలములకు బోవలెనన్న తప్పేమియునులేదు. వారి మూలముగ నది వ్యాప్తికాకుండ చేయవచ్చును. టీకాలు వేయించుకొన్నవారిమధ్య వేయించుకోని వారు అంటువ్యాధి ప్రబలముగానున్న తావులలో నుండరాదని చెప్పవాదమే యిందును సరిపోవును. ఈ సూత్రమును ఆ చోట్లకు వర్తింపజేసినను, సర్వత్రవర్తింపజేసినను ఆక్షేపణలున్నవారు కొద్దిమందియే యుందురు. ఆ సంఖ్య యెక్కువగున నియు, వీరందరును మరియొకటోట చేరిన యెడల నక్కడ యీరోగము యేర్పడవచ్చుననియు భయపడనక్కరలేదు. టీకాల నిర్బంధమున కాక్షేపణయున్న వారందరకును దేశకాలభేదములేకుండ యీ సౌకర్యము చేసినపుడే నిజముగా నిట్టి నిబంధన యుపయోగముగ నుండగలదు. అంటువ్యాధులు ప్రబలముగనున్నపుడు జనము అపితమవెంటపడునేమో యని భయపడి టీకాల ఆక్షేపణలేకుండ మరి యితర ప్రాంతములకు బోవువారు కలరు. టీకాలు వేయించుకోలేదనే కారణము చేత కుటుంబము నంతను లేచిపొమ్మనకుండ వేయించుకోనివారిని పొమ్మన్న జాలుననియు నమ్మెదము. గాంధిమహాత్ముడు అంతరాత్మ ప్రేరేపిత ఆక్షేపణలలో ధీరుడైన కారణముచేతనే అట్టి ఆక్షేపణ అంతటను ఒకటేయనియు తెలుసుకొనగలరు. వారే పునరాలోచనమీద దేశ కాలభేదము లేకుండ యీ నిషేధమును వర్తింపజేయవలెనని చెప్పెదరనియు, చట్టమునందు తదనుకూలముగ మార్పుజరుగుననియు నమ్ముచున్నాము. ఈవిషయమై ప్రజాభిప్రాయము [illegible] వలెను.

నాజీ ఆనందము

నిన్న హెర్ హిట్లరు రీచిలో నుపన్యసించుచు యూరోపుమోక్షము ఫాసిస్టు, నాజీతత్వములమీదనే ఆధారపడియున్నదని యుద్ఘోషించిరి. తనదేశమున తాను సంకల్పించిన విధముగా గత ఆరుసంవత్సరములనుండియు జరుగుచుండుటయు, 1938 లో జరిగిన విజయములును ఆయన కపరిమితానందమును కలుగజేయుటయగాక యేవిధముగా జర్మనీ పునరుద్ధరణము నుద్దేశించెనో అట్లే జరుగుచున్నట్లును ఆ యుపన్యాసమున వ్యక్తముచేసిరి. జర్మనీ సైనికబల మాయన కత్యంతోత్సాహమును గలుగజేయుచున్నది. ఇందసాధారణమేమియునులేదు. ప్రపంచము యుద్ధముతో విసిగియున్నది. మరొక యుద్ధమనిన భయపడుచున్నది. ప్రధాన దేశములును, వెనుకటి యుద్ధములో జర్మనీ ఇటలీలకు నిజముగా అన్యాయము జరిగినదేమో వర్సెలీసు సంధి దాని నెక్కువచేసెనేమోయని సందేహించుచు ప్రతిదానికిని నియంతల ఇష్టప్రకారమే నడుచుకొనుచున్నవి. అందుచేత నియంతలు శాంతవచనములు పలుకుచును న్యాయముధర్మము జరుగవ[illegible] చెప్పుచు తమ ఆశయములను శాంతముగ యుద్ధముతో సవసరము లేకుండ సరవేర్చుకొనుచున్నారు. అట్టి భావము యీ యుపన్యాసమునందును గానబడును. యుద్ధము నెవ్వరును కోరకపోయిననుసమయమువచ్చినపుడు దెబ్బ తీయుటకు వలయునంత జర్మనీ సైన్యము సిద్ధముగనున్నదను ఆ యన [illegible]ము గమనింపదగి యున్నది. నేడు ప్రతి దేశమును ఆత్మరక్షణము పేరుతో ఆయుధ, సైనిక బలమును యెక్కువ చేసుకొనుచున్నవి. దీనితో నొకరిని జూచి యింకొకరు భయపడి శాంతముగ సమస్యలన్నింటిని పరిష్కరించుకొనెదరో లేక సమయమును జూచి విభేదము లెక్కువకాగానే యుద్ధమునకు దిగెదరో ముందుగాని తెలియదు. ప్రస్తుతము మాత్రము అంతయు శాంతముగనే యున్నట్లు గాన్పించుచున్నది. ఇటుల నెంతకాలము గడుచునో చూడవలసియున్నది.

తెలుగురాని ఉపాధ్యాయులు, ఉద్యోగులు

నిన్న కౌన్సిలులో శ్రీ దేవత శ్రీరామమూర్తిగారి ప్రశ్నలకు విద్యాశాఖామాత్యులిచ్చిన సమాధానములేమాత్రమును తృప్తికరముగ లేవు. విద్యాశాఖయందు ఆంధ్ర దేశమున ఇనస్పెక్టర్లను ఉపాధ్యాయులను ప్రభుత్వోద్యోగములందు ఆంధ్రులనే నియమింపవలెనని కోరుటలో ఆంధ్ర తమిళభేదముచేత కోరుటలేదు. తెలుగువారుండిన తెలుగులో బోధనము చేయుటకుప్రోత్సాహకరముగ నుండుననియు, తెలుగుబళ్లలో నుపాధ్యాయు లెటుల పనిచేయుచున్నదియు తెలుసుకొనుటకు తెలుగువారికే సాధ్యమగుననియు యెంచియే యిటుల కోరుచున్నటు లస్పష్టముచేయగోరెదము. తదనుకూలముగనే రాజమహేంద్రవరం సభలో తీర్మానింపబడినది. ఆ తీర్మానముపై యెట్టిచర్యయుదీసుకొనుట లేదని విద్యాశాఖమంత్రి చెప్పినందుకు చాల విచారమగుచున్నది. ప్రమోషనులు వగైరాలు భాషనుబట్టి చేయవలెనని యెవ్వరును కోరరు. సర్విసునుబట్టియే జరుగుచుండునని అందరకును దెలిసినదే. కాని నిజముగా పాఠశాలలందు తెలుగు ప్రాధాన్యమును వహించవలెనన్న తెలుగువచ్చినవారినే ఉద్యోగులుగను, ఉపాధ్యాయులుగను నియమించవలెను. అందుకుదగిన యేర్పాటుచేయవలెను గాని భాషనుబట్టి ప్రమోషనులు చేయరనే కారణము చెప్పినజాలదు. డెప్టీ యిన[illegible] తెలుగువారే [illegible] నివల్ల [illegible]పోషాఖండమున [illegible]ము హేతువిక [illegible]

ఆంధ్ర హైకోర్టు జడ్జి

మద్రాసు హైకోర్టులో నిప్పటికి 26 సంవత్సరముల నుండియు న్యాయవాదిగ పేరుగాంచిన శ్రీయుత బడుగూరు సోమయ్యగారు హైకోర్టుజడ్జిగా నియమింపబడినందులకు వారి నభినందించుచున్నాము. ఆంధ్రులు యీ ఉద్యోగమునకు నియమింపబడినందులకు సంతసించుటయేకాక సర్వవిధములను తగియున్నవారి నీపదవికి నియమించినందులకునుసంతసమగుచున్నది. వీరు హైకోర్టులో సివిలు క్రిమినలు కేసులలో ఒరిజనలు అప్పెలెటు పక్షముల పనిజేసి ప్రఖ్యాతిగాంచిరి. న్యాయవాది వృత్తియందు చిత్తశుద్ధితో కష్టపడి పనిచేయువారు విజయులగుదురని గాంధిమహాత్ముడు చెప్పెను. ఆ గుణములు వీరియందు గలవు. న్యాయవాదిగ నొకపక్షమునవాదించుచున్నను యెదిరిపక్షమున కేమాత్రమును అన్యాయము జరుగకుండ కేసు వివరములను న్యాయముగ-ధర్మముగ పరిశీలించి న్యాయాధిపతి సరియైన నిర్ణయమునకు వచ్చునటుల దోడ్పడు పెద్ద సుగుణము వీరియందు కలదని చెప్పెదరు. ఆ సుగుణమే వీరికీపదవి చేకూరునటుల జేసినదనుటకు సందియములేదు.

మద్రాసు హైకోర్టు జడ్జిచేసి ఉపకారవేతనము బొందిన సర్ ముత్తా వెంకటసుబ్బారావుగారు అఖండ న్యాయవేత్తలని పేరుగాంచిరి. ఇపుడు జడ్జిగానున్న గౌ॥ న్యా. వెంకటరమణ రావుగారును అట్టిపేరునే కలిగియున్నారు. నేడు నియమింపబడిన శ్రీ బి. సోమయ్యగారును ఆ యున్నతసాంప్రదాయములనే నిలుపబెట్టి ఆంధ్రలోకమునకు పేరుదెచ్చెదరనుటకు సందియము లేదు. ఆంధ్రులందర పక్షమునను వారినభినందించుచు భగవంతుడు వారి కాయురారోగ్యైశ్వర్యముల ప్రసాదించుగాకయని ప్రార్థించుచున్నాము.

అధ్యక్షునిమెన్నిక అనంతరము

త్రిపురికాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక ఫలితము తెలియగనే యెవరి ధోరణిని వారు విమర్శలను జేసిరి. కొందరు ఎడమపక్షమునకు విజయము చేకూరెననిరి. కాంగ్రెసులో విభేదము లేర్పడునని మరి కొందరనిరి. అప్పుడే కాంగ్రెసునాయకులు వార్ధావర్గమనేవారు వర్కింగు కమిటీసభ్యతకు రాజీనామా నిచ్చిరనువదంతియు బయలుదేరెను. అందు సత్యములేదనే వార్తయు వచ్చినది. మెన్నిసులో ఓడినవారు గెల్చినవారు ఆటకాగానే వలమీదుగానే కరస్పర్శలు చేసుకున్నట్లును డా॥ పట్టాభిగారును, శ్రీ సుభాసుబోసుగారును తంతులను జరుపుకొనిరి.

శ్రీ సుభాసుబోసుగారు కాంగ్రెసు ఐకమత్యమునుగూర్చి యొక ప్రకటన జేసిరి. వ్యక్తిగతసమస్యయిందేమియును లేదనుచున్నారు. ఉన్నదని యెవ్వరును తలంచలేదు. సిద్ధాంతము కోసము పోట్లాడినదియు లేనిదియు తేలవలెను. డాక్టరు పట్టాభిని అధ్యక్షుడుగా నెన్నుకొన్నయెడల దేశమును బ్రిటిషువారి చేతులలో పెట్టెదరేమో అను భయమే వారిని బాధించెనా? లేకున్న పోటీకవసరమేలేదు. ఈఐకమత్యమునెన్నికలకు ముందే బోసుగారును వారి పక్షమునున్నామని చెప్పువారును జూపియుండవచ్చును. అంతయునైనపిదప ఐకమత్యము కావలెనని కోరుటలో అర్థములేదు. కాంగ్రెసునందు భేదములు కావలెనని యెవ్వరును కోరరు. అధ్యక్షుడుగనుండి తాను నమ్మిన సిద్ధాంతముల నెంతవరకే విధముగ నాచరణలో బెట్టగల్గుదురని మాత్రము దేశమంతయును యెదురుచూచుచుండును. అందుకు వర్కింగుకమిటీ నిర్మాణమును కాంగ్రెసుతీర్మానములును సమాధానమునీయవలెను. అంతవరకును యీ ప్రకటనల్లన్నియును నిష్ప్రయో[illegible] నాజీపరిపాలనపు [illegible] హిట్లరుగారిని అభినందిం[illegible] న్యాయముల నిచ్చినపిమ్మటనే హిట్లరు హఠాత్తుగ కిష్టపరిస్థితుల నేర్పరచుచుండిరను విషయమును [illegible]రతిసందర్భమున [illegible]నరలు ప్రాంతో, [illegible]రలు హోరాతి. ఇమ్మెడిగార్లు

తొందర పెట్టవద్దంటారేమిటి?

ఈ విషయంలో యేమీ చెప్పనక్కర్లేదు

రాజకోట, జయపూరు సంస్థానప్రజల్లో ప్రబోధం కలిగింది

గాంధిమహాత్ముని ప్రకటన

బార్డోలీ, జనవరి 31:—

గాంధిమహాత్ముడు యీ క్రిందివిధంగా నొకప్రకటన చేస్తున్నారు:-

సంస్థానాలవిషయంలో తొందరపడి యేమి చేయవద్దని నాకు చాలామంది వ్రాస్తు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇవన్నీ అనవసరం. రాజకోటలో మూడునెల్లు ప్రజలు దౌర్జన్యంలేకుండా పోట్లాడినతరువాతి తాహురుసాహెబు మంత్రివర్గాన్ని పిన్ని ప్రజలపక్షాన సర్దారు వల్లభాయిపటేలు గౌరవంగా ఒక యేర్పాటు జరిగింది. దాంతో ఆసంరంభం ముగిసిందని సంతోషపడ్డాం. అయితే బ్రిటిషు రెసిడెంటు తాహురుసాహెబు ప్రజలుచేసిన మహత్కార్యాన్నంతా చెడగొట్టారు. అటువంటప్పుడు ప్రజలకు తాహురుసాహెబుకు జరిగిన ఒడంబడికప్రకారం జరిగేటట్లు చేయడానికి ప్రజలు చచ్చేదాక పోట్లాడి గౌరవం నిలుపుకోవాలి. ఈ సంరంభం సంస్థానాధీపునికి ప్రజలకు కాదు. ఇది కాంగ్రెసుకు బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధైన రెసిడెంటుకు. ఆయన బాగా గుండాపద్ధతి అవలంబిస్తున్నాడని తెలుస్తుంది. ఆవిధంగా ఆయన అమాయకులైన స్త్రీలలో పురుషులలోఉండే ఉత్సాహాన్ని చంపేస్తామనుకుంటున్నాడు. కాని వారునమ్మక స్వామిద్రోహాన్ని అంగీకరింపరు.

రాజకోట విషయంలో ముందు పోట్లాడి యేమవుతుందో చూచి తరువాత తక్కినవాటి విషయం చూద్దామనుకున్నట్లు చెప్పేది తప్పు. కథియవాడు సంస్థానాలగూర్చి ఒక ఆలోచన యేమీ నిర్ధారణకాలేదు. బరుసతున్నదేమంటే ఎక్కడైతే ప్రజలు కష్టపడటానికి సిద్ధంగా ఉన్నామని వచ్చి సర్దారును సలహా అడుగుతున్నారో వారినాయన నడుపుతున్నాడు. రాజకోట సిద్ధంగాఉన్నట్లు తెలిసింది. అక్కడ సంరంభం ప్రారంభమైంది.

జయపూరు విషయం బహుస్వల్పం. రాజకోటకు దానికి భేదముంది. నాకు తెలిసినవిషయంసరైతే అక్కడ ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాదర్శం మాట ప్రజల్లో యెక్కకుండా చేయవలెననే నిశ్చయంతో బ్రిటిషు ప్రధానమంత్రి ఉన్నట్లు తెలుస్తుంది. అందుచేత అక్కడ బాధ్యతాయుత ప్రభుత్వం కోసం శాసనోల్లంఘనం చేయబోవటంలేదు. ప్రజామండలిమీద దాని అధ్యక్షుడు సీట్ జమ్నలాలు ఒజాజిమీద నిషేధంతొలగించటానికే శాసనోల్లంఘనం చేయబోతున్నది. నా అభిప్రాయమేమిటంటే వైస్రాయి రాజకోటలో అడివరకు చేసుకొన్న ఒడంబడిక ప్రకారం జరపాలని వుత్తరువు చేయాలి. జయపూరులో వున్న బ్రిటిషు ప్రధానమంత్రిని నిషేధం తొలగించవలసింగా అడగాలి. వైస్రాయి ఆమాత్రం చేస్తే సంస్థాన వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం కలుగజేసుకున్నట్లేమాత్రం కాదు.

అ. భా. కాం. సంఘం ఎన్నికలు

కర్నాటకంలో రెండు పక్షములకు చెరిసగం

ధార్వారు, జనవరి 31.—

ధార్వారు కర్నాటకరాష్ట్రమునుండి, అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు యీ దిగువవారు ఎన్నుకొనబడిరి.

గంగాధరరావుదేశపాండ్య, ఎం. ఎస్. కబూరు. సుడ్లెప్ప, హార్డికరు, ఎన్. బి. జోషి(ఎం. ఎల్ ఎ.). చంగల్వరాయరెడ్డి, శంకరుకర్టకోటి గా॥ ఎ. బి. లాతి, (బొంబాయి ఆర్థికమంత్రి శ్రీమతి కమలాదేవిగార్లు మరికొందరు, మొత్త) 20 మంది. వారిలో అతివాదులు, మితవాదులుం సరిసమానంగా గలరు. (అ. ప్రె.)

ఉత్కళప్రతినిధులు

కటకం, జనవరి 31:—

ఈదిగువ 19 గురు అ. భా. కాం. సంఘమునకు ఎన్నుకొనబడిరి. మొత్తం 24 గురు పోటీ చేసిరి:—

జగన్నాథదాసు, హరికృష్ణ మెహతాబు, ప్రణకృష్ణపడియారీ, నీలకంఠదాసు, రాధాకృష్ణ బిశ్వాసరాయి, మోహందాసు, సదాశివత్రిపాఠి, దివాకర పట్నాయకు, శశి భూషణరథో, జాదుమణిమంగరాజు, మదనమోహన పట్నాయకు, గోదావరీ మిశ్రా, నందకిశోరదాసు, సారంగధరదాసు, బిశ్వనాథదాసు, బోధరాందుచే, నవకృష్ణచౌదరి, భగీరథి మహాపాత్రో, చింతామణి మిశ్రగార్లు. (యు. ప్రె.)

అధికసంఖ్యాక నిర్ణయములను అధ్యక్షుడు ఆచరణలో బెట్టవలెననియు సిద్ధాంతముల మీద యెన్నిక జరుగు సమయము[illegible]నియు తెలియగలదు.

"అపజయం నాది"

"నాకేమిసిద్ధాంతం లేకపోతే నేనెందుకు"

సుభాసుబోసు యిష్టం ఆయనవర్గం యిష్టం

అధ్యక్షుని యెన్నికపై గాంధిమహాత్ముని ప్రకటన

బార్డోలీ, జనవరి 31:—

శ్రీ సుభాసుబోసు అధ్యక్షుని యెన్నికను గూర్చి గాంధిమహాత్ము డిటుల ప్రకటించుచున్నాడు:—

"శ్రీ సుభాసుబోసు ఆయన ప్రత్యర్థి డాక్టరు పట్టాభి సీతారామయ్యపై మంచిగెలుపు గెల్చాడు. మొదటినుంచీ శ్రీ సుభాసునుమళ్లీ యెన్నుకోటం నాకు యిష్టంలేదని నేను ఒప్పుకోవాలి. అందుకు కారణాలేవో యిప్పుడుచెప్పనక్కరలేదు. ఆయన చేసినప్రకటనలో చెప్పిన విషయాలు కాని ఆవాదం కాని నేను ఒప్పుకోను. ఆయన అన్యాయంగా తన సహచరులమీద మాటలన్నాడు. అది ఆయనకు తగిఉండలేదు. అయినా ఆయన గెలిచాడంటే నాకు సంతోషంగానే ఉన్నది. మౌలానా సాహెబు అభ్యర్థిగా ఉండనంటే డాక్టరు పట్టాభిని ఉపసంహరించుకోకుండా బలవంతపెట్టింది నేను. అందుచేత యీ అపజయమంతా ఆయనదికాదు నాదే. నాకు ఒక సిద్ధాంతం ఒకవిధానం లేదంటే సాదేమీ లేదన్నమాటే. కాబట్టి నేను యే సిద్ధాంతాలను బోధిస్తున్నానో వేనికి కట్టుబడిఉన్నానో వాటిని కాంగ్రెసు ప్రతినిధులు అంగీకరించటంలేదని స్పష్టమైంది. ఈ అపజయం నాకు సంతోషంగా ఉంది.

క్రిందటిసారి డిల్లీలో అఖిలభారతకాంగ్రెసు సంఘసమావేశం జరిగినప్పుడు స్వల్పసంఖ్యాకులు సభలోనుంచిలేచిపోతే నేను హరిజన్‌లో వ్యాసం వ్రాస్తూ నేమిబోధించానో దాన్నే ఆచరణలో పెట్టటానికి నాకు అవకాశం కలిగింది. ఇప్పుడు సుభాసు బాబు ఆయన అనేకుడిపక్షంవారి అంగీకారంచేత కాకపోటీలో యెన్నికలో యెన్నుకోబడ్డాడు. అందుచేత ఆయన కిష్టమైన మంత్రివర్గాన్ని యెన్నుకోవచ్చు. ఆయన కార్యక్రమాన్నే నిరాక్షేపణగా ఆచరణలో పెట్టుకోవచ్చు.

అంతశ్శుద్ధి

అయితే అధికసంఖ్యాకులకు అల్పసంఖ్యాకులకుకావలసింది ఒక్కటేఉంది. అది కాంగ్రెసు సంస్థ అంతశ్శుద్ధి. నేను హరిజన్‌లో వ్రాసేది చూస్తుంటే కాంగ్రెసు నానాటికి చెడిపోతున్నదని తెలియవచ్చు. అంటే ఆజరిష్టర్లలో దొంగ సభ్యులు యెక్కువవుతున్నారు. నేను యెన్నిసెలల నుంచో ఆ రిజిష్టర్లను సరిచేయాలంటుంటిని. ఈ దొంగ వోటర్ల బలంమీద యెన్నుకోబడ్డ ప్రతినిధులు చాలా మంది పరిశీలి[illegible] వారిని తీసివేయవలసివస్తుం[illegible] అయితే అంతపనిచేయాలని నేనుచెప్పను. దొ[illegible] వోటర్లను రిజిష్టర్లలోనుంచి తీసేసి యికప[illegible] అటువంటివి జరక్కుండా చేస్తే చాలు. సంఖ్యాకు లిప్పుడు నిస్పృహచెంద నక్క[illegible] ఇప్పుడు కాంగ్రెసుఅనుసరిస్తున్న కార్యక్ర[illegible] వారికి నమ్మకముంటే దాన్ని పనిచే[illegible] అందు అల్పసంఖ్యాకులుగా ను న్నా[illegible] అధికసంఖ్యాకులుగాఉన్నా ఒకటే. [illegible]సులో ఉన్నా ఒకటే. లేకున్నా ఒక్కటిమాత్రం ఉంది. ఈమార్పు [illegible]మెంటరీ కార్యక్రమానికిమాత్రం [illegible] ఇదివరకు అధికసంఖ్యాకంగా ఉన[illegible] విధానాన్ని నిర్ణయించారు. ఆ[illegible] మంత్రులు యెన్నుకోబడ్డారు. అ[illegible] కార్యక్రమంలో పార్లమెంటరీ [illegible] అల్పాంశము. కాంగ్రెసుమం[illegible]గండం. కాంగ్రెసు విధానా[illegible] మార్గంవల్లనే వారికి వైటికి [illegible] కాంగ్రెసుతో వారు యేకీ[illegible] వారు రాజీనామాలిచ్చివచ్చి[illegible]

అయితే సుభాసుబా[illegible] కాడు. ఆయన దేశంకో[illegible] ఆయన తన కార్య[illegible] గట్టిది ముం[illegible] న్నాడు.

విజయ[illegible] వారు [illegible]

కృపాలినీ ప్రకటన

అలహాబాదు, జనవరి 31:—

అ. భా. కాంగ్రెసు కమిటీ కార్యదర్శి ఆచార్యకృపాలినీగారు యిట్లు ప్రకటించుచున్నారు:-

పంజాబు, బర్మాలనుండి తప్ప తక్కిన అన్ని రాష్ట్రములనుండి జనవరి 29 వ తేదీన జరిగిన అధ్యక్షుని ఎన్నికఫలితముల గూర్చిన తంతివార్తలు వచ్చినవి. బీహారు, బెంగాలు, డిల్లీలనుండి తంతివార్తలను గ్రువపరచు వార్తలుగూడ వచ్చినవి అన్నిరాష్ట్రముల వోటింగు ఫలితములు పత్రికలలో ప్రకటింపబడినవి. మాకార్యాలయమునకు వచ్చిన టెలిగ్రాములను బట్టి అవి నిజమని యే ఎంచవచ్చును. కావున, సుభాషచంద్రబోసుగారు త్రిపురి (మహాకోసల)లో జరుగనున్న 52 వ కాంగ్రెసు మహాసభకు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. (అ. ప్రె.)

నాగపూరు ముస్లిము సత్యాగ్రహము

10 మంది అరెస్టు

నాగపూరు, జనవరి

మహమ్మదీయులు దెండవజట్టు నేడ[illegible] చేయబడి, సాయంకాలం విడుదల [illegible] వారందరు మేజస్ట్రేటుగారి [illegible] ఉల్లంఘించి అక్రమసంఘం గానున్నం[illegible] 11 వ తేదీన విచారింపబడుటకై ఉ[illegible]బడిరి. ఆనాడు వారి విచారణ పో[illegible] జరుగును.

కేంద్రశాసన

చర్చింపబడు తీరా

కేంద్రశాసనసభయందు చర్చింపబడు అధికారేత[illegible] జరిగింది. కాంగ్రెసువార్తి[illegible] పెట్టెలను గృహపరిశ్రమ[illegible] ప్రోత్సహించవలెనని [illegible] యిచ్చినది అగ్రస్థానవ[illegible] స్త్రీలస్థితినిగూర్చి విచ[illegible]మును నియమించవలె[illegible] వాటిలో ఇండియ[illegible] పోవలెననియు, వి[illegible] కావలెననియు, [illegible] కోరుచునుగలవు.

లక్నో [illegible]

14

పోలీస

[illegible] జరుగకు[illegible] లు [illegible] లో [illegible] నుం[illegible] ఉ[illegible] బ[illegible]

జెరూసెలెము, జనవరి 29:—

జెరూసెలెములో ఒక సినీమా మందిరమున ప్రజలు లోనికి పోవు సమయమున పైన గోలిలో ఒక బాంబు పేలి ఒక బ్రిటిషు సిపాయి. ఇరువురు యు[illegible]స్త్రీలు, యిరువురు [illegible]ంపబడుననియు, ఇంతవరకు [illegible]లు లాభము [illegible]క్కజమీందారులేపొందుచుండిరనియు, న్యాయముగ రైతులు జమీందారులు ఉభయపక్షములవారునుగూడ దానివలన లాభమందునటుల చేయవలెననిమాత్రమే, కమిటీవారు దెలుపుచుండిరనియు నుడివిరి.

జర్మనికాలనీలను జర్మనికి ఇవ్వవలెను

ఇటలీ యుద్ధమునకు గడంగిన

జర్మనివారు ఇటలీ పక్షము వహించెదరు

జర్మని వ్యవహారములందు ఇతర రాజ్యముల జోక్యమును జర్మని సహింపదు

నాజీపరిపాలనపు 2 వ వర్ధంతి—రీచ్‌స్టాగ్ సభలో హిట్లరు ఉపన్యాసము

బర్లిను, జనవరి 30:—

నాజీపరిపాలనపు ఆరవ వార్షికోత్సవము సందర్భమున నేడు బర్లిన్‌నగరమంతయు కడురమ్యముగ అలంకరింపబడెను. బాండువాద్యములతో సైనికులు నగరవీధులయందు తిరిగిరి. లక్షల కొలదిప్రజలు స్వస్తికపతాకములను ధరించిరి. పెక్కు భవనములమీద స్వస్తికపతాకము లుంచబడెను.

నూతనముగ ఎన్నుకోబడిన రీచ్‌స్టాగ్ మహాసభకు హిట్లరుగారువచ్చి ఈ క్రిందివిధమున ఉపన్యసించిరి:—

నాజీలు అధికారమునకువచ్చినవిధము

1933 వ సంవత్సరము జనవరి 30 వ తేదిన జాతీయపక్షమువారు జర్మనీలో అధికారమునకు వచ్చి, అప్పటి జరిగిన పార్లమెంటు ఎన్నికదు 130 లక్షలమంది జర్మనీప్రజలు పురుషులు అనుకూలముగ సమ్మతుల నిచ్చియుండిరి. 20 లక్షలమంది 15 పక్షములుగ చీలిరి. మన నాజీపక్షమును ద్వేషము యీయులవారికి సమానముగ నుండెను. నాజీ అధికృతి ప్రాముఖ్యమును అంతమొందించు 15 పక్షములవారు యూదులతో చేరిరి. వీరిని ఆశీర్వదించిరి. అసమయమున యూదులు వాతబడకుండ తప్పించుకొనుటకు కార్యమనితోచెను. ఆ కాలము కృషివిజయముగాంచిన పార్టీ ఎక్కువ తక్కువ అంతరించి

పాబల్యమును అణచుట

సమయములోనే గాగు మరియొక విధముగ కృషిచే బిరోపాఖండమున చేరకుండ ఆజ్ఞపడిరి. బిరోపా మొనర్చవలయునని యూదు ప్రయత్నము ఇతర దేశము లునందుకూడ నిరోధింప మనలనుండి సాధింపజాలని ము 6 సంవత్సరములలో పోరాటములేక ఈ పని అవిచేకము. 1933 వ సాదాపు 20 సంవత్సర ఆదర్శమునకు జర్మ పోరాటముసాగింప మనలిస్టు సోషలిస్టు స్చి తమఆదర్శము

ము

డ్గకమైనది. ఈ శనీల ఐక్యత అత్యల్పకాల నబలముతో మనవిశ్వా గలిగితిమి. సమస్య ది.

ము

ప్టపరి సమ ను. ప్రజ వ

సక్రమప్రభుత్వము బకమత్యముయున్నపుడే ఒక జాతికి బలమేర్పడి ఇట్టికార్యములను సాధించుట సాధ్యమగును.

జర్మని ఆర్థికపరిస్థితులు

జర్మని ఆర్థికపరిస్థితులు క్లిష్టముగ నున్నవనియు, ఋణభారమువల్ల జర్మని ఆర్థికనిర్మాణము శిథిలమైపోగలదనియు కొందరు అభిప్రాయపడుచున్నారు. జర్మని ఆర్థికస్థితి కొంత వరకు క్లిష్టముగ నున్నదను విషయమును అంగీకరింపక తప్పదు. కాని ఈ క్లిష్టపరిస్థితులను అంతరించుటకై జర్మనివారు పట్టుదలతో కృషిసలుపుచున్నారు. ఆర్థికపరిస్థితులు సౌమ్యముగ మారునంతవరకు ఆ కృషి సాగింపబడును. ఈ ప్రయత్నమున మనము కొంత వరకు విజయముగాంచితి మనియే చెప్పవచ్చును.

కాలనీలసమస్య

బిరోపా సంగ్రామము ముగిసినప్పిమ్మట జయము పొందిన రాజ్యములు జర్మని కాలనీలన్నిటిని తీసికొని పైపెచ్చు కొంత మొత్తమును ప్రతి సంవత్సరము పరిహారముక్రింద చెల్లింపవలయునని నిర్ణయించిరి. జర్మని కాలనీలను జర్మని పరిపాలననుండి తీసివేయుట ఆర్థికముగ అవివేకమను కార్యమని చెప్పవలెను. జర్మని సామ్రాజ్యము విచ్ఛిన్నమైనచో బ్రిటనువ్యాపారము వృద్ధి చెందగలదని ప్రజాయత్తరాజ్యములు యుద్ధమునకు పూర్వము చెప్పుచుండెడివి. ముందుకన్న ఇప్పుడు బ్రిటిష్‌వారు ఆర్థికముగ బలవంతులుగ లేరు. యుద్ధానంతరము జర్మనిబలమే అధికమైనది. జర్మనినేనల నుంచుటకై జర్మనివారు కాలనీలను కోరుటలేదు. కేవలము ఆర్థికసౌకర్యములకు కాలనీలు జర్మనికి అవసరమైయున్నవి. ఇతర రాజ్యములనుండి ఆహారము ముడిపదార్థములు తెప్పించుకొని వాటికి బదులుగ ఇతర దేశములతో సరకులతో ఏ మాత్రము తీసిపోని జర్మనిసరకుల నివ్వవలయుననియే మా ఉద్దేశము. ఒక దేశపు బంగారపు నిలవపై ఆదేశపు నాణ్యపువిలువ ఆధారపడియుండునను సిద్ధాంతము హాస్యాస్పదమైనది. జర్మని నాణ్యమును మార్కువిలువ, జర్మని కార్మికుల శక్తిమీదను, వారు ఉత్పత్తి చేయగల సరకులవిలువ ప్రమాణములమీద ఆధారపడి యుండునని నా అభిప్రాయము.

జర్మనీకి ఇంకను కొంతస్థలము కావలెను

జర్మని ఇబ్బందులు అంతమొందవలయుననిన కొంత భూభాగమును సంపాదించుకొనుట అవసరము. అప్పుడే జర్మనివారు తమ సరకులను విరివిగ ఎగుమతిచేయుటకు అవకాశమేర్పడును. జర్మని కాలనీలను జర్మనికి ఇచ్చివేయుట ఆర్థికముగ ఉచితమను కార్యమైయుండెడిది. మనదేశపు సరకులు ఎగుమతిదైనగాని మనము ఇతర దేశముల సరకులను కొనజాలము జర్మని ప్రజలు తమ సరకులను ఎగుమతిచేయజాలకున్న జర్మనిజాతి అంతరించును. కాని జర్మనిజాతి చిరస్థాయిగను బతుకగలదనియు, అందులకు జర్మని నాయకులు శక్తివంచనలేక కృషిచేయుదురనియు మీకు అభయ మిచ్చుచున్నాను.

యుద్ధభయము

భీతిపడుట పిరికివారు యుద్ధము త్వరలో ఏర్పడునని తలచెదరు. కాని దీర్ఘకాలమువరకు ప్రపంచమున శాంతికి భంగ మేర్పడదని నా అభిప్రాయము. ఫ్రాన్సు ఇటలీ యన్నను జర్మనికి ఏమాత్రము ద్వేషములేదు. ఆ రెండు రాజ్యములతో స్నేహసంబంధములు కలిగియుండ వలయుననియే జర్మని ఉద్దేశమైయున్నది. ఒక్క కాలనీలను తప్ప ఫ్రాన్సు రాజ్యభాగములను జర్మని ఆశించుటలేదు. కాలనీలవల్ల ఆర్థికముగ లాభముండదని కొందరు చెప్పుచున్నారు. అట్లయినచో ఎట్టి చింత విచారము లేక వాటిని వదలి జర్మని ఇవ్వవచ్చును గదా! జర్మనివారు కాలనీల పరిపాలనమును తృప్తికరముగ నిర్వహింపజాలరను ఆక్షేపణ హాస్యాస్పదమైనది. నిష్ప్రజలకు తగినంతస్థలము ముడిపదార్థములు లేకున్నచో జర్మని ఆర్థికపరిస్థితులు పెరగనే యుండజాలవు.

ఇటలీ జర్మనీ మైత్రి

జర్మనీల మైత్రి స్థిరమైనది. ఇటలీవారు పక్షమునకు గడంగవలసివచ్చినచో జర్మనివారు తటస్థులుగుండెదరు. పాలస్టురాజ్యమును కలుపుకొనియిస్టు రాజ్యమును జర్మని బిరోపా నాగరికతను సంరక్షింప

యూదులసమస్య

జర్మనిప్రజల జనసంఖ్య ఇప్పుడున్నది. యూదులకుజర్మనీలో ఇతరరాజ్యములలో యూదులకు ఆ రాజ్యములవారు యూదులను ఇష్టపడుటలేదు. యూదులు మరియొక నివల్ల నశించునది బిరోపాఖండమున హేచ్చరిక

రాజ్యకాంక్ష లేదు

హాలండుపై దాడివేడలవలయునని జర్మని ఉద్దేశించుచున్నదని కొన్నిపత్రికలు వ్రాసినవి. వేరు రాజ్యాంగవిధానముగల అమెరికారాజ్యములను గాని హాలండు మొదలగు బిరోపారాజ్యములను గాని ఎదిరింపవలయునను ఉద్దేశము జర్మనికంతమాత్రము లేదు. ఇతర దేశములలో నేమనలు సోషియలిస్టుసిద్ధాంతములను వ్యాపింప జేయవలయునను ఉద్దేశము జర్మనికి లేదు.

ముగింపు

కాలనీలవిషయమై జర్మనిని తృప్తిపరచిన ఆయుధనిర్ణయ సమస్యకూడ ఒకవిధముగ పరిష్కారము కావచ్చును. ప్రజాయత్తరాజ్యములు ఇట్లు చేయక తమ ఆయుధబలమును వృద్ధిచేసికొనుచు ప్రజల పన్నులభారమును అధికము చేయుదున్నారు. విదేశరాజ్యములు ఆర్థికవిషయములందు మనతో పోరాటమునకుదిగిన సులభముగ మనము ప్రతిఘటింపగలము. స్పెయినుదేశము బోల్షివిక్కుల వశముకాకుండుటకై జర్మనివారు ఫ్రాంకోపక్షమునకు సహాయపడుచున్నారు ఉత్తరఅమెరికా జర్మనిసంబంధములు చెడగొట్టుటకై దురుద్దేశముతో కొంతప్రచారము గావింపబడుచున్నది. జర్మనివ్యవహారములందు అమెరికావారు జోక్యము కలుగజేసికొనకూడదని మేముకోరుచున్నాము. పోలండు, హంగేరి, యుగోస్లావేకియా, బాల్కనురాజ్యములతో మనకు సంపూర్ణమగు స్నేహసంబంధములున్నవి. జెకోస్లావేకియా రాజ్యమునకూడ సౌమ్యపరిస్థితు లేర్పడగలవనియు డాక్టరు బీన్సుగారు అనుసరించినవిధానమునే జెకోస్లావేకియా అధ్యక్షులు అనుసరింపరనియు నమ్ముచున్నాను.

నూతనముగ ఎన్నుకోబడిన 855 మంది రీచ్‌స్టాగ్ సభ్యులయెదుట హిట్లరుగారు 2½ గంటలకాలము మాట్లాడిరి. కడచిన 6 సంవత్సరములలో జర్మనికి వారుగావించిన అఖండమగు సేవను ప్రశంసించుచు జెనరలు గోరింగు హిట్లరుగారికి కృతజ్ఞత తెలిపిరి. హిట్లరుగారి ఉపన్యాససంగ్రహము ఇంగ్లీషు ఇటలీ ఫ్రెంచిభాషలలో బ్రాడ్‌కాస్టు చేయబడెను.

గోరింగుగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడుట

హిట్లరుగారు ఉపన్యసించుటకు పూర్వము రీచ్‌స్టాగ్ సభకు జెనరలుగోరింగుగారు ఏకగ్రీవముగ అధ్యక్షులుగ యెన్నుకోబడిరి.

నాలుగుసంవత్సరముల ప్రణాళిక కాలపరిమితి మరి నాలుగుసంవత్సరములకు పొడిగింపబడినదని దేశీయాంగమంత్రి హర్‌ఫ్రిక్‌గారు ప్రకటించిరి.

బ్రిటనుప్రముఖుల అభిప్రాయములు

లండను జనవరి 30:—

హిట్లరుగారి ఉపన్యాసముపై బ్రిటనుప్రముఖులు ప్రకటించిన అభిప్రాయములను రూటరు రాజకీయవిలేఖరి ఈ క్రిందివిధమున వివరించుచున్నాడు:—

హిట్లరుగారు తన ఉపన్యాసమున ఆర్థిక సమస్యలకు ప్రాముఖ్య మొసగుట, పరస్పరసంప్రదింపులతో ఆర్థికసమస్యలను పరిష్కరింపవలయునని సూచించుట పలువురకు సంతృప్తికలుగజేసినది. ప్రపంచమున వ్యాపారము వృద్ధియగుటకు అనుకూలమగు పరిస్థితు లేర్పడిన బ్రిటను సంతసించును. జర్మనివారు అనుభవించుచున్న ఆర్థికపు టిబ్బందులను హిట్లరుగారు వివరించిరి. కాని జర్మనితోపాటు ఇతరరాజ్యములుకూడ ఇట్టి ఇబ్బందులను అనుభవించుచున్న విషయమును మరువకూడదు. ఇతర రాజ్యములవలెనే జర్మని కూడ శాంతముగ మంచిచెడ్డలను ఆలోచించుకొని ఇబ్బందులను అంతమొందించుకొనుటకు తన విధానమును నిర్ణయించుకొనవలెను. దేశకాలపరిస్థితులను ననుసరించి జర్మనివారు తమ ఆర్థికవిధానమును నిర్ణయించుకొనుట భావ్యము.

యుద్ధనివిషయమై వ్యాపించుచున్న వదంతులనుగురించి హిట్లరుగారు ప్రస్తావించిరి. ఇట్టివదంతులవల్ల విమనుభవితేములు కలుగుచున్నను ఒక్కలాభమాత్రము కలిగినది. వివిధరాజ్యముల పైఖరి సుస్తిరపడుటకును తదనుగుణ్యమనువిధమున తమ రాజ్యపు సంరక్షణబలమును వృద్ధిచేసికొనుటకును యీ యుద్ధభయము కారణమైనది. హిట్లరుగారు ఇటలీ జర్మనీల మైత్రినిగురించి నొక్కి చెప్పిరి. ఇదేవిధమున బ్రిటను ఫ్రాన్సుదేశముల మైత్రియూ శాశ్వతమైనదని యిటీవలజరిగిన సంఘటనముల నిరూపింపబడినదనికూడ హిట్లరు సుస్తిరపడుట భావ్యము.

లండనుపత్రికల వ్యాఖ్యలు

లండను, జనవరి 31:—

లండనుపత్రికలు హిట్లరు ఉపన్యాసమును విపరించుచు, యుద్ధభయము ఒక విధముగ తొలగినందులకు సంతముతో ప్రకటించుచున్నది.

ఈ ఉపన్యాసము యుద్ధభయమును పురికొల్పకున్నను కొన్ని వారములలో ఇటలీవారు తమ హక్కులను స్థాపించుకొనప్రయత్నించునప్పుడు హిట్లరుగారు అవలంబించు విధానముపై, శాంతి విషయమై వారికిగల అభిలాష విదితమగునని న్యూస్‌క్రానికలు పత్రిక వ్రాయుచున్నది.

హిట్లరుగారి కొత్తపద్ధతి ఆలోచించుటలేదని ఈ ఉపన్యాసమువల్ల స్పష్టమగుచున్నదని డెయిలీ ఎక్స్‌ప్రెస్ వ్రాసినది.

హిట్లరు ఉపన్యాసపుధోరణి శాంతివాతావరణమునకు అనుకూలముగ నున్నను ఇట్టి ఉపన్యాసముల నిచ్చినవిమ్మటనే హిట్లరు సూనాన్తుగ క్లిష్టపరిస్థితుల నేర్పరచుచుండిరను విషయమును మరువకూడదని డే[illegible] కౌరాలుప్రతిక వ్రాయు[illegible]

స్పెయిను ప్రధాని ఫ్రాన్సు ప్రయాణము

రహస్యముగ ఫ్రాన్సు అధికారులతో సంప్రదింపులు జరుపుట

స్పెయిను సైనికులు ఫ్రాన్సునుండి పంపివేయబడుట

పెరిపిగ్నను, జనవరి 30:—

స్పెయిను ప్రధాని నీవారు సెగ్రిస్ గారు నేటి దినము సరిహద్దులుదాటి ఫ్రాన్సు చేరి రనియు, వీరు ఇదేవిధముగ ఇంతకుముందు ఎన్నియో పర్యాయములు సరిహద్దులుదాటి ఫ్రాన్సు ఆధికారులతో సంప్రదించి తిరిగి వచ్చుచుండి రనియు వార్త వచ్చినది.

సైనికులు తిరిగి పంపివేయబడుట

పెరిపిగ్నను, జనవరి 30:—

1800 మంది స్పెయిను సైనికులు నెరిబరి ప్రాంత్యమున సరిహద్దులదాటి ఫ్రాన్సు ప్రవేశింప ప్రయత్నించిరి. నిన్నటి దినము ప్రభుత్వమువారు గావించుకొనిన నిర్ణయము ననుసరించి అధికారులు వీరిని సరిహద్దులు దాటనివ్వలేదు.

అనాథల పోషణ

ప్యారిస్, జనవరి 30:—

స్పెయినునుండి ఫ్రాన్సుకు వచ్చిన అనాథుల పోషణవిషయమై గావింపబడిన ఏర్పాటులు తెలిపిచేయుటకు ఫ్రాన్సుదేశీయాంగమంత్రి, ఆరోగ్యశాఖామంత్రి నేడు సరిహద్దులకు ప్రయాణమైరి.

యుద్ధవార్తలు

లండను, జనవరి 30:—

స్పెయిను ప్రభుత్వసేనలు ఒక క్రొత్తరంగము చేరి అన్నిసంరక్షణపు చేర్పాటులు గావించుకొనిరని ప్రకటింపబడినది. సముద్రతీరమునున్న మాటగోనగరమునుండి గ్రానొలర్సునగరము మీదుగ ఆంతోరసరిహద్దులవరకు ప్రభుత్వసేనలున్నవి. సైనికుల ధైర్యోత్సాహములు ఏమాత్రము క్షీణించ లేదనియు, సైనికులందరు క్రమశిక్షణగలవారై యున్నా రనియు సేనతోపాటు విమానములు ఆయుధ సామగ్రి సమకూర్చబడినదనియు వార్త వచ్చినది.

పాలెస్టయిను సమస్య

మాక్డొనాల్డుగారు వివిధరాజ్యముల ప్రతినిధులతో సంప్రదించుట

లండను, జనవరి 30:—

ఐరోపాఖండపు రాజకీయ పరిస్థితులు ఒకవైపున ఆందోళనము కలుగజేయుచున్నను పాలెస్టయిను సమస్యను పరిష్కరించు విషయమై కూడ బ్రిటనుమంత్రులు ఎక్కుడు శ్రద్ధతో పని చేయుచున్నారు. పాలెస్టయిను సమస్య పాలెస్టయినునందలి మహమ్మదీయులనే గాక ఈజిప్టు మహమ్మదీయులను, బ్రిటిషు సామ్రాజ్యరాజ్యములందలి మహమ్మదీయులను కలవరపెట్టుచున్నది. కడచిన సంవత్సరము మాల్కాం మాక్డొనాల్డుగారు రహస్యముగ జెనోసలెంవెళ్లి అచ్చటి పరిస్థితులను స్వయముగ పూచివచ్చిరి. అదిమొదలువారు ఆసమస్యను పరిష్కరించు విషయమై ఉత్సాహముతో పనిచేయుచున్నారు.

నేటిదినము మాక్డొనాల్డుగారు ఈజిప్టు, ఇరాకు పాడిఅరేబియ ప్రతినిధులను సంప్రదించి పాలెస్టయిను వ్యవహారముల సరించియు, చర్చావిధానమునురించియు మాట్లాడిరి. రేపటిదినము ఆరదు ప్రతినిధులను కలసికొని మాట్లాడెదరు. ఆరదు ఆపొజిషనుపార్టీ ప్రాతినిధ్యమునురించి ఇంకను ఏమియు నిర్ణయము కాలేదు.

క్యుమింటాంగుపక్షమున కమ్యూనిస్టులకు స్థానములేదు

చుంకింగు, జనవరి 30:—

కమ్యూనిస్టులను క్యుమింటాంగు పక్షమున (ప్రభుత్వపక్షము) చేర్చుకొనువిషయమై నేటి దినము పార్టీసమావేశములో చర్చ జరిగెను. ఈ సూచన అత్యధికసంఖ్యాకులచే నిరాకరింపబడెను.

చీలిలో అతివృష్టి

సాంటియాగో, జనవరి 30:—

చీలిలో భూకంపము జరిగిన ప్రాంత్యమున గొప్ప వర్షములు కురియుటచే భూకంపము వల్ల నష్టపడిన వారి బాధలు అధికమైనవి. ఈ భూకంపము వల్ల 150 లక్షల పౌనులు నష్టమైనవని అంచనా వేయబడినది.

సీయంలో రాజ్యాధికారమును స్థాపింప కుట్ర

బాంగకాక్, జనవరి 30:—

సీయం రాజుగ నుండిన ప్రజాధిపక్ గారి సైనను, వారి సోదరుడైన నాగను స్వర్గ రాకుమారుని సైనను తీసికొని వచ్చి వారికి సీయం రాజ్యాధికార మిచ్చుటకై జరిగిన కుట్రను ప్రభుత్వమువారు కనిపెట్టి కుట్ర నాయకు లందరిని అరెస్టు చేసిరి. ఈ కుట్రతో సంబంధమున్న ఒక

చున్నది.

అభినందనలు

[illegible] 30:—

నాజీపరిపాలనపు [illegible] సందర్భమున హిట్లరుగారిని అభినందిం[illegible] నరలు ఫ్రాంకో, [illegible] రలు హూరాతి. [illegible] ఇమ్మలెడిగార్లు [illegible]లను సంధి

మద్రాసుకౌన్సిల్

జమీ విచారణసంఘ నివేదికపై చర్చ

పర్మెనెంటు సెటిల్మెంటు జమీందారులకు రైతులకునుగూడ

గౌ. ప్రకాశంగారి ప్రతిపాదన

మదరాసు, జనవరి 31:—

"ఈ నివేదిక జమీందారుల హక్కులను, ఆస్తులను తగ్గించుటయు లేదు. లాగుకొనుటయులేదు ఎవరి ఆస్తి హక్కులైనా ఇంతవరకు లాగుకొనబడియుండినచో, 1802 సం॥ నుండి ఇన్ని వత్సరములుగా రైతుల ఆస్తి హక్కులే జమీందారులచే లాగుకొనబడుచుండెను.

గౌ. రెవిన్యూమంత్రి, ప్రకాశం పంతులు గారు నిన్నసాయంత్రము, మదరాసులెజిస్లేటివు కౌన్సిలునందు, జమీవిచారణ సంఘనివేదిక సుచర్చకు తీసుకొనవలెనని ప్రతిపాదించుచు పైవిధముగ నుడివిరి.

ప్రకాశంపంతులుగారు మొదట అధికసంఖ్యాకసభ్యుల నిర్ణయములను శిఫారుసులను వివరించి, భిన్నాభిప్రాయముల దెలిపిన వారిలో, ఒక్క న్జిరాపురం జమీందారుగారుమాత్రము అన్నివిషయములయందును ఏకీభవించిరనియు, మిగిలినవారు ప్రధానాంశము లన్నిటియందును అధికసంఖ్యాకులతో నేకీభవించియుండిరనియు దెలిపిరి.

కమిటీవారిశిఫార్సులను వివరించి 1802 నుండియు ప్రభుత్వమువా రవలంబించుచున్న సిద్ధాంతములే అందు సూచింపబడెనుగాని క్రొత్త సిద్ధాంతము లెవ్వియును లేవనిరి. వీనియన్నిటికిని మూలాధారమనువిషయము రైతు జమీందారునకు చెల్లించుచున్నది శిస్తుగాని మక్తాగా దనుసిద్ధాంతము. ప్రభుత్వమువారు రైతులనుండి తాము వసూలు చేసుకొనవలసిన పన్నులు వసూలు చేయుటకు జమీందారుల ను నియమించి శిస్తుఆదాయములో నూడవంతును ప్రతిఫలముగా జమీందారుల కొసగి మిగత రెండువంతులను సేమ్కసుగా తమకు చెల్లింపవలెనని జమీందారులకు విధించి 9. జమీందారు చెల్లింపవలసిన సేమ్కసును పర్మెనెంటుగా మార్చుట కికవీలులేకుండ ఖాయముగ నిర్ణయింపబడినపుడు రైతులు చెల్లింపవలసిన శిస్తులుగూడ ఖాయముగ నిర్ణయింపబడెను. ఈవిషయములనుగురించి సందేహ మెద్దియునులేదు ఈ సిద్ధాంతము సరియైనయెడల అధికసంఖ్యాకనివేదికను అంగీకరింపక తప్పదు. 1802 సం॥ న శిస్తులు శాశ్వతముగ ఖాయముగ నిర్ణయింపబడినవిషయము, తరువాతనీ 136 సం॥ ల లోను అపుడపుడు గావింపబడియున్న శాసనములం దంగీకరింపబడెను. ఆ సిద్ధాంతమే నేడుగూడ అమలులో నున్న 1908 సం॥పు ఎస్టేట్సులాండు ఆక్టునందు గూడ అనుసరింపబడెను. రైతే భూమికి స్వంతదారు అనువిషయమునుగాని, పోరంబోకలు, అడవులు వగైరాలయందు రైతులకుగల హక్కులు మొదలగువానిని గురించిగాని కమిటీవారు గావించిన శిఫారుసులు, పర్మెనెంటు సెటిల్మెంటు చరిత్ర దెలిసినవారి కెవ్వరికినిగూడ, క్రొత్తగ నుండవు. చిరకాలముగా నున్నవానినే, కమిటీవారు స్పష్టపరచి, ధృవపరచియున్నారు.

శిస్తు రేటులను హెచ్చించుటకు జమీందారులు అధికారమును సంపాదించుకొనుటకు, గత 138 సం॥ లలో ఎటుల ప్రయత్నించు చున్నదియు, బలముచే ఎంత ప్రయత్నము గావించినను న్యాయస్థానములందు ధావాలులేసి, అనుకూలమగు తీర్పుల పొందుట కెంత ప్రయత్నించినను గూడ, ప్రభుత్వమువా రా హక్కుల నేమాత్రమును అంగీకరించి యుండలేదు.

1802 సంవత్సరము నుండి 63 సంవత్సరములకాలము, పట్టా రెన్యులేషను లమలునం

ఉన్నతో ద్యోగి ఆత్మహత్య గావించుకొనెను. మరియొక కుట్రదారుడగు ఒక సైనికాధికారి తప్పించుకొని పారిపోవ ప్రయత్నింపగా తుపాకి నుండ్లచే చంపబడెను. దేశమునం దెట్టి అల్లరి లేక శాంతముగ నున్నది.

పాలస్తీనుసభ

ప్రతినిధులకు బ్రిటిషుమంత్రుల సన్మానం

లండను, జనవరి 28:—

ప్రభుత్వంతరఫున మంత్రి మాల్కాంమాక్డొనాల్డుగారు, పాలస్తీను సభాప్రతినిధులకు స్వాగతమొసంగిరి. ప్రధాని తరఫు ప్రతినిధియు, వలసరాజ్యముల కౌర్యాలయ ప్రతినిధియు వచ్చియుండిరి. వచ్చేవారం సంభాషణలు జరుగునున్నవి.

ఈశిష్టు. పాలస్తీనా, ఇరాకు, సౌదిఅరేబియా, యమెను ప్రతినిధులు వచ్చిరి.

సభ సెంట్రు జేమ్సు పాలసులో జరుగును.

జెరూసలెములో బాంబు ప్రేలుట

జెరూసలెము, జనవరి 29:—

జెరూసలెములో ఒక సినీమా మందిరమున ప్రజలు లోనికి పోవు సమయమున పైన గాలిలో ఒక బాంబు ప్రేలి ఒక బ్రిటిషు సిపాయి, ఇరువురు యు[illegible]త్రులు, యిరువురు [illegible] బడిరి.

రాజకోట సంస్థాన

సత్యాగ్రహము నడచివేయుడా క్రొత్త ఉత్తరువు

రాజకోట, జనవరి 29:—

ఈ సంస్థానం నుండి రాజకీయ ఆందోళనం ప్రారంభ మవుతుం దని తెలిసింది. అందువల్ల శాంతికి భంగం కలుగుతుంది. ప్రజలలో విరోధాలధిక మవుతాయి. ప్రజలకు అధికారులమీద ఉద్వేగభావం కలుగుతుంది కాబట్టి యీ దిగువ దేశ్తరువును చేయవ లైనది.

ఈ ఉద్యమానికి ధన సహాయంగాని యితర సహాయంగాని చేయుట, ఆందోళనం చేసేవారి సభలకు వెళ్లుట, ప్రజలు తమ విధులను నెరవేర్చకుండా చేయుట, యీలాటిపనులను చేసేవారి నిన్నీ, చేస్తున్నారనిగాని చేస్తారనిగాని మా సంఘానికి తోచినవారినిన్నీ అరెస్టుచేసి వారిమీద కేసులు చేయబడును. వీరిని జామీనుమీద వదలరు. వీరికి రెండేళ్లకు మించకుండా కఠినశిక్షనూ 2000 రూపాయిలకు మించకుండా జుర్మానాను విధిస్తారు. ఈ ఆందోళన పరులకు సంబంధించి నదిగనం బట్లు జండాలు ఇట్లు పాలాలు మొదలైన వాటి నన్నిటిని అధికారులు వశపరుచుకుంటారు. సంస్థానంలో మళ్ళీ శాంతం నేర్పడగానే యీ ఉత్తరువును రద్దు చేస్తాను, అని మహారాజుగారు ప్రకటించారు.

సత్యాగ్రహం చేసినవారికి శిక్షలు

నిన్న సత్యాగ్రహం చేసిన 15 మంది కిన్నీ యీవాళ రెండేళ్లు కఠినశిక్ష వెయ్యిరూపాయిలు జుర్మానా చెల్లించక పోతే అదనంగా మరి ఒకనెల శిక్ష విధించారు. మరియు ఇ వెస్టరు కన్యగారు మొన్న జరోలు వచ్చారు. సత్యాగ్రహం చూశారు. నిన్న 18 వ డిస్ట్రిక్టరును మరి 12 మందిని అరెస్టు చేశారు. (అ. ప్రె.)

గున్నంతకాల మెట్టి చిక్కులను కలుగలేదు. 1865 లో అన్ని తిరగతుల రైతులకు భూస్వాములకునుగూడ వర్తించు నటుల గావింపబడిన రెంటు రికవరీ ఆక్టువలన చిక్కులు సంభవించెను. ఆ శాసనముక్రింద నాల్గుసందర్భములలో శిస్తు వసూలుకు అధికార మొసగబడెను.

ఆయధికారము, పర్మెనెంటు, సెటిల్మెంటు చేయబడిన ప్రాంతములకు వర్తింపదు. వర్తించినను, 1801 శిస్తు రేటులకంటె హెచ్చు శిస్తును విధించుటకు అధికార మొసగదు. శిస్తురేటులు గురించి రైతులకు భూస్వాములకు వివాద మేడు నెడల, 1801 రేటులనే ప్రమాణముగ గణించి అమలు జరుపవలసిన దని ఆ శాసనమునే విధింపబడి యుండెను కనుక భూమిశిస్తును 1801 రేటుకంటె హెచ్చించుటకు జమీందారుల కధికారము లేదని దీనివలన స్పష్టమగుచున్నది. ఆ నిబంధనలును శాసనము 1908 సంవత్సరము ఎస్టేట్సు ల్యాండుఆక్టు గావింపబడు వరకును గూడ అమలు నందుండెను. ఈలోగా, బెంగాలు రెన్యులేషనులను ననుసరించి, రాష్ట్రమునగూడ జమీందారులకు శిస్తు హెచ్చింపు అధికారము నొసగుటకును, జీరాయితీకి మరతుల నేర్పరచుటకును, చట్టము ప్రవేశపెట్టుటకు ప్రయత్నములు జరిగెను. కవన్నియునుగూడ వమలిచేయబడెను. ఈవిధముగ 1908 వరకు ప్రతిసమయమునను గూడ, 1801 సం. పు శిస్తురేటులు శాశ్వతముగ నిర్ణయింపబడెనను సిద్ధాంతమే ఆమోదింపబడి అనుసరింపబడుచుండెను. 1908 సం. న ఎస్టేట్సుల్యాండు ఆక్టు గావింపబడినపుడు, నాల్గుకారణములచే శిస్తుల హెచ్చించుటకు అధికార మొసగబడెను. అందు మొదటిది ధాన్యపుధరలు హెచ్చెనుకారణముచే, శిస్తుహెచ్చించవచ్చుననునది. ఇది పర్మెనెంటుగా సెటిల్మెంటు చేయబడినభూములకు వర్తింపదని ఆ శాసనమునందే నిబంధన చేర్పబడెను. కనుక 1801 న శిస్తులు పర్మెనెంటుగా సెటిల్మెంటు జరుపబడెనను సిద్ధాంతము 1908 శాసనమున గూడ అంగీకరింపబడెను.

మంత్రిగా రింకను ప్రసంగించుచు, జమీందారుగాని, ప్రభుత్వమువారుగాని, ఇర్రిగేషను వర్కులను అభివృద్ధిపరచిన కారణముచే హెచ్చుశిస్తును అడుగుట అక్రమమనియు అట్టి అభివృద్ధులగావించుట ప్రభుత్వమువారి విధియనియు, అందుకొరకే రైతులనుండి అడలు భూమిశిస్తు వసూలుచేయబడుచున్నదనియు నుడివిరి. ఎస్టేట్సుల్యాండుఆక్టులో, కమ్యుటేషనునకు సంబంధించిన 40,41 సెక్షనులందు పరోక్షముగ పద్ధతులలో శిస్తును హెచ్చించుట కధికారమొసగి, ఆశిస్తుహెచ్చింపులను, నిజముగ హెచ్చింపులుగ పరిగణింపరాదని అందు సూచింపబడెననియు, ఇది చాలవిచిత్రమనియు నుడివిరి. ధరలు హెచ్చెననుకారణముచే పర్మెనెంటు సెటిల్మెంటుభూములపై శిస్తు హెచ్చింపరాదను 80 సెక్షనున కిది విరుద్ధమనిరి. ఇట్టి విపరీతమనునిబంధనలు చేర్పబడియుండుటచే 1908 సం॥పు ఎస్టేట్సుల్యాండు ఆక్టును పూర్తిగ రద్దుచేయవలెనని కమిటీవారు సూచించిరి.

ప్రకాశంపంతులుగారు ముగించుచు, ప్రభుత్వమువారి రికార్డులలో, మొదటిమండియు, రైతే భూమికి స్వంతదారుసిద్ధాంత మంగీకరింపబడియుండెననిరి. పర్మెనెంటు సెటిల్మెంటు ఒక్కజమీందారులకేగాక, రైతులకుగూడ ఉద్దేశింపబడెననియు, ఇంతవరకు చూచినవలన లాభము ఒక్కజమీందారులేపొందుచుండిరనియు, న్యాయముగ రైతులు జమీందారులు ఉభయపక్షములవారునుగూడ దానివలన లాభపడుచునటుల చేయవలెననిమాత్రమే, కమిటీవారు దెలుపుచుండిరనియు నుడివిరి.

గ్రామకౌన్సిల్

జమీందారీ కమిటీని వేదికపై చర్చ

భూమిహక్కు రైతుదే

వెంటనే దీనిని శాసనము చేయవలెనని జోగయ్యపంతులుగారు - సవరణ చెప్పిరి

మద్రాసు, జనవరి 31:—

మద్రాసుకౌన్సిల్ గౌ॥ యు. రామారావు గారి అధ్యక్షతన సమావేశమాయెను. ప్రశ్నల కౌలానంతరము జమీందారీ కమిటీనివేదికపై చర్చ ప్రారంభింపబడెను.

గౌ. ప్రకాశంపంతులుగారు నిన్నటి ఉపన్యాసము సాగించుచూ ఇట్లు చెప్పిరి. ఇంగ్లండులోని భూస్వామికి రైతుకు ఉన్న సంబంధము, భారత దేశములోని జమీందారుకు రైతుకుఉన్న సంబంధము వేరు. జమీందారుకు భూమియందు హక్కు లేదు. భూమిహక్కు రైతుదే. పెర్మనెంటు సెటిల్‌మెంటు కాలమునాకు శాశ్వతముగా నిర్ణయింపబడిన ప్రకారము రైతు జమీందారుకు ల్యాండ్‌రెంటెన్యూ చెల్లింపవలెను. ఈ నిబంధనలకులోబడి రైతు భూమిహక్కు కలిగియున్నాడు. భూమియందు ప్రభుత్వమునకు ప్రాప్రయిలక్కిహక్కు ఎట్లాంటిదో జమీందారులకు అదేవిధముగా భూమియందు అటువంటి హక్కుగలదు. రైతు నుండి రావలసినసొమ్మును వసూలుచేసి, ప్రభుత్వమున కివ్వవలసిన సొమ్మునిచ్చి మిగిలినది తాను తీసుకోవలెను. జమీందారు చేటు తన ఇష్టము వచ్చినట్లు హెచ్చించుటకు వీలు లేదు. పెర్మనెంటు సెటిల్‌మెంటు నాడు చేటు నిర్ణయింపబడిన ప్రకారము చేటు ఉండవలెను. బంజరుభూములిచ్చియున్నందు గూడ తనయిష్టము వచ్చినట్లు హెచ్చించుటకు అతనికి హక్కు లేదు. తనయిష్టమువచ్చినట్లు బంజరుభూములను ప్రయివేటుఆస్తిగా చేసుకొని, స్వంతబగ్గులతో సాగుచేసి పంటపండించి తీసుకొనుటకు అతనికి హక్కు లేదు. నేడు జమీందారు వ్యవసాయపుభూమియందును, బంజరు భూమియందు హక్కున్నదనుచున్నారు. పరిస్థితులు అర్థముచేసుకొనక ఇట్లనుచున్నారు. జమీందారు తనయిష్టము వచ్చినట్లు చేటు హెచ్చించుటకు వీలులేదు. ఒకసంవత్సరము బంజరుభూమికి ఎకరమునకు రూ 5/- చొ॥న నిర్ణయించుకొన్నచో మరుసటిసంవత్సరము రయితు బాగా వ్యవసాయము చేయగలిగి పంటబాగా పండినపుడు జమీందారుపంటయందు ఎక్కువభాగమును అడుగవచ్చును. ఎక్కువరేటు వార్జి చేయవచ్చును. జమీందారులు ఈ విషయము తిన్నగా అర్థము చేసుకొనుట లేదు. పంటనుబట్టి చేటును హెచ్చించుట తగదు. నాడు కలెక్టర్లకు ఇచ్చిన సూచనలందు భూమినిబట్టి పన్ను వేయవలెనుగాని పంటనుబట్టి కాదని తెలుపబడెను. దీని ఉద్దేశము ఏమనగా రైతు భూమినుండి పండించుగలంతే పండించుకొని పన్ను ఇచ్చినతరువాత దేశములోని దరిద్రులకు, వ్యవసాయమునకు అభివృద్ధి చెందుటకు వీలుగా ఎంతనష్టగా చేయబడెను. పెర్మనెంటు సెటిల్‌మెంటుయొక్క ప్రాప్తియైన ఉద్దేశము రైతులకు విరక్తి ఇచ్చియుంటకేమను కలెక్టర్ల కిచ్చిన సూచనలందు స్పష్టముగా తెలుపబడెను.

ధాన్యపు శిస్తు

ధాన్యపుశిస్తు, నత్తుశిస్తుగూడా ఆపద్ధతిపైనే మార్పుచేయుటకు వీలులేకుండా నిర్ణయింపబడెనని కమిటీవారు తెలిపిరి.

ధాన్యపుశిస్తు కమ్యుటేషను చేయవలసివచ్చిన 1802 రేట్ల ప్రకారమేచేయవలెను. అంతియేగాని నేటి రేట్లప్రకారముకాదు. పేష్కషు మార్చకుండా అట్లేయున్నది. కాని ల్యాండ్‌రెవెన్యూ అంతులేకుండా హెచ్చిపోయినది. కమిటీవారు అట్టి లాభకొనునటువంటి సూచనలు గాని, శీఘ్రమైనవిగాని ఏమిచేయలేదు. న్యాయమైనటువంటివన్నీ పత్రికయందు తెలిపిరి.

1802 రైతు భూమి పన్ను 45 కోట్లుండెను. నేడు 200 వరకు పెరిగినది. పేష్కషు 45 లక్షలే శాశ్వతముగా నిర్ణయింపబడియున్నది. రెంటు ఎటుల యుండవలెనో ఆలోచించుట. 45 లక్షలు 23 లక్షల కలపినంత సొమ్ము యుండవలెను కాని నేడు రెంటు 2 కోట్ల 15 లక్షలున్నది. దీనికి కారణము మితిమీరిన పన్నులని తేలుచున్నది. ఈ పన్నుల నిచ్చుకొనలేక రైతులు ఘోరభారతైవిదేశములకు బర్మా, మలయా మొదలగుచోట్లకు జీవనము గడుపుటకు హడావిడిగా పోవలసివచ్చుచున్నది. జమీందారుల నిరంకుశత్వముచే దేశము పాడైపోయినది. ఈ రిపోర్టువందు ప్రమాదకరమగునవిషయము లేమియు లేవనియు, రైతుకు జరుగవలసిన న్యాయము గూర్చి తెలుపబడెననియు, ఇది న్యాయమని తోచిన సభవారు గంగీకరించవలెననిరి. . .

జోగయ్యపంతులుగారి సవరణ

శ్రీ వి. వి. జోగయ్యపంతులుగారు ఒక సవరణ ప్రతిపాదించుచూ రిపోర్టువారిసూచనల ననుసరించి త్వరలో ప్రభుత్వము చట్టము తీసుకొనిరావలెననుచు పర్ జాన్ పోల్, క్రోల్ మెంబరలనువారు చెప్పినదానినిబట్టి భూమిహక్కు రైతుదే యనియు, జమీందారు తన ఇష్టమువచ్చినటుల రెంటురేటు హెచ్చించుటకు వీలులేదనియూ, పంటనుబట్టి రెంటు హెచ్చించుటకు అతనికి వీలులేదనియూ, 1802 నాడు నిర్ణయింపబడిన ప్రకారమే రెంటు ఇవ్వవలెననియు, ఇన్నాళ్ల

ప్రశ్నల కాలము

కళాశాలలలో పండితుల జీతములు

ఏజన్సీకోర్టులలో కోర్టుఫీజు

చిత్తూరు-అర్కాటుజిల్లాలలో పంటలనష్టం

చెన్నపురి, జనవరి 31:—

నేడు మద్రాసు కౌన్సిల్ గౌ॥ యు. రామారావుగారి అధ్యక్షతను 11 గంటలకు ప్రభుత్వ బాంక్వెటింగ్ హాలునందు సమావేశమాయెను. వెంటనే ప్రశ్నోత్తరములు జరిగెను.

వర్షములేమిచే చిత్తూరుమొదలగు జిల్లాలలో పంటనష్టం

యు. రామకృష్ణారెడ్డిగారు చిత్తూరు, ఉ॥ ఆర్కాటు, దక్షి॥ ఆర్కాటు, నెల్లూరుజిల్లాలలో వర్షములేకపోవుటచే పంటలుపోయిన విషయము ఆయా లెక్కర్లు నివేదికలపంపిరా అనియు, దానిని సభ్యులకు చూపించెదరాయనగా, మంత్రిగారు వారికి చూపించుటవలన, ఉపయోగము జరుగబోదనియూ పంటలు పూర్తిగా తేలినగానే నష్టమెంతయో తెలియదనియూ రైతులకేతీరున సహాయము చేయవలెనో ప్రభుత్వమాలోచింతురనియు పంటలనష్టమును లెక్కవేయుటకు ప్రత్యేకోద్యోగులనియమించలేదనియూ ఈవధంగా శిస్తువాయిదావేసెదరాయనగా ప్రభుత్వమిప్పుడు వాగ్దానము చేయలేదనియూ ప్రకాశంపంతులుగారు సమాధానము తెలిపిరి.

ఏజన్సీలో కోర్టుఫీజు

శ్రీ [illegible] గారి ప్రశ్నకు ప్రధాని సమాధానము తెలుపుచూ మైదానపు జిల్లాలలో సివిల్ కోర్టులలో కోర్టుఫీజు ఎంత వసూలుచేయబడుచున్నదో విశాఖపట్నం తూ. గోదావరి జిల్లాల ఏజన్సీ స్మాల్‌కాజీకోర్టులలో కూడా అంతే ఫీజు వసూలుచేయబడుచున్నదనియూ, దీనిని తగ్గించుటకు ప్రస్తుతము ప్రభుత్వమున కవసరము కనుపించలేదనియూ, ఆవిషయము ఇప్పుడు ప్రభుత్వమూలో విచారణలేదనియూ తెలిపిరి.

తెలుగు పండితుల జీతములు

[illegible] రావుగారు, తెలుగు పండితుల జీతము [illegible] లు ఎంతయనియు, ఇతర అధ్యాపకుల జీతముతోపాటు వారి జీతములు గూడా సమానముచేసెదరాయనియు, ప్రభుత్వము సుందర ఈవిషయమై ఏమైన ప్రపోజల్సు ఉన్నవాయనియు అడుగగా విద్యాశాఖామాత్యులు సమాధానము తెల్పుచూ పండితుల జీతములు రూ 65 - 5/2 - 80, రూ 45 - 5/2 - 60 వరకూ ఉన్నవనియూ, వారికి ఇతర అధ్యాపకుల జీతములతోపాటు హెచ్చించుటకు ప్రభుత్వమునకు అవసరముకనుపించుటలేదనియు, కళాశాలలయందు జీతములు, ఆయా అధ్యాపకులు చెప్పువిషయములబట్టి యుండునని యు, అధ్యాపకులతో సమానముగా పండితులకు జీతములు హెచ్చించు ప్రపోజల్సు ఏవీ ప్రభుత్వము యెదుట లేవనిరి.

హిందీ వ్యతిరేకవాదుల అరెస్టు

ప్రధాని ఆర్. శ్రీనివాసన్ ప్రశ్నకు సమాధానము తెలుపుచూ హిందీ వ్యతిరేకాందోళనయందు నిర్బంధించబడిన (నిమ్నజాతులు తప్పించి) హిందువులు 305 గురు, మహమ్మదీయులు 36 గురు, హైందవ క్రైస్తవులు 6 గురు, నిమ్నజాతులు 36 రు. (నిమ్నజాతులు కాపండా) హిందూ స్త్రీలు 17 గురు అనియు చెప్పిరి. ఇతర జాతుల స్త్రీలు నిర్బంధము నందుంచ బడలేదనిరి.

జడ్జీపదవులు

దేవత శ్రీరామమూర్తిగారి ప్రశ్నకు ప్రధాని సమాధానము తెలుపుచూ సబార్డినేటేడ్ జ్యుడిషియల్ సర్వీస్‌నుండి జిల్లాజడ్జీలుగా ప్రమోటుచేయబడినవారు 6 గురు అనియూ, 5 గురు బారునుండి డైరక్టుగా రెక్రూట్ చేయబడిరనియూ మిగిలిన 15 స్థానములను ఇండియన్ సివిల్ సర్వీస్‌వారికి రిజర్వుచేయబడిన పనియు తెలిపిరి.

రాయలసీమలో నిరుద్యోగులు

యం. నారాయణరావుగారి ప్రశ్నకు సమాధానం తెలుపుతూ రాయలసీమలో అనంతపురంలో (1935 లో ఉత్తీర్ణులయినవారు తప్పినవారు 99,

బి. ఎ. (పాసు, ఫెయిల్ అయినవారు) 86,

బి. యస్. సి. (పరీక్షలో ఉత్తీర్ణులు తప్పినవారు. 4 గురు

బి. ఎ. ఆనర్సు, బి. యస్. సి. ఆనర్సు లేక ఎం. ఎ. 1 రు ఉత్తీర్ణులైరి.

నిరుద్యోగము తగ్గించుటకు ప్రభుత్వము ఆలోచించుచున్నారు. అనిరి.

యూ, కమిటీవారి సూచనలు చాలా న్యాయమైనవనియూ త్వరలో ఈసూచనలబట్టి ప్రభుత్వము శాసనము చేయవలె ననిరి.

శ్రీ వి. నారాయణస్వామి నాయుడుగారు సాబ్దానీగారు తమసవరణ లాంఛనముగా ప్రతిపాదించిరి.

బి. నారాయణస్వామిగారు తమ సవరణలపై మాట్లాడుచూ ఇట్లు తెలిపిరి. 'పెర్మనెంటు సెటిల్‌మెంటు' రెంటు శాశ్వతముగా నిర్ణయించినదనుట తిన్నగా 'లా'ను అగ్రము చేసుకొనుట యనుటా? రెంటును శాశ్వతముగా నిర్ణయించినదా? లేక రెంటురేటు శాశ్వతముగా నిర్ణయించినదా [illegible] ఇంకనూ వారి [illegible] పన్యాసము

వ్యాయామక్రీడలు

అఖిల భారత టెన్నిసు పందెములు

గౌస్‌మహ్మద్ సింగిల్సు బిరుదము గెలుచుట

బొంబాయి, జనవరి 29:—

అఖిలభారత టెన్నిసు బొంబాయి సింగిల్సుకడపటిపోటీలో గౌస్‌మహ్మద్ టి. కె. రామనాథన్‌గారిని 6-1, 6-2 తో ఓడించిరి. నెనుకటిరోజున స్త్రీల సింగిల్సు కడపటి పోటీలో ఏ. జి. కర్టిస్‌కన్య ఉడ్‌బ్రిడ్జికన్యను 6-2, 6-8, 9-7 తో ఓడించెను.

పురుషులడబుల్సు సెమిఫైనలులో సఫూర్, జే. యం. మెహతాగార్లు, యన్. కృష్ణస్వామి, రామనాథన్ గార్లను ఓడించిరి. 6-4; 6-2 బ్రూక్సు ఎడ్వర్డ్సు, జే. ఇ. ట్యూగార్లు, ఇ. సి. ఫ్రేజర్, బాలచంద్రరావుగార్ల నోడించిరి. 1-6; 6-3; 6-1.

మిక్సెడు డబుల్సుఫైనలులో మిసిస్ పుటిట్, జే. యం. మెహతాగార్లు, మిస్ ఉడ్‌బ్రాక్, యన్. కృష్ణస్వామిగార్ల నోడించిరి. 6-0; 3-6; 6-1.

* * * *

ఆస్ట్రేలియా టెన్నిసు ఫైనలు

మెల్బోర్నె, జనవరి 30:—

ఆస్ట్రేలియా టెన్నిసుపందెముల సింగిల్సు కడపటి పోటీలో బ్రాంబిచ్ గారు క్విస్టను ఓడించిరి. 6-4, 6-1, 6-2.

స్త్రీల డబుల్సు ఫైనలులో మిస్ విన్, మిస్ బ్రౌకాయన్‌గార్లు, మిస్ జెస్టుకాట్, మిస్ హార్డ్‌కాజిల్‌గార్లను ఓడించిరి. 7-5, 6-4.

మిక్సెడు డబుల్సులో హాప్‌మాన్ దంపతులు, బ్రాంబిచ్, మిస్. జే. విల్సన్‌గార్ల నోడించిరి. 6-8, 6-2, 6-2. (రూటరు)

* * *

చెన్నపురి ఆంధ్ర మహా సభ నూతన టెన్నిసు కోర్టు

చెన్నపురి ఆంధ్ర మహాసభ క్రొత్త టెన్నిసు కోర్టు ప్రారంభోత్సవమును శ్రీ పిఠాపురం యువరాజుగారు రేపు 1 వ తేదీని సాయం. 4 గం. విక్టోరియా పబ్లికుహాలు ఆవరణలో జరిపెదరు. కొందరు ప్రముఖ టెన్నిసుయోధులు పెందటికోబున ఆడెదరు.

* * *

యం. యు. సి. ఫుట్‌బాల్

మదరాసు, జనవరి 29:—

యం. యు. సి. ఫుట్‌బాల్ పందెములందు మొన్న సాయంకాలము మోతీ జుబిలీలు జట్టుకును, మిసెర్వా జట్టుకును జరిగిన పోటీ ఉభయ పక్షములు చెరి 2 గోలులు గావించుటచే సమమయ్యెను.

* * *

యం. యు. సి. ఫుట్‌బాల్ పందెములు

కొయంబత్తూరు క్రిసెంట్సు యు. యస్. యం. రైల్వేజట్టును ఓడించుట

మదరాసు, జనవరి 31:—

యం. యు. సి. ఫుట్‌బాల్ పందెములలో నిన్న సాయంకాలము కొయంబత్తూరు క్రిసెంటు జట్టు యం. యస్. యం. రైల్వే జట్టును 1-0 గోలుతో ఓడించిరి.

* * * *

అంతర్విశ్వవిద్యాలయ క్రికెటు ఫైనలు

బొంబాయిజట్టు పంజాబుజట్టుకు పైచేయిగా నుండుట

బొంబాయి, జనవరి 29:—

నిన్నటిరోజున బొంబాయి పంజాబు విశ్వవిద్యాలయముల జట్లకు ప్రారంభమైన అంతర్విశ్వవిద్యాలయ క్రికెటుఫైనలులో పంజాబు జట్టు 214 పరుగులకు అందరు అవుటయిరి. బొంబాయిజట్టువారు తమ 1 వ ఇన్నింగ్సులో 386 పరుగులకు అందరు అవుటయిరి. (అధికారి 110 పరుగులు జేసెను.)

* * *

బొంబాయిజట్టు పంజాబుజట్టును 10 వికెట్లతో ఓడించుట

బొంబాయి, జనవరి 29:—

అంతర్విశ్వవిద్యాలయ క్రికెటు ఫైనలులో బొంబాయి విశ్వవిద్యాలయపుజట్టు పంజాబు జట్టును 10 వికెట్లతో ఓడించెను.

బొంబాయి జట్టువారు 386 (అధికారి అవుటుగాక 110) మరియు ఎవరూ అవుటుగాక 45 పరుగులు జేసిరి.

పంజాబు జట్టువారు 214 మరియు 215 పరుగులు జేసిరి.

బొంబాయి ప్రధాన న్యాయమూర్తి సర్ బోమాంట్‌గారు జయులకు బహుమతులు పంచిపెట్టిరి.

రోహింటన్ [illegible] బొంబాయి విశ్వవి[illegible] జట్టు బడసెను. జట్టు నాయకుడు జే. [illegible] ఒక పెండిగిన్నె [illegible] దరికవను [illegible]

ఇందూరు సంస్థానం

ఇందూరు, జనవరి 30:—

ఇందూరు సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలి. ముందుగా ప్రజలకు సివిలు స్వాతంత్ర్యాలను యియ్యాలి, తరువాత రాజ్యాంగవిధానాన్ని సిద్ధపరచడానికి ఒకసంఘాన్ని నియమించాలి ఆసంఘానికి ప్రజామండలి వారు 2/3వంతుల సభ్యులను దర్బారువారు 1/3 వంతుసభ్యులను నియమించాలి అని ప్రజామండలి వారు మహారాజుకు విజ్ఞప్తిని పంపారు.

నిన్నసాయంకాలం గ్రామపునర్నిర్మాణసంఘ సభ జరిగింది. విద్యాశాఖా డైరెక్టరు సభలో మాట్లాడాడు. (అ. ప్రె.)

వాతావరణస్థితి

1939-వ సం॥ జనవరినెల 31-వ తేది మంగళవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గతి	గత 24 గంటలలో వర్షము	నమంబు 1-వ తేదినుండి వర్షము	జూన్ 1 వ తేదినుండి వర్షము కన్న మార్పు
గోపాలపూరు	80	69	0	2.1		—2.9
విశాఖపట్టణము	80	69	0	12.1		+7.2
కాకినాడ	81	69	0	10.2		+ 3.7
మచిలీపట్టణము	83	66	0	15.5		+8.8
కర్నూలు	90	64	0	0		—1.6
బళ్లారి	89	65	0	0.1		—2.4
కడప	86	67	0	1 9		- 14.3
నెల్లూరు	82	67	0	7.7		—16.2
కడలూరు	85	68	0	4 8		—6 3
వెల్లూరు	86	65	0	4.8		—6.3
సేలము	89	65	0	1.5		—3.5
కోయంబత్తూరు	89	65	0	2.9		—2.7
తిరుచినాపల్లి	88	67	0	4.5		—4.4
నాగపట్టణము	82	70	0	18.3		—17.5
మధుర	88	68	0	8.1		+0.7
పాంబన్	83	75	0	9.5		-12.1
పాలంకోట	0		0	11.6		—1.3
తిరువేండ్రము	86	72	0	5.5		—4.2
కొచ్చిన్	86	72	0	6.7		—2.3
మంగళూరు	87	71	0	2.1		— 1.6
మెర్‌కారా	72	61	0	2.9		—2.2
మద్రాసు	85	65	0	3 2		—18.2
బెంగుళూరు	83	58	0	0.7		—3.0
మానూరు	0		0	0		0
కొడైకెనాల్	68	47	0	14.2		—1.8
కాలికట్టు	88	72	0	1 5		— 5.8
కొలంబో	85	73	0	15 3		—6.0
బొంబాయి	83	64	0	1.1		+0 6
కలకత్తా	85	61	0	0.1		—1.1
కౌన్పూరు	72	53	0.3	0.7		0.4
ఢిల్లీ	75	46	0	0		—1.5
కరాచీ	76	59	0	.2		—0 5
లాహోరు	72	45	0	0.3		—1.1
లక్నో	70	51	0.3	0.6		—0.6
మైసూరు	87	63	0	1.0		—2.1
నాగపూర్	91	65	0	0.1		—1.6
పెషావర్	60	36	0	1.5		—0.9
రంగూన్	94	69	0	10 1		+6.7
సిమ్లా	49	39	0	1.8		+2.5
అనంతపూరు	0	0	0	0		—0.1
సుక్కూరు	43	32	0	5.7		—0.4
ఉదకమండల్	70	38	0	4.7		—4.5
హైదరాబాదు	89	60	0	0		—1.5

పూనా, జనవరి 31:—

ఫోటాసాగపూరు సంయుక్త రాష్ట్రము తూర్పు మధ్యజిల్లాలందు ఎక్కువగను ఒరిస్సా మధ్యరాష్ట్రము తూర్పు మధ్యరాష్ట్రము, కాశ్మీరములందు కొద్దిగను వానకురిసెను.

ఫిబ్రవరి 1 వ తేదీ సాయంకాలములోగా తూర్పుహైదరాబాదు ఉత్తరసుదరాసు కోస్తా మధ్యరాష్ట్రము, ఒరిస్సాలందు వర్షించుసూచనలకలదు. (అ. ప్రె.)

వ్యభిచారగృహముపై దాడి

మదరాసు, జనవరి 30:—

నిన్నరాత్రి పోలీసువారు లాల్‌బేగం వీధిలో నొక వ్యభిచారగృహముపై దాడి గావించి పడుపుటింటిని నిర్వహించిన నేరమునకై రాజమ్మాళ్ అను నామెను అరెస్టుజేసిరి. అక్కడ నుండి యిద్దరు బాలికలు రక్షింపబడిరి.

గిన్నె రెండు బ్యాటులును బహుమతిగా నొసగబడెను.

ఆస్ట్రేలియానుండి భారతీయ హాకీజట్టుకు ఆహ్వానము

న్యూఢిల్లీ, జనవరి 30:—

ఆస్ట్రేలియాకు భారత దేశమునుండి 1940 సంవత్సరమున గాని లేక 1941 సంవత్సరమున గాని భారతీయ హాకీ జట్టును పంపవలెనియు, అది సాధ్యము కాని యెడల ఏదేని సంస్థనుండి నొక జట్టు నైనను పంపవలసి నదనియు కోరుచూ, ఆస్ట్రేలియా హాకీ ఫెడరేషనువారు పంపిన ఆహ్వానము భారతీయహాకీ ఫెడరేషను కార్యదర్శి డా॥ ధ్యాన్‌చంద్ [illegible] అందినదని తెలి[illegible]

స్థానికవార్తలు

రాకపోకలు

మదరాసు, జనవరి 31:—

మంత్రులు గౌ. బి. గోపాలరెడ్డి, గౌ. యాకూబు హుసేనుగార్లు కాకినాడనుండి నేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.

శ్రీ. కే. శ్రీనివాసరావుగారు హిందూపత్రికా సంపాదకుడు కొచ్చినుండి నేడుదయమున చెన్నపురికి తిరిగి వచ్చిరి.

శ్రీ. యస్. సత్యమూర్తి, శ్రీ. టి. యస్. అవనాశలింగంచెట్టి, శ్రీ. పి. యస్. ముత్తురంగ మొదల్యారుగార్లు నేడుదయమున డిల్లీ అసెంబ్లీ సభలో హాజరగుటకు వెళ్లిరి.

భారతి యూనియను ప్రథమవార్షికోత్సవము

భారతియూనియను ప్రథమవార్షికోత్సవము రేపు ఫిబ్రవరిసెల 1 వ తేదీ సాయం 5-15 గం॥ పార్కుటవునునందలి పరమానందదాస్ ఛోటాదాస్ సత్రమున పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ. యన్. యస్. వరదాచారియార్‌గారి అధ్యక్షతను జరుగును. శ్రీ. యస్. యస్. రాజగోపాలన్ గారు భారతీయయువకుల సమస్యలుగూర్చి ఉపన్యాస మొసగెదరు.

శ్రీ జే. కృష్ణమూర్తిగారు

మదరాసు, జనవరి 31:—

నవంబరు 2 వ తేదీనుండి భారతదేశమున ఉపన్యాసము లొసగుచూ పర్యటనము గావించుచున్న శ్రీ జే. కృష్ణమూర్తిగారు రేపు ఫిబ్రవరి 1 వ తేదీ ఉదయమున కలకత్తా మెయిలులో చెన్నపురికి రానున్నారు. వారు మదరాసులో ఫిబ్రవరి 9 వ తేదీవరకు యుందురు. ఈ మధ్యకాలములో ఫిబ్రవరి 4,5 తేదీలందు రెండు బహిరంగఉపన్యాసము లొసగెదరు. ఇవిగాక వారు యింకా కొన్నిసభలుకూడా జరిపెదరు. ఆహ్వానము లందినవారే యీ సభలకు రావచ్చును. సభలకు రాదలచువారు ముందుగా శ్రీ డి. కే. పెలాంగుగారికి (వసంతవిహారు అడియారు, మదరాసు) దరఖాస్తు పెట్టుకోవచ్చును.

న్యాయస్థానవార్తలు

భారతమాత కామర్‌వెల్తు ఇన్షూరెన్సుబ్యాంకు

(న్యా॥ లక్ష్మణరావుగారియెదుట)

మదరాసు, జనవరి 31:—

విశాఖపట్నమునందలి భారతమాత కామర్‌వెల్తు ఇన్షూరెన్సుబ్యాంకుయొక్క మాజేసింగు డైరక్టరగు డి. ఎస్. రాజుగుప్తగారిపై నేబడిన క్రిమినలు ఫోర్జరీనేరముల విచారణనునిలిపియుంచవలెననిగోరుచు, రాజుగుప్తగారితరపున దాఖలు చేయబడినపిటిషను హైకోర్టులో న్యా॥ లక్ష్మణరావుగారియెదుట విచారణకు వచ్చెను.

1-12-1934 తేదిన జరిగినకంపెనీభాగస్వాములమీటింగు కార్యక్రమనివేదిక పుస్తకములో, కంపెనీవాటా మొత్తం రు 20వేల నుండి 2 లక్షలకు హెచ్చింపబడెనని ఫోర్జరీగా వ్రాసెననియు, కనీసము 5 గురున్నగాని వాటాదారులసభ జరుగరాదనియు, అనాడు నల్దురేవచ్చిరనియు, తరుణ్యుఅను భాగస్వామిచే దరిమిలాను రిపోర్టులో సంతకముచేయించెననియు ఈకార్యక్రమ నివేదిక సరియైనదని తెలుపుచు 1936సం॥పు బ. కి. 21 కేసులో జిల్లాజెడ్జియెదుట దాఖలుచేసెననియు ఆరోపింపబడెను. ఈ నేరము ను విచారణ జేయవలసినదని జిల్లాజడ్జి, సబుడివిజనలు మేజిస్ట్రేటునకు వుత్తరువు గావించెను ఈ ఉత్తరువుపై నుద్దాయి హైకోర్టునకు అప్పీలు గావించుకొనెను. ఈఅప్పీలు నీలులైనచో దాఖలు గాబడవలెనుగాని క్రిమినలు సైడునగానని హైకోర్టు ఆఫీసువారు ఆక్షేపించి నిరాకరించిరి. ఈ విషయము న్యా॥ పాండురంగరావుగారి యెదుట విచారణకు రాగా, ఆఫీసువారు అనుసరించిన హైకోర్టు నిబంధన క్రి. ప్రొ. కో. 476 బి, సెక్షనునకు విరుద్ధమనియు, అందుచే అశాస్త్రీయమైనదనియు తీర్పుచెప్పి, అప్పీలును క్రిమినలు సైడున దాఖలు చేసుకొనుటకు అనుమతి నొసగెను.

పై అప్పీలు పరిష్కరింపబడువరకు కోర్టులో విచారణను నిలిపియుంచవలెనని ఇతర దరఖాస్తు చేయబడెను.

న్యా॥ లక్ష్మణరావుగారు, విచారణకు ఉత్తరువు గావించిరి.

కస్తూరి శేషగిరిరావుగారు అప్పీలుదారునను, ఎ. ఎస్. శివకామినాథన్ గారు ప్రాసిక్యూటరు తరపునను హాజరైరి.

శ్రీ తిక్కన గ్రంథాలయ

మీనవిల్లూరు, జ[illegible] 25-1-35 తేదీని తాడేపల్లిగూ[illegible] అలంపురంఫిర్కా [illegible] సందర్శనములో మ. రా. రా. వెంకటరమణయ్య ప్రభృతులు [illegible] నపుడు మా గ్రామములో "[illegible] లయ" సమావేశము జరిగి[illegible] సమావేశమునకు [illegible] డెంటుగారు, [illegible] గారు వ[illegible] విచ్చేసి సమా[illegible]

విద్యార్థి రాజద్రోహనేరం

2 నెలలశిక్ష, రూ 100 జరిమానా

కలకత్తా, జనవరి 30:—

భరిత్రిగంగూలీగారు, బెంగాలు విద్యార్థుల ఫెడరేషను ప్రాంతీయాధ్యక్షులు, ఉత్తర కలకత్తా జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులును, విద్యార్థి వార్షికసభయందు గత సెప్టెంబరులో నొసంగిన ఉపన్యాసం రాజద్రోహకరంగా నున్నదని నేరమునకై నేడు 2 నెలలశిక్ష, రూ 100 జరిమానా (యివ్వనిచో యింకొక నెల జైలు) విధింపబడిరి. (అ. ప్రె)

మార్కాపురం చందాదారుల కొక విజ్ఞప్తి

మా ఆంధ్రదైనికపత్రిక, సచిత్ర వారపత్రిక మరి భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై అమ్ముటకు శ్రీయుత అల్లంరాజు సత్యనారాయణ మూర్తిని మా వెండరుగ 1-2-39 తేదీ నుండి నియమించినారమని తెలియకోరదము.

* * *

వినుకొండ చందాదారుల కొక విజ్ఞప్తి

మా ఆంధ్రదైనికపత్రిక-వారపత్రిక మరి భారతి మాసపత్రిక వారి స్వంతబాధ్యతపై శ్రీయుత అల్లంరాజు సత్యమూర్తిగారి స్థానే శ్రీయుత వెంకటేశ్వరరావుగారిని నుండి నియమించినారనగోరెదము.

మే

చిన్నబిడ్డలకు

భారతదేశమునందు
సమితి యేర్పాటుచేయ
పేజీలో చూడ నగు
సమితి అని పిలువ
Choeo-League)
చుట్టియున్న రేప
పంపినచో ఆకర్షణ
రహస్యపు సర్తు,
పత్యులకు సంప
చిన్నపిల్లలకు
గూర్చి తెలుప
దాని పోకర
బజారులు
మిఠాయివ
యే గాక,
కలుసును
పంచదా
తీసూర
రొసగ
మంచి
కలు
—